ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ANDHRA SACHITRA VARAPATRIKA

మీరు అల్లరిపిల్లలమా? కాద



25 న.పై.



ఎదురు చూపు

చిత్రం: కె శేషయ్య, హైదరాబాద్.


నేడే చూడండి
ఆంధ్ర ప్రదేశ మందంతటా
అన్ని ముఖ్యకేంద్రాలలో
ప్రదర్శింప బడుచున్నది
వాహినీ వారి
రాజమకుటం
నిర్మాత, దర్శకుడు. బి.యన్.రెడ్డి

ఆంధ్రపత్రిక
వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 25

2-3-60
బుధవారం

వికారి ఫాల్గుణ శుద్ధ పంచమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0


★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం:

రవుతూవారి "నిత్యకల్యాణం పచ్చతోరణం"లో కృష్ణకుమారి.



గిరీశం

అర్యా,

ప్రతివారం మీ (మా) పత్రిక వారపత్రికలో ఏదో ఒక క్రొత్తదనం ఉండనే ఉంటుంది. గత మూడువారాలుగా వెలువడిన "గిరీశం ఉపన్యాసాలు" [illegible] కాదు.

శ్రీనివాసరావు, కాళహస్తి.

* * *

రాబిన్ హుడ్

రాబిన్ హుడ్ సీరియల్ చక్కగా నడుస్తోంది. రచయితకు ధన్యవాదాలు. 17-2-60 కథ కాలక్షేపంగా కథలు చెప్పగలిగినా లేదు.

కె. వి. రాజ్, ఏమడోలు.

* * *

10-2-60 సంచిక నుండి సీరియల్ గా ప్రచురింపబడుతున్న "రాబిన్ హుడ్" రచయితకు, నా అభినందనములు. పాఠకులకు అందజేసిన సంగతు సంపాదకులకు నా ధన్యవాదాలు.

భాస్కరాచార్యులు, బ్రహ్మణ్యం
ధర్మపేట.

నెహ్రూ విధానాలు

న్యూఢిల్లీ లేఖలో శ్రీకృష్ణ గారు, కొత్త ఎన్నికల [illegible] ప్రజాస్వామ్యానికి [illegible] ఎరూటమి లోయా [illegible] ప్రధాన మంత్రి గారిని, అంతర్జాతీయ విధానాల ఓటమి కూడా స్పష్టంగా ఎత్తి చూపించారని వ్రాశారు. నిజమే! నెహ్రూ ప్రభుత్వానికి ఈ విషయం కూడా ఒక సవాలువంటిదే! కాని దృఢంగా నమ్మిన సిద్ధాంతాలతో, గాఢంగా విశ్వసించిన ఆదర్శాలతో, రాజకీయ [illegible] ఎందుకు [illegible] సందర్భము ఇవ్వడానికి గ్రహించడం కొంచెం కష్టమూ, కానీ కూడా శ్రేయ[illegible] [illegible], [illegible] సమస్యలను [illegible], అవిని, అనికాల [illegible] అనుభవాల్లో [illegible] ఈ దార్శ్య[illegible] కారణం.

ఎస్. హెచ్. సీతారామశర్మ
గుంటూరు.

సరళ సలహా

17-2-60 కవితాలోకం లో సలహా చెప్పిన సరళగారు ఇటీవలి కొందరు "అభినవ భావకవులు" కల మహిళ[illegible] ప్రయోగించనుయిన అర్థం చేసుకోవాలి. '[illegible] అభిమానం" [illegible] మరొక్కసారి చదివితే అలా అనరు. మగవారికి గాని, స్త్రీలకు గాని వారి వారిపై అభిమానం అపకీర్తి తప్పని ఎవరూ అనరు. అన లేరు. కాని ఆ అభిమానం అతి గా కూడా పనికిరాదు. "అతి సర్వత్ర వర్జయేత్" మితిమీరిన స్వజనాభిమానం తో తన సంసారాన్ని విచ్ఛిన్నం చేసిన పురుషులవలెనా,

(58-వ పేజీ చూడండి)

రాజధాని కబుర్లు

ప్రవీణ్

ప్రశ్నలు-సమాధానాలు

కామరాజ నాడార్ ఎవరంటే ఈజిప్టుకి అధ్యక్షుడుట! మరి-పాకిస్తాన్ ప్రధానమంత్రి పేరు అట్లీట. దలైలామా ఎవరుట? దాల్మియా సిమెంటుఫాక్టరీ స్థాపకుడట. కాదంటే- టిబెట్టుకి రాజధాని. మరీ మీరు మొహమాట పెడితే, అది రెండో స్పుత్నిక్‌లో ప్రయాణంచేసిన కుక్క-పేరు!

ఇంతవరకూ చదివి మీరు మూర్ఛపడి పోకపోతే, ఇకముందుకూడా చదవడానికి ప్రయత్నించండి. ఐ. ఏ. ఎస్ అంటే ఇండియన్ ఆంధ్రా సర్వీస్. ఖుతుబ్ మీనార్ షాజహాన్ పెళ్ళాంపేరు. సహారా, మత్తు కలిగించే ఒక ద్రవపదార్థం.


ఈ చివరది మిమ్మల్ని మైమరపించక పోతే, తెలుసుకోండి: గురునానక్, ఇస్లాం మత స్థాపకుడు; కాదంటే బౌద్ధమతం ప్రారంభించినవాడు. శివాజీయేమో బెంగాలీ కవయిత్రి.

ఈ అతిసాహస ప్రకటనలన్నీ రెండేళ్ళ క్రితం జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో 'జనరల్ నాలెజ్' పత్రంలో అభ్యర్థులు చేశారట. ఇవన్నీ ప్రచురించి ప్రజాసేవ చేసింది 'పబ్లిక్ సర్వీస్' కమిషన్ ఈ వారం. చెవి, ఒకపక్క నవ్వింది. మనల్ని కూడా నవ్వమన్నట్టు చూసింది.

ఆగండి! ఈ కథ ఇంతటితో ముగియలేదు.

'తప్పులెన్ను వారు తమతప్పు లెరుగరు; విశ్వదాభిరామ వినురవేమ' అని వేమన (వేరెవరో) అన్న వాక్యం మనందరికీ గుర్తుంది. ఈ కమిషన్ వారికి కూడా వర్తించేటట్లే కనబడుతుంది. శ్రీవారు, స్కూల్ ఫైనల్ పరీక్షలోమాత్రం కృతార్థులై, ఈ పరీక్షలకు వచ్చిన అభ్యర్థులను తీవ్రంగా విమర్శించారు. విమర్శిస్తూనే, తామూ తప్పులు చేశారు. అవధరించండి:

నివేదిక 39వ పుటలో బైజాగ్, బెల్లారిలతో పాటు కాకినాడనుకూడా జిల్లాగా వర్ణించారు. ఇదే పొరపాటు దాదాపుగా 40వ పుటలో చేశారు. 39వ పుటలో 'వెరీ ఇనెడిక్వేట్' అన్న ప్రయోగంచేశారు. 'మొత్తమ్మీద+సర్వసాధారణంగా' ప్రయోగాన్ని మొత్తమ్మీద చాలాచోట్ల చేశారు. సర్వసాధారణంగా ఈ ప్రయోగం చేసూనే ఉచ్చారణనే చెప్పాలి. ఇంగ్లీషు భాషపై అనేక స్థలాల్లో దాడిచేసి, ఖూనీ చేశారు. పాస్ట్‌టెన్సు ఉపయోగించవలసిన రెండు వరుస వాక్యాల్లో, ఒకదానిలో ప్రెజెంట్ టెన్స్, రెండోదానిలో పాస్ట్ పెర్ఫెక్టు ఉపయోగించిన ఉదాహరణ లున్నాయి. 'ది' ఎక్కడ ఉపయోగించాలో శ్రీవారికి తెలియనిదీ అనిపిస్తుంది.



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్
కొత్త అధ్యక్షుడు
శ్రీ నూకల నరోత్తమరెడ్డి.

ప్రత్యుత్తర పత్రాలు పరీక్షించిన శ్రీవారిని పరీక్షకు కూచోబెడితే బాగుండేది, ఇంగ్లీషు భాషాసేవకోసం జీవితాలర్పించిన కొందరి ద్వయం ఆత్మశాంతి కైనా కాంతి చేకూరేది.

అసలీ ప్రశ్న లెందుకు?

ఆంధ్రదేశంలో చారిత్రకుడుగా, విమర్శకుడుగా ఖ్యాతిగడించిన ఒకాయన ఇటీవల మరణించారు. న్యాయవాద వృత్తిలో అత్యంత ప్రతిభావంతుడుగా పేరు పొందిన ఒకాయన ఈవార్త విని, "అసలాయ నేం పని చేసేవారు?" అని ప్రశ్నించారు. వీరి పేరు వారు వారిపేరు వీరు వినకపోయినా, నష్టంలేదు. కాని పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షకు కూచోదలచుకుంటేమాత్రం కంఠతః పట్టవలసిందే ఈ పేర్లు.


'జనరల్ నాలెజ్' అన బడేది ఉండడం మంచిదే. కాని ఒక వృత్తిలో ప్రవేశించ దలచుకున్న అభ్యర్థికి ఆవృత్తికి సంబంధించిన విషయాలు తెలిస్తే చాలు. రెవెన్యూ శాఖలో లోవర్ డివిజన్ గుమాస్తాగా చేర దలచుకున్న వాడికి 'లావోసి' ని గురించి తెలిసేచాలు. 'మావో' ని గురించి, 'దలైలామా' ను గురించి తెలుసుకోవలసిన అవసరం ఉండదు.

అభివృద్ధి చెందని దేశాల్లో, అభివృద్ధి ఎరగని దేశాల్లో విస్తృతమయ పరిజ్ఞానానికి పరిధు లుండడానికి అవకాశాలుంటాయ్. అందరూ అన్నీ తెలుసుకోడం అపరిస్థితుల్లో కూడా సాధ్యంకాదు. ఈ వాడు ఈ దేశంలో పేర్లు, శీర్షికలు, అంకెలు కంఠతః పట్టడం ఘనత ఔతూంది. ఇక పోను పోను అది కూడా కష్టమే ఔతుంది. ఈ సంగతి అలా ఉంచి- 1959 లో అంజలీ దేవి ఎన్ని చిత్రాల్లో నటించింది? జానీ వాకర్ పూర్వం ఏ పేరుతో నడిచేవాడు దేశంలో? ఇప్పటి పరిస్థితుల్లో ఎలాగో అలాగ, ఎప్పుడో అప్పుడు, ఎక్కడో అక్కడ, చెప్పో చెప్పించో, ఉద్యోగం సంపాదించుకోని రచయితల, కళాకారుల పేర్లు విను చెప్పమనే-ఇటువంటి ప్రశ్నలకు ఎందరు పరీక్షకులు సమాధానం చెప్పగలరు?

'జనరల్ నాలెజ్' పేపర్ల ప్రాముఖ్యత తగ్గడం మంచిది. తగ్గకపోయినా, అపరాధం మెదడులో ఉన్న పరీక్షకులవద్దకే పేపర్లు వెళ్ళడం మంచిది. ఎందుకంటే మంచిది: పరీక్షకులు, నివేదిక రచయితలు ఇంగ్లీషు భాష సరిగా ఉపయోగించడం నేర్చుకోడం.

యోగి మాదవ? యోగి కేసవ?

ఈ వారం రాజధాని నగరంలో గీత గోవిందకర్త జయదేవుడు రెండు మూడు సార్లు ఆత్మహత్య చేసుకున్నాడు, త్యాగరాజుకి మదరాసులో ఇది అలవాటేనని శ్రోతలకు, పాఠకులకు తెలును.



రాజమండ్రి ప్రభుత్వ కళాశాల

గౌతమీ తీరాన వెలసి, మహామహులైన గురువులను, శిష్యులను బడసి, ఆంధ్ర సాంస్కృతిక జీవితంలో ఒక ప్రముఖపాత్ర వహించిన ఈ విద్యాసంస్థ ఫిబ్రవరి 20 వ తేదీన శత వార్షికోత్సవాలు జరుపుకున్నది. ఈ ఉత్సవాలకు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు.

★ రాజధాని కబుర్లు ★

ఆత్మహత్యకు కారణాలు రూఢిగా తెలియవుగాని, చూచాయగా తెలిసిన విషయాలు ఇవి: ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం ఆధ్వర్యాన సరోజినీదేవీ హాలులో 'అంతర్జాతీయ ఖ్యాతి' నార్జించిన కుమారి రోషన్ వజీఫ్‌దార్ భరతనాట్య ప్రదర్శనం చేసింది. చొక్కలింగం పిళ్ళెవద్ద, పందనల్లూరు కుట్టప్ప పిళ్ళెవద్ద శాస్త్రం అభ్యసించిన ఈ పార్శీ వనిత ప్రతిభ గలదిరాలు కాదనడానికి ఈ కలానికి సాహసం లేదు. చక్కని శరీరసౌష్ఠవం గల్గిన స్త్రీ. విలాసం ఆమె సొమ్ము. విభిన్నభావ వ్యక్తీకరణలో ఆమెకు ఆమే సాటి. జయదేవుడి శ్లోకాలను (శ్లోగాలకు) అసాలా?– వ్యాఖ్యానంద కరంగా అభినయించింది. కాని శాస్త్రీయంగా కంటె 'సెక్సీయంగా' ఉండడం వల్లనే ఆమె ప్రదర్శన ఆనాడు ప్రేక్షకుల మన్ననల నందిందనడం అతిశయోక్తి కాదేమో?

మరి జయదేవుడు –– పాపం – ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాట్ట? ఈమె నృత్యానికి వెనుక సంగీతం ఆలాపించింది ఒక తమిళ 'గంగ' —'యాగి మాదవ? యాగి కేసవ?' అంటూ, మనోహరమైన భరతనాట్యం మనసును హరించాలి గదా? వెనుక పాట పాడేవారు మనసుకు కష్టం కలిగిస్తే ఎలా? అందకు!

కొన్ని వ్యవస్థల ప్రభావంవల్ల భరత నాట్యం ఒక పరిశ్రమను ఐపోయిందని అంగీకరిద్దాం. పరిశ్రమగా అది వర్ధిల్లాలన్నా ఆడేవాళ్ళు కంఠాలున్న ఆడేవాళ్ళు, మనుష్యుల్లా పాడగలిగిన మగవాళ్ళు 'నేపథ్య గీదాలాబన' చేస్తే భరతనాట్యం భరించ గలిగిన నాట్యంగా నిలుస్తుంది.

నేరాలు–ఆరాలు

రాజధాని నగరంలో నేరాల సంఖ్య తగిందని, అన్వేషణ ఫలితాల శాతం తృప్తికరంగా పెరిగిందని నిరూపిస్తూ కొన్ని వివరాలు ప్రకటించారు పోలీస్ కమిషనర్ శ్రీ కళ్యాణరావు ఈవారం. 1959 లో సాధించిన అభివృద్ధిని వివరిస్తూ, 1960 లో సాధించదలచుకున్న దేమిటో తెలిపారు.

నేరాన్వేషణ విభాగం సరిగా పనిచేస్తూందని శ్రీ కృ జ. స్థా సౌజన్యంవల్ల కథలు కొన్ని విన్న పాఠకు లంగీకరిస్తారు. శాంతి భద్రతల విభాగం ప్రసక్తి ఎక్కడా కబుర్లలో రాకపోడమే ఆవిభాగం సమర్థంగా పని చేస్తూందనడానికి నిదర్శనం. ఇక మిగిలింది ట్రాఫిక్ విభాగం. ఇక్కడ ఆగి, ముందుకు నడుద్దాం: స్టాప్ ఎన్ ప్రొసీడ్!

అనగనగా ఒక ఏనుగు. చచ్చినా బ్రతికినా దానిఖరీదు వెయ్యిరూపాయలే! దానిచుట్టూ చేరారు ఆరుగురు గుడ్డివాళ్ళు. చెవులు చూసి, ఏనుగు చేటలా ఉంటున్నాడు ఒక గుడ్డివాడు. పీపుతట్టి, గోడలా ఉందన్నాడు మరొకడు. తోకపట్టుకు, తాడేకాని వేరు కాదని తేల్చేశాడు మరొకడు. ఎటొచ్చినా రాజధాని నగర సమస్యల్ని పరిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవస్థల్ని తలచుకుంటే ఈకథ జ్ఞాపకం వస్తూంది.

నగరంలో వివిధభాగాల సమస్యలేమిటి? అవి పరిష్కరించవలసిన సమస్య లేమిటి?– అని క్షుణ్ణంగా పరిశీలించడం ట్రాఫిక్ అధికారులకు చేతేనట్లు కనబడదు. ఉదాహరణకు: ట్రాఫిక్ దీపాలసంగతి తీసుకోండి. ఫతేమైదాన్ పక్కన నిజాం కళాశాలకి ఎదురుగా ట్రాఫిక్ దీపాలు దేనికి? అక్కడ రోజంతా కలిపితే నూరుకార్లు తిరగవు. ఇరవైగంటలు పోలీస్ జవాన్ అవసరమే లేదక్కడ. శ్రీ మార్షల్ టిటో గారు వచ్చినప్పుడు చూపించడానికి కాక పోతే దేనికి ఆ ఖర్చు? అబీడ్స్ ప్రాంతంలో ట్రాఫిక్ జవాన్ల పటిష్టసమాధి సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు. తిలక్ రోడ్డు కూడలిలో ట్రాఫిక్‌ను అదుపులో ఎలా పెట్టాలో ఇంకా అర్థమైనట్లు తోచదు.

ట్రాఫిక్ శాఖ నిర్వహిస్తున్న డిప్యూటీ కమిషనర్ యువకులు, సమర్థులు ఆశాఖలో ఇదివరలో వ్యక్తమైన అవినీతిని నిర్మూలించడానికి ఆయన ప్రశంసనీయమైన కృషి చేశారు. అవినీతిపోయినా అసమర్థత మిగిలితే సమస్యలు పరిష్కారం కావు. తక్కింది స్థానికాధికారులలో ద్యోతకమయ్యే అసమర్థతను నిర్మూలించడానికి రవాణా నిర్వహణాధికారులలోను, నవాలు సంఘీయుల లోను కనిపించే సోమరితనాన్ని పోగొట్టడానికి ఆయన ఇంకా కృషిచెయ్యాలి. అవసరమైతే—మరికొన్ని అధికారాలు చేపట్టాలి.

శ్రీకృష్ణ జన్మస్థానం చెప్పేకథలు

శ్రీ కృ. జ. స్థా. తటాలున లేచి ఒళ్ళు విరుచుకు, ఆవులించి, చిటికెవేసింది. "ఏం, అమ్మీ! పునర్ పునర్ పునర్ పునర్వివాహితుడి కథ విన్నావా తర్వాతి భాగం?" అంది న సింహ జన్మస్థానంతో.

"ఏమిటేమిటి తర్వాతి కథ?" అంది న్ఫ. జ. స్థా.

"ఈ వారం చోటులేదు. మళ్ళీవారం జ్ఞాపకం చెయ్యి. చెప్తా." అంది శ్రీకృ జ. స్థా. అని. మళ్ళీ ఒకునుకు తీయడం ప్రారంభించింది. ★

వెలువడ్డవి

సెక్సు పుస్తకాలు

ప్రణయకేళి రచన: రాంషా & శివ. 0 75
గర్భనిరోధం ,, 0 75

ఏజంట్లకు 25% కమీషన్.

సారథి పబ్లికేషన్స్, సామర్లకోట.

న్యూఢిల్లీ లేఖ
శ్రీకృష్ణ

చైనాప్రధానికి భారతప్రధాని ఆహ్వానం

భారత చైనా సంబంధాలపై రగడ ఇంకా కొనసాగుతూనే ఉంది. శ్రీ నెహ్రూ చైనా విషయమై అవలంబిస్తున్న విధానాన్ని దుయ్యబట్టటానికి కారణాలుగా చౌ ఎన్ లైను రమ్మని పంపిన ఆహ్వానమూ, చండీఘర్ లో రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ చేసిన ప్రసంగమూ దొరికాయి.

చండీఘర్ లో రక్షణమంత్రి ఉపన్యసిస్తూ, పాలితఅపాలిత ప్రాంతాలకు ద్వేషం ధ్వనిస్తూ మాట్లాడారు. ఆ ఉపన్యాసము చేసిన సభ పంజాబ్ గవర్నర్ అధ్యక్షతన జరిగింది. ఆ ఉపన్యాసాన్ని ఆలిండియా రేడియో టేప్ రికార్డు కూడా చేసింది. ఒకవేళ ఆ ఉపన్యాసాన్ని వార్తాపత్రికలు తప్పుగా ప్రకటించి ఉంటే, టేప్ రికార్డు పెట్టుకుని ఎప్పుడుపడితే అప్పుడు వినవచ్చును.

లోక సభలో స్వల్పవ్యవధి ప్రశ్న ద్వారా ఈ విషయం ప్రస్తావించబడింది. ప్రధానమంత్రి ఇచ్చిన సమాధానం తృప్తికరంగా లేనట్లు కనీసం ఇద్దరు కాంగ్రెస్ సభ్యులైనా (శ్రీ మహావీర్ త్యాగి, డా॥ రామ్‌సుభాగ్ సింగ్) వెల్లడించారు. ప్రధానమంత్రి ఈశాన్య ప్రాంతంలో భారత చైనా సరిహద్దుకు, లడక్ ప్రాంతంలో సరిహద్దుకు భేదం ఉన్నదని చెబుతూ, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చైనా వారికి హక్కు లేదని మాత్రమే రక్షణ మంత్రి ఖండితంగా చెప్పారని ఉద్ఘాటించారు. 'కాదు, రక్షణ మంత్రి అంతే అన్నారో, ఇంకా ఎక్కువ అన్నారో ఆరా తీయాలని సభ్యులు సవాల్ చేయగా, ప్రధాన మంత్రి గొంతు పెద్దది చేసి, తాను చెప్పినదానికి తిరుగులేదని అన్నారు.

ప్రధానమంత్రి ఈ ప్రకారంగా, రక్షణమంత్రికి 'యోగ్యతాపత్రం' ఇచ్చారు. చండీఘర్ లో మాట్లాడినంత ఘాటుగా చక్కగా రక్షణమంత్రి ఎన్నడూ మాట్లాడలేదని అన్నారు.

దీని అర్థం — తప్పంతా పత్రికలదే. ఏదో రకంగా అలజడి లేవదీయటానికి, శ్రీ కృష్ణమీనన్‌ను ఒకపోటు పొడవటానికి పత్రికలు ఆయన ప్రసంగంలోంచి సందర్భం లేకుండా ఒక ముక్క విడదీసి ప్రకటించి విమర్శించాయి. అని ప్రధాని అభిప్రాయ పడుతున్నారు. అయితే ఒక సంగతి. వైదేశిక వ్యవహారాలమీద రక్షణమంత్రిని ఎందుకు మాట్లాడనిచ్చారు? వైదేశిక వ్యవహారాల మీద శ్రీ జగ్జీవన్‌రాం మాట్లాడితే శ్రీ నెహ్రూ ఒప్పుకుంటారా? శ్రీ హరేకృష్ణ మెహతాబ్ సంగతి ఏమయిందో మనకందరికీ తెలిసిందే. శ్రీ మెహతాబ్ కేంద్రమంత్రివర్గంలో ఉంటున్న రోజుల్లో భారతదేశాన్నెదుర్కొంటున్న దాదాపు ప్రతిసమస్యకు పరిష్కారం సూచించటం ఒక అలవాటుగా ఉండేది. కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపించబోయారాయన. 'అది మీపని కాదు' అని ఆయన్ని హెచ్చరించటం, కిందటి ఎన్నికల అనంతరం ఆయన్ని కేంద్ర మంత్రివర్గంలో వేసుకోకుండా వదిలెయ్యటం జరిగాయి. అక్కణ్ణించి శ్రీ మెహతాబ్‌కు అక్కణ్ణించి ఇక్కడికి, ఇక్కడినుంచి అక్కడికి తిరగటమే సరిపోయింది. చివరికాయన ఒరిస్సా కాంగ్రెసు సమస్యను పరిష్కారం చేసేందుకు అక్కడ ముఖ్యమంత్రిగా కుదురుకోవలసి వచ్చింది.

పంజాబ్ ప్రస్తుత గవర్నరు శ్రీ ఎన్. వి. గాడ్గిల్ సంగతి అంతే అయింది. ఈయన కేంద్రప్రభుత్వంలో ఉండేటప్పుడు సమష్టి బాధ్యత అనే సూత్రాన్ని అమలుచేద్దామని పొరపాటుపడ్డారు. ప్రతిదానిమీద మాట్లాడసాగారు. ఆయన్ని కేంద్ర ప్రభుత్వంనుంచి వదిలేశారు. కొంతకాలం ఆయన అటూ ఇటూ తిరిగారు. చివరికి ఆయన నియోజకవర్గ ప్రజలకు ఆయనవల్ల ప్రయోజనం ఏమీ కనిపించలేదు. దాంతో క్రితం ఎన్నికలలో ఆయన పార్లమెంటు సీటు కాస్తా పోయింది.

ఇదంతా శ్రీ నెహ్రూను ఖండించటానికి కాదు; సమర్థించటానికే అంటున్నాను. ఒక మంత్రి ఇంకో మంత్రి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏమిటి? అలా జోక్యం చేసుకుంటే అతడు కాబినెట్ ప్రభుత్వ నియమాలనే త్రోసిరాజంటున్నాడన్న మాట. అలాటి వారిని ప్రభుత్వంలోంచి తీసెయ్యాలి. విదేశీ వ్యవహారాల మీద శ్రీ కృష్ణమీనన్ మాట్లాడవలసిన పనేముంది? తన శాఖ వ్యవహారాలమీద ఇంకొకరు మాట్లాడితే ఆయన ఊరుకుంటారా? శ్రీ మీనన్‌ను మాత్రం అలా మాట్లాడనిచ్చి శ్రీ నెహ్రూ ఒక దుస్సంప్రదాయాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఆయన్ని వేళాపాళా లేకుండా సమర్థించడమే పనిగా పెట్టుకుని, తమకు తామూ హాని చేసుకుంటున్నారు. తను ఏ మహోద్యమానికి మహానాయకుడో ఆ మహోద్యమానికే హాని చేస్తున్నారు.

భారత చైనా సరిహద్దు తగాదాపై చర్చలు జరపటానికి మార్చిలో ఢిల్లీ రమ్మని చౌ ఎన్ లైకు శ్రీ నెహ్రూ పంపిన ఆహ్వాన



ఫిబ్రవరి 12 నుంచి 12 రోజులపాటు భారతదేశంలో పర్యటించి దేశపారిశ్రామికాభివృద్ధి కార్యాలనుదర్శించిన ఫిన్లాండ్ ప్రధానమంత్రి డా॥ వి. జె. సుక్‌సెలైనెన్, వారి మిత్రుడు

న్యూఢిల్లీ లేఖ

లేఖన పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించాయి ఈ లేఖను, డిసెంబరు 26న చైనా పంపిన లేఖకు భారత సమాధానాన్ని, శ్రీ నెహ్రూ ఆహ్వాన లేఖను పార్లమెంటుకు నివేదించారు. చైనా పెట్టిన షరతుల మీద చర్చలు వల్లకాదని నెహ్రూ మళ్ళీ గట్టిగా ఉద్ఘాటించారు గాక. చౌను ముఖాముఖి కలుసుకుని మాట్లాడటం వల్ల ఏదో ఒరుగుతుందని ఆయన ఆశపడుతున్నారు. ప్రపంచ శాంతి దృష్ట్యా భారత చైనా స్నేహాన్ని పునరుద్ధరించవలసిన అగత్యాన్ని శ్రీ నెహ్రూ లేఖ, ప్రభుత్వ సమాధానము కూడా పునరుద్ఘాటించాయి.

చైనీస్ ప్రధానిని కలుసుకునేందుకు శ్రీ నెహ్రూ సంసిద్ధత ప్రపంచశాంతికి దోహదం చేయటం కోసమే అని వివిధ పత్రికల ఢిల్లీ విలేఖరులు వ్యాఖ్యానిస్తున్నారు. శ్రీ నెహ్రూ ఆహ్వానం చైనా తగాదా పట్ల భారత దేశం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగానే ఉన్నదని వారు వ్రాశారు. కాని సంపాదకీయాలలో మాత్రం పత్రికలు విమర్శించాయి. ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా "మ్యూనిస్టుల ఒత్తిడికి లొంగము" అని శ్రీ నెహ్రూ ఖచ్చితంగా ప్రకటించాలని కోరారు.

శ్రీ నెహ్రూ ఆహ్వానాన్ని విమర్శిస్తూ హిందుస్తాన్ టైమ్స్—భారత ప్రభుత్వం మొదట్లో చూపిన వైఖరికి ఇది అనుగుణంగా లేదని వ్రాసింది. చర్చలు జరగాలంటే చైనా తను ఆక్రమించిన ప్రాంతాలను ముందు ఖాళీ చెయ్యాలని భారత ప్రభుత్వం ఇది వరకు ఒక షరతు విధించింది. ఈ షరతును ఇప్పుడు సడలించినట్లవుతోందని వ్రాస్తూ "కాని ప్రతిష్ఠంభన ఇలాగే కొనసాగటం కూడా మంచిది కాదు. కొంచెం మన గౌరవానికి భంగకరమైనా, మొదట్లో పెట్టిన షరతును సడలించటం వల్ల పెకింగ్ ప్రభుత్వం కూడా కొంచెం తన పట్టుదలను సడలించుకోవటానికి వీలు కలుగవచ్చు" అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.



ఫిబ్రవరి 20 వ తేదీన కన్నుమూసిన భారతహితురాలు, నెహ్రూ సన్నిహితురాలు లేడీ మౌంట్ బాటన్.

శ్రీ నెహ్రూ చర్య అసాధారణంగా ఉందని, చౌ ఎన్ లైను ఆహ్వానించటం మన విధానానికి దాదాపు విరుద్ధంగా ఉన్నదని టైమ్స్ ఆఫ్ ఇండియా వ్రాసింది.

"ప్రయోజనకరమైన చర్చలకు అవకాశమేమీ లేదని ఒకవంక చెబుతూనే, ఏదో ప్రయోజనం ఉంటుందనే ఉద్దేశంతో చైనా ప్రధానిని ఢిల్లీకి ఆహ్వానించటం వల్ల స్పష్టంగా, వాస్తవికంగా ఆలోచించవలసిన ఈ విషయాన్ని గూర్చి లేనిపోని ప్రమాదకరమైన ఆశలు పెంచటం మాత్రమే అవుతున్నది.

అందుచేత ఢిల్లీ సమావేశం భారతభూభాగాన్ని అక్రమంగా ఆక్రమించిన దేశంతో చర్చలు జరపటంతో సమానం కాదని ప్రభుత్వం బుకాయించి విమర్శకుల నోళ్ళు కట్టివెయ్యటం సాధ్యం కాదు." అని కూడా టైమ్స్ ఆఫ్ ఇండియా వ్రాసింది.

చైనీస్ ప్రధానికి శ్రీ నెహ్రూ పంపిన ఆహ్వానం భారత రాష్ట్రపతికి, పార్లమెంటుకు కూడా అవమానకరంగా ఉందని, రాష్ట్రపతి పార్లమెంటులో చేసిన ప్రసంగంలోగాని రాజ్యసభలో శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగంలోగాని ఈ లేఖ ప్రస్తావనే లేదని హిందుస్థాన్ స్టాండర్డ్ వ్రాసింది.

ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"పార్లమెంటుకే కాదు, దేశానికే ఇది అవమానంగా ఉంది. ప్రధాన మంత్రి ముందుగా ఈ సంగతి చెప్పకపోవటం అటుంచి, విదేశీయ దురాక్రమణదారులు మనను అవమానపాలు చేయటానికి కూడా ఈ లేఖ వీలు ఇస్తోంది ... దురాక్రమణ దారులను బలాత్కారంగా తరిమివెయ్యటానికి మన ప్రభుత్వం సామర్థ్యం కలదికాదని, లేక ఇష్టపడటం లేదని, అంటే ప్రజలు బహుశా సహించగలరుగాని, దురాక్రమణ దురాక్రమణగానే ఉన్నంతకాలమూ దురాక్రమణదారుని 'గౌరవాతిథి' గా మన్నించటం మటుకు సహించలేరు." ★

ఇప్పుడే అతని లివరు విషయమై జాగ్రత్తపడండి

అది చిరకాలము అతని ఆరోగ్యము సరిగా కాపాడగలదు

మానవ శరీరంలో లివర్ ప్రధానమైన లేబరేటరీవంటిది. దానికి కలిగే పనినిబట్టి అనేక మార్పులు చెందుతూ వుంటుంది. తల్లి పాలువదలి, ఇతర ఆహారాలు పిల్లలు తీసుకోవలసి వచ్చినపుడు దానికి అత్యధికమైన పని కలుగుతుంది. దీనికి తోడు పళ్లువచ్చే అప్పుడు కలిగే హెచ్చుతగ్గులవల్ల, ఆహారం సక్రమముగా వుండకపోవడం వల్ల సంభవించే మార్పులవల్ల లివర్ చెడిన ముదిరిన గుణములు రావచ్చు. జమ్మివారి లివర్ క్యూర్ పుష్టిని చేకూర్చే టానిక్‌గా కూడా పని చేస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా వుంచుతుంది.





జమ్మివారి

లివర్‌క్యూర్......

పిల్లల లివర్ స్ప్లీన్ వ్యాధులకు

అతని లివర్ పరీక్ష చేయించండి. జమ్మివారి డాక్టర్ ప్రతినెలా మీ సమీపంలో క్యాంపు పెట్టటానికి వస్తారు. ఆయన పర్యటన కార్యక్రమం కోసం వ్రాయండి.

JV-5 TB

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

బ్రాంచీలు:

17/288 హిందీవీధి, గాంధీనగర్, బకింగ్ హాం పేట పోస్టు, విజయవాడ.


వొయగంటివారి వీధి, విజయనగరం సిటీ



గొప్ప పనితనము...
సరిక్రొత్త స్టైలు...

నేషనల్ ఎక్కో వారి

క్రొత్త మోడలు ఎ-744



నేషనల్-ఎక్కో-వారి ఘనమైన క్రొత్త మోడలు ఎ-744 రేడియోను సంగీతప్రియులు ఎంతో మెచ్చుకొంటారు. దాని మేటియైన డిజైను, పనితనము మరియు ఫినిష్‌ల వలన అది చూడ సొంపుగా ఉంటుంది మరియు వినుటకు యింపుగా ఉంటుంది. దానిమీద ప్రోగ్రాములు ఎంతో శ్రావ్యముగా కూడ ఉంటాయి.

మోడలు ఎ-744 రేడియోను కొన్నట్లయితే మీ యింటికి క్రొత్త శోభ చేకూరుతుంది. మీ దగ్గరలోనున్న ఏ నేషనల్-ఎక్కో వ్యాపారినైనా దానిని ఉచితముగా పెట్టమని వినండి.

అధికారము పొందిన నేషనల్-ఎక్కో డీలరుల వద్దనే కొనండి

మోడలు ఎ-744: పొగ్గైన క్యాబినెట్‌గల ఎసి రేడియో. 4 బ్యాండులు. 8 విధములుగా పనిచేసే 6 'నోవల్' వాల్వులు. ప్రపంచములో అన్ని ప్రోగ్రాములను వినవచ్చును. పియానో-కీ బ్యాండ్ సెలెక్షన్; మేజిక్ ఐ; గ్రామఫోను, అదనపు లౌడ్‌స్పీకరు మరియు టేప్ రికార్డరుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు. ఒక సంవత్సరము గ్యారంటీ.

రు. 385/- నెట్

స్థానిక పన్నులు అదనము


నేషనల్ ఎక్కో రేడియోలు శ్రేష్ఠమైనవి — అవి మాన్‌సూనైజ్ చేయబడినవి

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - పాట్నా - మద్రాసు - బెంగుళూరు - ఢిల్లీ - సికిందరాబాదు

JWT GRA. 122

తెలుగు వెలుగులు 24



నిరాడంబరమైన జీవితం, నిర్మలమైన నెమ్మది; నివురుగప్పిన నిప్పులాంటివారు గడియారం శేషశాస్త్రిగారు. అంతరంగా మాటలాడరు. అవసరమైతే మౌనం వహించారు. మాటలాడితే ఎంతో అంత. మితభాషి అన్నమాట వారికెంతైనా చెల్లును.

అంగాంగలేక అవసరమైనదాక ఆయన కవితను ఊరికే లేపరు. పలూ పద్యాలూ అవి అగ్గిబుట్టాలకు పోరు. విత్తనం వేసి పంటకు ఎదురుచూసే రైతులా, తన కావ్యకన్య సమగ్రరూపంలో వాలుగంటులూ తీరి నవనవలాడేవరకూ అచ్చుకెక్కలేదు.

ఒక్కసారిగా శివభారతం వంటి మహాకావ్యంతో సహృదయుల ముంగిట నిల్చి నిలిచారు. వేటూరి ప్రభాకరశాస్త్రి గంటివారు ఇంతటి కవి ఇంతదాక ఎటుగా మైతిమేమో అని ముక్కున వ్రేలిడుకొను నట్లు చేశారు. అయోధ్య అవతారంగా— అరకప్పు కాఫీతో ఆకలితీర్చుకునే కాలంలో మహా కావ్యాలు రచించువారెవ్వరని— అంటిసే అని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ వంటివారు తమ మాటను మార్చుకునేలా చేశారు. ఇంత కవిత్వం ఇలా మూలనుంచుకొని చిలుకూరునంటివారు ముంగిటికి రమ్మనేదాకా, ఆయన కవిత్వం ప్రాముఖ్యత తమ్ముకుర్చిగాని, తమ కవితను గూర్చిగాని 'టముకు' వేయించుకోవలేదు.

నిజమే, అంతకు చాలయేండ్ల క్రితమే శ్రీ రాజశేఖర శతావధానిగారితో కలిసి చాలకాలం అవధానం చేశారు. మన్నుదిండి వారు. కవిసింహ అవధానిపంచానన బిరుదులూ అందుకున్నారు. అవధానంలో అన్ని బిగింపులలో, అన్ని కుదింపులలో చెప్పినా ఎంత చిక్కని పద్యాలవి!

అలతి మాటలతో, కొంత తప్పని ఊహలతో, అతి తేలకైన సంయమంతో చిక్కగా, మోగడ తేలునట్లు పద్యం చెప్పగల చేవ ఆయనలో ఒక ప్రత్యేక స్థాయి నందుకున్నది. ఒక పలుకు పటాటోపంగాని, ఒక అనవసరసమాస సంచయం గాని కానరాని కవితతో తిక్కన దారిలో, తిన్నని హితమిత కవనమ్మారితో అటూ ఇటూ చూడకుండా సాహిత్యపథంలో ఆలంచుకొని నడిచి పోతూ వచ్చిన పాంథుడాయన.

చిన్నతనంలో మాధ్యాకరం శేషశాస్త్రిగారికద సమధ్యయనం చేశారు. సంస్కృతాంధ్రాలలో పండితులైనారు. కవితలో రాయప్రోలుకున్నారు. అయినా పల్లెలో - నెమళ్ళగొన్న, కడపజిల్లా - కలం పట్టుకుని పొలం గున్నటూ వెనుకాడలేదు. ఆతర్వాత నే ప్రొద్దుటూరు గన్నతి పాఠశాలకు వచ్చారు. ఆతర్వాతనే ముగరి తృతీయ పంథాలో నడిచిన - అనువదానికి ఒడగని - అవఘు రాఘవం అనువదించారు. ఆతర్వాత చాలా కాలానికి శివభారతం వ్రాసి తెనుగు లోకంముందు కవిగా, మంచి కవిగా గొప్ప కవిగా నిల్చారు.

అవధానరంగంలోని ఆ వాటు చొప్పున వారివాటికి అలవోకగాతిలలో పుంఖానుపుంఖాను పద్యాలు మలచుకొని, అలా ఒక తూరి కాగితంపైకి ఎక్కించరు ఆ ధారణ అపురూపమైనది.

జ్ఞానమే కాదు జరహూడ వారి హృదయము దోహదం చేస్తున్నప్పటికీ ఆ యా కొర్త కలాపాల పంపడి ముమ్మరమవుతున్నప్పటికీ, నిత్యవిధిలా నడిచే వారి కవితారాధన సఫలమై, హఠాత్తుగా మనముందు నవలోక మహాకావ్యంతో శ్రీ శేషశాస్త్రిగారు తెలుగులో కొనసాగినా ఆశ్చర్యపడవలసినది లేదు. అయినా ప్రతికోసం వ్రాతకోక, వ్రాసిన ప్రతి పంక్తి, వాడిన ప్రతిమాటా సార్థకంగా ఉండకలేదన్న కోరిక చెందినవారు కనక, అవసరమైనంతదాకా మనం అనగిచ్చు ఏదో వ్రాయడం కోసం గా, శేషారి లక్ష్యంకు అందుకే ఈ ఆలస్యమేమో? ★



ప్రాణివేణినుంగకు పెళ్లి చేయాలని రంగయ్యకు తోచిన ఆ శుభ ముహూర్తం బహుదొడ్డది. అలివేణికి రంగనాయకమ్మ కూతురేమో ఎదిగి రాతూవుందని చెరిని యిల్లు కట్టుకొని యిప్పటికి షుమారు అయిగుసంవత్సరాలనుంచీ పోతుతూవుంది. ఇంతలో అలివేణి నిత్యంతిగా పన్నెండేళ్లూదాటి, పదమూడో సంవత్సరంలోకి ప్రవేశించింది.

'నాకొగు వొప్పి పెట్టటమే గాని మీరు దున్న రాతుమీద నానపడటు గా కూడా లేదు.''

ఈ మాటలు రంగనాయకమ్మ అనేక రీతుల్లో అనేక దఫాలు అనేక ఘట్టాల్లో చెప్పింది రంగయ్యకు.

అయితే యీ అయిగుసంవత్సరాలనుండీ రంగయ్య యీవిషయమై ఆలోచించని దని అనుకోవానికి వీల్లేదు. అనుకొంటిప్పుడల్లా అతను తనకు కాబోయే అల్లుడికోసం కనుపడవాళ్ళల్లో మాయకొని నిరాశతో ప్రయత్నం మానుకోవటం అనేకమార్లు జరిగిపోయింది.

రంగయ్యకు భగవంతుడు ఆ పెయిగ్గా అంటే విశ్వర్యం అతనికి ఆ బ్యవల్ల గాని అమ్మవల గాని అబ్బినదికాదని దిగులు. ఎలాగులాంటి బస్తీగా యీనకలు గడించి పడబడి కలవాగా, కలవాగా గుణని కొను. రంగయ ఎటుకంటే ఏగుడికొరకు మాసు న్నానంటే -తిన్న మాడ గా కే తనకి అల్లుడని అనిపించాలి. అంతే. అలని అభి లాష-అయితే రంగయ్య అలుగు అనిపించు

గొలపూడి కేశవరావు

కోవాలి అంటే అవసరమైన అర్హతలన్నీ ఆ రెండుమాటల పొందికలోనూ పాదిగ ఉన్నాయి.

అసలు కళ్యాణము వచ్చినా కష్ట నిన్నినా అగవు. అలివేణికి ఆ అర్హతలు పడే సంధి ఘుటను లింకొర లేదని రంగయ్య అభిప్రాయం. పెనిమిట అక్కర్లే అందుకు అసలు కారణము రంగనాయకమ్మ రగడ. ఈ గ వలు ఏమాత్రం పట్టం నుకోనుండా అలివేణి కొత్తగ వచ్చిన సినిమాపాటలన్ని యింట్లో తకట్టులోవున్న హార్మోనీ మీద వాయించేస్తూ వుంది.

ఆ రోజుల్లో నే ఒక అసురసంధ్య వేళ అలివేణికి యిక పెళ్లి చేసేయాలి అని అకస్మాత్తుగ నడిరోడమీ దే రంగయ్య నిశ్చయించు కొన్నాడు.

అసురసంధ్య వేళ రంగయ్య రాజమండ్రి నుంచి రైలుదిగి యింటికివస్తూ వుండగా ఒక చిత్రం చూసి ఆశ్చర్యపోయి గోడమీద ఆగి పోయాడు. కొద్దిగా మసక చీకటి యింగాను ప్రకాశిస్తూ ఉంది. ఇటు వాళ్లను కదా కేవ ప్యాషానుగా అవనిరయా - అలివేణి యీడుకి పర్యాకరణ భూషితురాలై కూని రాగాలు తీసుకుంటూ ఆకాశంవైపు చూస్తూ వుంది.

"ఏమి అయ్యా ఉన్నా వేపిల్లా—" రంగయ్య గొడుమీదనుంచె అడిగాడు. ఆ పిల్లేమో అమాటలు వినిని నాటక కొంతన్న కూని రాగం మానివక్కన నవ్వింది. రంగయ్యమాట వింకి నొాపడుండా నే. కొనిమజిలిలలో గెడ కథ నుంచి తెచ్చి రంగయ్య ఎటూ అని


తిరిగి ఆశ్చర్యముగా పూర్తి స్వస్థత చేకూరుతుంది!



పిల్ ఫర్ - ప్రూఫ్ మూతతోను, క్రొత్త ఎల్లిలేబిల్ తోను యిప్పుడు సరఫరా చేయబడు చున్నది.

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూ కూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని కోరాందుటచే విడువక వాడుచున్నారు. ఈ వాటర్ బరీస్ కాంపౌండ్ లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవసరమైన అదనపు శక్తిని చేకూర్చును

వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.



ఇప్పుడు వాడుకలో లేని ఎంబరాపర్

ఆరోగ్యమునకు హితమైన

వాటర్ బరీస్ కాంపౌండ్

వాడుడు

★ అలివేణి కళ్యాణం ★

పొరచూశాడు అనసూయ చూపులతో పోట పడి

ఎగురుగా ఆమూల ఓ మెడ. ఆ మేడమీద ఓగది ఆగదికి శేషయ్య యింటి గుమ్మంవేపు ఓ కిటికీ ఆకిటికీ పూచల్లో తలయిగక్క పోయిందా అన్నట్టు ఓ క్రోఫంగుతల ఆతల నోట్లో ంచి ఓ సగరెట్టుగా వల్కు తగలడి పోతూ వుంది

"ఈ కాలేజీ కుర్రాళ్లు పోకిరి చచ్చినాళ్లు అని మన పొరా కస్సిరా తిటుకున్నాడు, రంగయ్య ఇంతలో రంగయ్యను చూసి అనసూయ వల్లమాలిన సిగూ అభినయించి చెంగన లోపలికి గెంతి ధడల్న తలుపులు వేసేసింది రంగయ్య అటు తిరిగి చూశాడు గదా — కిటికీలోనుంచి సిగరెట్టు ముక్క జారి కాలిపోయిన అవ్వాయిలాగా నేల మీదికి రాలిపోయింది.

"ఈ కాలేజీలు కాపురాలు పాడుచేయ టానికే దాపురించినయ్య," అని తిటు కున్నాడు రంగయ్య ఈమాటే రెంగు 'మూడు సార్లు తల్లించుకుంటూ యింటికి చేరు కున్నాడు. ఇంతకి చేరుకుంటే యిహ అలివేణి కల్యాణం ఆపటానికి వీలు లేదను కున్నాడు

పాటల్లో అలివేణి హార్మోనీమీద రాగాలు తీసుకుంటూ పాడుకుంటోంది

'నీ వెవ్వరవో చిరునవ్వుతో...' అను కుంటూ.

"వెధవ సినీమాలు—వెధవ కాలేజీలూ" అను కున్నాడు రంగయ్య

2

పెద్ద గుమాస్తా సోమేశం వంక చూసి, అన్నాడు — "మీ ఆవిడ పెళ్ళి ఖాయ మైందటగా"

"ఎడిశావు—అది మా ఆవిడెట్లా?" అన్నాడు సోమేశం.

'కాకుంటే మరేమిటి — మీ అమ్మ చచ్చేనాకో మా అలివేణి సోమేశం పెళ్లా మని చెప్పి చెప్పి యిప్పుడు చూశావా మీ మామ ఏం చేశాడో"

'పోన్లెవో నాకేముందని యిస్తాను," మనస్సు సమాధాన పర్చుకుంటూ అన్నాడు సోమేశం.

మరేలేవో మంగ్పరికి రెండూ రెండూ నాలుగనే, తెలుసు. మీ మామను అవి నాలుగు ఎట్లయినయ్యో కూడ తెలుసు అంతే తేడా."

"అయితే అది నిజమే నంటావా?"

"ఏమో నాకేం తెల్సు? మీ అమ్మ పోగానే నిన్ను బయటకు తోలటం నీకూ తెల్సు" పుల్ల ఎగవేస దోసి పూరుకున్నాడు పెద్దగుమాస్తా. ఆరోజు జరిగిన సంగతులు కళ్ల ముంగు కదిలాయి.

తల్లి చనిపోయిన నెలతిరక్కముందే రంగ నాయకమ్మ సోమారిపోతులమీద వీలు చిక్కినా, చిక్కకపోయినా తిట్లు తిట్టటం ఎక్కువచేసింది. రంగయ్యామాత తల్లి బ్రతికి వుండగా గాడిదా అనేవాడల్లా యిప్పుడు అది మాని అలివేణి ఎదుటే అడ్డగాడిదా అని తిట్టటం మొదలు పెట్టాడు.

సోమేశం తిట్లతోనూ మాటవిరుపుల తోనూ పెరిగాడు కాబట్టే అతడు చలించ లేదు

ఒకరోజున రంగయ్య అన్నాడు: "అప్పల రాజు షచారీకొట్లలో సరుకులు అందించే కుర్రాడు మానుకున్నాడు. నువ్వుపోయి అందులో యిగకో." మామమాటకి తిను ప్రతి చెప్పలేదు అయినా తనలాంటివాడికి అంతకన్నా పూళ్ళలే వుద్యోగం దొరకదని తనకూ తెలుసు అందుకే మర్నాడే ఆ ఖాళీని భర్తీచేశాడు సోమేశం.

కథ యిల్లా నడుస్తూండగా అలివేణి ఎగు గుతూవుంది అతను చూస్తూండగానే అలి వేణి "లంబోదర లకుమికరా" అంటూనే "మన మనసూ మనసూ ఏకమై" వరకూ వచ్చే సింది.

ఆరోజున అతను చేసిన పొరపాటూ అంత పెద్దగేమీ కాదు. అలివేణి గవ్వలు దాచుకునేం గుకు పెట్టె ఏదయినా తెచ్చిపెట్టమనగనే ముందు వెనకా చూడకుండా ఒక బిస్కట్ కంపెనీవారి ఖాళీ డబ్బా ఓహాట బహూక రించాగు ఆ డబ్బామీద రాధ కోంగులాగే శ్రీకృష్ణభగవానుడి బొమ్మ కళ్ళకు వచ్చే రంగుల్లో వుండటం గాని, అలివేణి పెళ్ళికి ఎదిగివుండటం గాని వాస్తవానికి సోమేశం తప్పుకాదు. అయితే రంగనాయకమ్మ కళ్లల యీ పెటె పడటంతో అది యిదీ కలిసి పెద్ద అపరాధం అయి పూరుకుంది.

రంగయ్యమామ నిష్కర్షగా భాండం బద్దలు కొట్టి బ్రహ్మాండం బద్దలుఅయేలా దద్ద రిల్లి ఆతుగమే బయటకు పడగొన్నాడు.

అంతే అతను ఆయిల్లు మళ్లీ తొక్కలేదు!

సోమేశం నిజాయితీపరుడూ, అణుకువకల వాడూ కావటంవల్ల సరుకులు అందిచ్చే పనిలోనుంచి ప్రమోషనై పొగకూరు వెళ్ళి బేరసారాలు చూచుకునేవరకు వచ్చేశాడు. అప్పలరాజుకు అతనంటే అంత అభిమానం ఏర్పడింది.

ఆరాత్రి భోజనంచేసి గిన్నెలు సర్దుకొని అరుగుమీద పడుకొని ఆలోచనలో పడ్డాడు సోమేశం—

తనకు అలివేణి అంటే ప్రేమ.

ఆ మాట తలపుకు రాగానే వాకిట తలు పులు తీసివుండటం చూసి చప్పున సిగ్గుపడి

శ్రీవత్సవారి
స్కిన్‌డెక్స్
(లోషను, & ఆయింటుమెంటు)
గజ్జి, తామర, పుండ్లు మొదలగు చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30

యువతులనుగురించి

పురుషుని అర్ధభాగస్వామి యువతి అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవుసరం ఎంతైనా ఉంది స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత జ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి రచన ఎ. యస్. మూర్తి వెల రూ 1-50 పోస్టు ఖర్చులు ఉచితం మూర్తి అండు వినాయకం, 83, పిటర్సు రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తేమీకూ పోస్టుద్వారా పుస్తకము పంపబడును.

వైబ్రో



సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతాన మును కలుగజేయును. అన్నిచోట్ల దొరకును. సీసా 2-8-0

కృష్ణా లేబరేటరీ బెజవాడ



సరియైన సహవాసి

టాటావారి యు డి కొలోన్.. స్త్రీ పురుషులు ఉభయులకూ పరిశుభ్రి పరచుటలో దివ్యమైనది .. దాని మనోల్లాసకరమైన చల్లదనము మిమ్ములను హాయిగానుంచును
టాటావారి యు డి కొలోన్ సోప్ — దాని గుణమునకు తగిన పరిమళముగలది ..
దాని తాజాదనము చెడకుండా నిలవుండుటకై ప్రత్యేక బంగారు రేకు కాగితపు రేపర్‌లో ప్యాక్ చేయబడినది.

ఇవి టాటా ఉత్పత్తులు-కనుక ఇవి మంచివని మీకు తెలియును

అలివేణీ కళ్యాణం

తలుపు వేసి వచ్చి యీసారి నిశ్చయంగా ఆలోచించటం మొదలుపెట్టాడు

అయితే యీసారి తను ఎంతవరకూ ఆలోచించాడో మరిచిపోయాడు సోమేశం. వెంటనే అతనికి మరో సందేహం తగిలింది— అలివేణికూడా తన్ని ప్రేమిస్తూందా అని. అలివేణి తనని ప్రేమించటం లేదనుకోవటానికి ఏమీ ఆధారాలు లేవు. ఎందుకంటే ఆమె ఎన్నడూ తనని ద్వేషించినట్లు కనపడక పోవటమే. ఆయింట్లో అందరూ తనను అవమానం చేస్తూంటే అలివేణి ఒక్కతే ప్రత్యక్షంగా సానుభూతి చూపకపోయినా ఎన్నడూ ఎగతాళికూడా చెయ్యలేదు. తాను యింట్లోనుంచి వెళ్ళిపోతునప్పుడు కూడా ఆమె దుఃఖించినట్లు తనకు తోచకపోయినా ......అహా! అప్పటికి అలివేణి యింకా చిన్నపిల్ల అనుకున్నాడు సోమేశం.

ఒకటి రెండు సార్లు ఆమె పేరంటానికి వెళ్ళివస్తూ తనకు ఎదురుపడింది. ఆమె సిగ్గుతో తలవంచుకుపోవటం అతనికి బాగా గుర్తు. ఇప్పుడు ఆలోచించగా ఆ సమయాల్లో ఆమె ముసిముసి నవ్వులు నవ్వినట్లుగా తనకు తోస్తోంది...అయితే అలివేణి తన్ను ప్రేమిస్తూ వున్నట్లే. అలా అలివేణి నవ్విందని తోచగానే ఎంతసంతోషంగావుంది

నిరాలంబ మార్గంలో పరుగులెత్తే చందమామలా అతని ఆలోచనలు ఆధారరహితంగా పరుగెత్తుకు పోతూ వుండగానే నిద్రామేఘం ఆవరించింది.

3

పెళ్ళికి తర్లి వెళుతూ కారులో వూరేగుతున్న పెళ్ళికుమారుని చూసి అనసూయ తెల్లబోయింది. ఇక శేషయ్య ఎన్ని చెప్పినా పెళ్ళికి పసేమీ రానని భీష్మించుకొని నిరస్తభావయై పడుకొంది. ఆమెకు విపరీతమైన తలనొప్పి జ్వరమూ వచ్చేశాయి. పెళ్ళికి ప్రయాణమైన కూతురు యింతలోనే యిల్లా అయిపోవటం శేషయ్యకేమీ అంతుపట్టలేదు. అలివేణీ, అనసూయా చిననాటి చెలికత్తెలు. అంతవరకూ అద్దమూ, అద్దుడు పువ్వూ వదలిపెట్టని అనసూయ ఎందుకు అలిగి ఆగిపోయిందో ఆలోచించటానికి శేషయ్యకు తగిన వ్యవధి లేదు. అనసూయకి కూడా వెంటనే ఎక్కడో చూసి పెళ్ళిచేసేగానీ అనే నిర్ణయించుకొని ఉత్తరీయం సరిచేసుకుంటూ పెళ్ళివారింటివేపు పయనమయాడు

పందిట్లో పెళ్ళి ప్రయత్నాలు సాగుతున్నాయ్. పందిరిలో మూలల అమర్చిన లౌడ్ స్పీకర్లు యీ మధ్యవచ్చిన సినిమాల్లోని అన్ని విషాదగీతాలూ ఆలాపించి పాడేస్తున్నాయి. మేళగాళ్ళు ఓ మూలకూర్చుని

(64వ పేజీ చూడుము)

మెహర్ బాబా

— ఆది. కె. ఇరానీ —



"నేను మహాత్ముణ్ణి కాను, మహాపురుషుణ్ణి కాను; సాధువును, ఋషిని, యోగిని కాను. ధనధాన్య భోగాలు ఆశించేవారు, బాధలనుండి విముక్తి కోరేవారు, ఐహిక వాంఛాసాఫల్యం అభిలషించేవారు నన్ను ఆశ్రయించి ప్రయోజనం లేదు వారికి నిరాశ మాత్రమే మిగులుతుంది. కాని ఈ నిరాశయే వారిని ఐహిక ప్రలోభాల శృంఖలాలనుండి విముక్తను చేయగల సాధనమవుతుంది."

ఈ మాటలన్నవారు శ్రీ మెహర్ బాబా వీరు 1894 వ సంవత్సరంలో ఫిబ్రవరి 25 వ తేదీన పూనాలో జన్మించారు అసలు పేరు మెర్వాన్ ఎస్ ఇరానీ. జన్మస్థలంలోనే విద్యాభ్యాసం చేశారు. విద్యార్థిగా ఉన్న దినాల్లోనే, ఆయన ఆటల్లో, సాహిత్యంలో ముఖ్యంగా కవిత్వంలో మంచి పేరు గడించారు. అందరితోనూ కలివిడిగా, సరదాగా, నిత్యోత్సాహంగా మెలగుతూ అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారు.

మెహర్ బాబా 19 వ ఏట పూనా డక్కన్ కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లో హజ్రత్ బాబాజన్ అనే యోగిని ఆయన తలనిమిరి ఆశీర్వదించింది ఆమె స్పర్శామాత్రం చేతనే బాబాకు దివ్యజ్ఞానోదయమైంది. "నువ్వు ఒక నాడు ఈ ప్రపంచాన్ని పునాదులతో సహా కదలించివేస్తావు" అని ఆమె ఆయనతో అన్నది.

శ్రీ సాయిబాబా మెర్వాన్ (మెహర్ బాబా)కు ఆతరవాత సకోరిలోని సద్గురు ఉపాసనీ మహరాజ్ ద్వారా ఉపదేశం చేశారు. ఒకసారి మెహర్ బాబాయే ఇలా అన్నారు:

"సాయిబాబా నన్ను నన్నుగా చేశారు. బాబాజన్ నన్ను నాకు అనుభూతం చేశారు. ఉపాసనీ మహరాజ్ నన్ను నేను తెలుసు

(63-వ పేజీ చూడండి)

"నేను మేలుకొలుపుటకె గాని, బోధించుటకు రాలేదు"

— మెహర్ బాబా.

అవతార్ మెహర్ బాబావారి 66 వ
జన్మదినోత్సవ సందర్భమున ఆంధ్ర ప్రజానీకమునకు
మా శుభాకాంక్షలు

మాజేటి రామమోహనరావు
వస్త్ర వ్యాపారులు
మెయిన్ రోడ్ — విజయవాడ-1.

NVKR's

అమెరికన్ జానపదసంగీతం

స్వరరూపంగా బద్ధం కాని అనేక పాటలను, రచించినవారు తాటాకులపైకూడా వ్రాయని అనేక గేయాలను, తత్త్వాలను జానపదగాయకులు పాడుకోవటం ప్రపంచంలో ప్రతిచోటా జరుగుతూ ఉంటుంది. ఈ పాటలు అనోటా ఆనోటా తరతరాలుగా అలా విస్తరిల్లుతూనే ఉంటాయి.

అమెరికనులుకూడా అలాంటి జానపద గేయాలను ఆలాపిస్తూ ఉంటారు. అయితే ఒక్క విశేషం ఉంది. వారు అనేక జాతులు, అనేక వృత్తులకు చెందినవారవటంచేత ఆ పాటలు ఎన్నో రీతులుగా, ఎన్నో విషయాలను గురించినవిగా విలసిల్లుతున్నవి. అనేక శకాలుగా, అనేక ప్రదేశాలనుంచి ప్రచారమైన ఆ పాటలు అన్నింటినీ "అమెరికన్" జానపద గేయాల క్రింద జమకడుతున్నారు. నిజంగా ఇది గొప్ప సంగతే.

ఈ కొత్త గడ్డపై ప్రజల జీవితాల ననుసరించి అమెరికన్ జానపదగేయాలు చాలవరకు సృష్టించబడినవి. బ్రిటిష్ పరిపాలకులపై దండయాత్రకు వెళ్లేటప్పుడు జార్జి వాషింగ్టన్ సైనికులు పాడిన "యాంకీ డూడిల్" ఈ పాత పాటల్లో ఒకటి. కొండలను పరిశోధించుతూ పూర్వీకులు పశ్చిమంగా తొలుదొలుత పయనించినప్పుడు ఆలాపించిన "కంబర్లాండ్ గాప్". "స్వీట్ బెట్సీ ఫ్రమ్ పైక్" మొదలైన గేయాల్లో — కొత్తగా కనిపెట్టిన ప్రదేశం, ఫ్రాంటియర్ జీవితానుభవాలు, ఎక్కువగా వారు అనుభవించే ఏకాంతవాసం, ఇంటిమీద బెంగ, దారి తెన్ను తెలియకుండా ముందుకు చొచ్చుకుపోవటంలో కలిగే అనుభవాలు ఎంతో స్పష్టంగా వివరింపబడినవి.


పనిచేసేటప్పుడు, ఆడుకునేటప్పుడు పాడుకొనే పాటలు, ప్రేమగీతాలు, జోల పాటలు, కథా గేయాలు, వీర పదాలు, హాస్యపు పాటలు, నిగ్రోగేయాలు ఇలా ఎన్నోరకాల పాటలు ఉన్నవి. కొత్తగడ్డపై ప్రజలు స్థిరనివాసం ఏర్పరచుకొన్న కొద్దీ ప్రతివృత్తికీ సంబంధించిన పాటలు ఎన్నో పుట్టుకువచ్చినవి. రైల్వే గ్యాంగ్ కూలీ, గనుల్లో పనిచేసే కార్మికుడు, కౌబాయ్, కలపకొట్టేవాడు ఇలా ఎంతోమంది తమ పనుల్లో నిమగ్నులవుతూ, కష్టాన్ని మరచిపోయేటందుకు పాడుకునే పాటలకు అంతులేదు. అమెరికా ఉత్తర ప్రాంతంలోని శ్వేతజాతీయులు స్థిరనివాసాన్వేషణలో పశ్చిమంగా పయనించినప్పుడూ, దక్షిణాదిని గల నీగ్రో బానిసలు భక్తి పారవశ్యంలో మునిగిపోయినప్పుడూ పాడుకొనే భక్తిరస ప్రధానకీర్తనలు, తత్త్వాలు, అమెరికన్ జానపదగేయాల్లో ఆణిముత్యాల్లా మెరుస్తున్నవి.



మద్రాసులో ఈనెల 27, 28 తేదీలలో అమెరికన్ జానపద సంగీత కచేరి చేస్తున్న నల్గురు గాయకుల బృందంలోని మధురగాయని మేరిలిన్ చైల్డు.

అమెరికన్ జానపదగాయకులు నలుగురు మెరిలిన్ చైల్డ్, సిస్కో హూస్టన్, సోనీ టెర్రీ, బ్రౌనీ మెక్‌ఘీ — మూడునెలలపాటు భారతదేశంలో కచేరీలు జరుపుతూ పర్యటిస్తున్నారు. వీరు హైదరాబాదులో ఫిబ్రవరి 22 న, బెంగుళూరులో 25 న మదరాసులో ఫిబ్రవరి 28 న కచేరీలు జరుపుతున్నారు. ఈ సందర్భంలో అమెరికన్ జానపదసంగీతాన్ని పరిచయం చేసేదిగా ఈ వ్యాసం ఉపకరిస్తుంది—

దేశంలో వలసలు స్థిరపడిపోయి, జనం దేశవాసులుగా మారిపోయిన కొద్దీ, జానపద గేయాలకు ఆటపట్టయిన పరిస్థితులు కూడా మారిపోసాగినవి. కాని పాటలు, అమెరికాలో రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందిన కొద్దీ ఒక ప్రదేశంలోని పాటలు మరొక ప్రదేశానికి విస్తరింప సాగినవి. రేడియో, గ్రామఫోనులు వచ్చిన తర్వాత గాయనీ గాయకులు స్వయంగా వచ్చి పాడకుండానే ఈ పాటలు ప్రతిచోటా ప్రేక్షకులను, శ్రోతలను ఆకర్షింపసాగినవి. ఈ విధంగా మెంఫిస్‌లోని ఓడకలాసు పాడే పాటలు నెబ్రాస్కాలో గోధుమ పండించే రైతు, ఆ మెయిన్‌లోని జాలరి, కాలిఫోర్నియాలోని ద్రాక్షతోటమాలి విని తిరిగి ఆలాపింప వీలయింది. ఎక్కడో మారుమూల పనిచేసుకుంటూ వివిధ వృత్తులకు చెందిన జానపదులు పాడుకునే పాటలు, వారి అనుభవాలను తెలిపే పదాలు, యావత్తు దేశంలోనూ ప్రజారంజక గేయాలుగా ప్రసిద్ధి చెందినవి. ★



ఆమె నవ్వు



ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష లైపోయినై. సెలవులో విశాఖపట్నంలో వుంటున్న మామయ్య దగ్గరకు వెళ్లి హాయిగా షికార్లు కొట్టొచ్చని ఎదురు చూస్తున్న సెలవులు రానే వచ్చినై. రెండుజతల బట్టలు భద్రంగా చేతి సంచిలో పెట్టి, సిల్కు షర్టూ పాయిజమా వేసుకుని గంటసేపు అద్దం ముందు కూర్చుని ముస్తాబై, సంచి పట్టుకుని బస్సు స్టేండు చేరుకున్నాను.

మామయ్యకి బస్సుల్ని తనిఖీ చేసే పని. అందుకని కండక్టర్ నన్ను చూసి చూడ్డంతోనే సలాం చేసి ఫ్రంటు సీటు ఖాళీ చేసి నన్ను కూర్చోపెట్టేడు.

బస్సునిండా ప్రయాణీకులు క్రిక్కిరిసి కూర్చున్నారు. రణగొణ ధ్వనిగా వుంది. నా మట్టుక సీటులో నేనొక్కణ్ణే. విశాలంగా ముందుసీటులో హాయిగా కాలుమీద కాలు వేసుకుని దర్జాగా కూర్చున్నాను.

బస్సు విజయనగరం స్టేండు విడిచిపెట్టి మెల్లగా బయల్దేరింది. బస్సులోవాళ్ళంతా కాస్త ఊపిరి పీల్చుకున్నారు. బస్సు కస్పా మీదుగా వెళ్ళి రాజావారి కోటకో అర్ధానుస్వారం చుట్టి భీముని పట్నం మీదుగా వెళ్ళే విశాఖపట్నం రోడ్డువెంట తాపీగా సాగిపోతూంది.

కమ్మని గాలి వీస్తూంది.

రోడ్డుపక్క చెట్లను వీడుతున్నప్పుడు సందు చేసుకుని వచ్చిన ఉదయకిరణాలు ఏటవాలుగా వచ్చి మీదను పడుతున్నాయి. దూరంగా వున్న సరుగుడు చెట్లు, తాటిచెట్లు ఆకాశం అంచున గిరగిరా తిరుగుతున్నై. దృష్టి అక్కడే వుంది గాని ఆలోచనలు ఎక్కడో విశాఖపట్నం వీధులూ, సముద్రం హోరూ, కొండలు విశ్వవిద్యాలయం ఇంగ్లీషు చిత్రాలూ, అన్నిటినీ దాటి ఆడపిల్లల వైపు మళ్ళింది.

నూనూగు మీసాలనూ, గడ్డాన్ని తడుముకున్నాను. సెంటు పులిమిన చేతి రుమాలుతో ముఖం అద్దుకున్నాను. చెరిగిన ముంగురులను జేబులోవున్న దువ్వెనతో దువ్వుకున్నాను.

బస్సు భీమునిపట్నం సమీపిస్తూంది. కాలేజీ అమ్మాయిలు జ్ఞాపకం వచ్చేరు. వాళ్ల వైపు నేనూ నావైపు వాళ్లు ఓరగా చూసుకున్న గ్రహ్యాలూ, వాళ్ళను ఇంటిదాకా సాగనంపడాలూ, నావైపు వాళ్లు చూసినప్పుడు మురిసిపోవడం మొదలైన ఊహలతో కాలం బస్సు చక్రాల ననుసరించి భీముని పట్నం స్టేండులో ఆగింది.

పి. వెంకటపతి

స్టేండు నంతటినీ గొడుగులా ఆవరించుకున్న మర్రిచెట్టు నీడ నిస్తూంది. ఎక్కే ప్రయాణీకులూ, దిగే ప్రయాణీకులతో హడావిడిగా వుంది. పేసెంజర్లంతా కొబ్బరి బొండాలు కొట్టించుకుని నీళ్లు తాగుతున్నారు. ఇద్దరమ్మాయిల్ని వెంటబెట్టుకుని వచ్చి ఒక 'సిస్టర్' నేను కూర్చున్న వైపే మాబస్సు 'బోనెట్'ని ఆనుకుని నిలుచుంది

'సిస్టర్' పాదాలవరకూ తెల్లని గౌను కుచ్చిళ్లు కుచ్చిళ్లుగా వేసుకుని నల్లని కర్రపూసలతోవున్న 'క్రాస్'ని మెళ్లో వేసుకుంది. అమ్మాయిలిద్దరూ మంచి విలువైన బట్టలు కట్టుకున్నారు. ఆభరణాలేవీ లేవు. క్రిస్టియన్లే అయినప్పటికి పచ్చని శరీరచ్ఛాయతో కన్నుముక్కు తీరుగా వుండి నాజూకుగా వున్నారు. కవలపిల్లలేమో అనిపించింది.

ఒక అమ్మాయి 'సిస్టర్'తో ఏదో ఇంగ్లీషులో మాట్లాడుతోంది. రెండో అమ్మాయి నావైపు ఆత్రుతగా చూస్తోంది. నేను కూడా పరీక్షగా అన్నీ మర్చిపోయి ఆమెవైపే చూస్తున్నాను.

దృష్టంతా అమ్మాయి మీదనే. నాతో పరిచయం వున్నట్టు నావైపు చూస్తూంది. ముఖం ఎత్తుతూ దించుతూ ముసిముసి నవ్వులు నవ్వుతూంది; ఆమెను నేనెక్కడో చూసినట్టు! గుర్తుకి రావడంలేదు, నన్ను తెలిసే పోతే నావైపు చూసి ఎందుకు ఆవిడ అలా బుగ్గలు సొట్టలు పడేలాగ కులికి పోతోందో! నేనుకూడా ఆమె వైపు నవ్వు ముఖంతో చూస్తున్నాను పలకరిద్దామంటే సిగ్గు — భిడియం, చిన్నతనం. డ్రయివరు ఎప్పుడు వచ్చి పక్కను కూర్చున్నదీ బస్సు స్టార్టుచేసిందీ తెలియలేదు. బస్సు మెల్లగా కదిలిపోయింది. బస్సుహోరను విని వాళ్లు ముగ్గురూ పక్కకు తప్పుకున్నారు. కాని అమ్మాయి మాత్రం నాకునవ్వునుండి తప్పుకోలేదు. ఎందుకు నవ్వుతోందో ఎంత ఆలోచించినా తట్టడం లేదు. ఎంత జ్ఞాపకం తెచ్చుకుందామన్నా ఎక్కడ చూసిందీ జ్ఞాపకం రావడంలేదు.

భీమునిపట్నంలో బస్సుదిగి పోవలసింది. దిగి ఆ అమ్మాయి అంతు తేల్చుకోవలసింది. "నిజంగా నన్ను ప్రేమిస్తున్నావా! లేక ఇటినే అల్లరికి అలా వలపులు చిలికిస్తున్నావా!" అని అడగాలనిపించింది. అన్నన్న, బస్సు భీమునిపట్నం దాటిపోయిందే! మనస్సు కొట్టుకుపోతూంది. ఎదురుగా ఏదేనా బస్సు కనుపిస్తే ఆపించి తిరిగి భీముని పట్నం వెళదామని తీర్మానించుకున్నాను. ఈ ఆలోచనల్లో చేయి తలమీదకు పోయింది.

ఒక్కషాక్ తగిలినట్టయింది!

నాకు జేబులో ఎప్పుడు దువ్వెన వుంచుకుని గంట గంటకి ఎక్కడపడితే అక్కడ తల దువ్వుకోవడం అలవాటు. ఆ దువ్వుకోవడంలో ఎప్పుడో క్రాపింగు నొక్కుల్లో దువ్వెన మర్చిపోయేను. ఆకు పచ్చరంగు ప్లాస్టిక్ దువ్వెన అలాగే తలమీద కనిపిస్తోంది. అది చూసి అమ్మాయి నవ్వుతే నేనేదో అనుకున్నాను, నాటినుండి మరెన్నడు దువ్వెన జేబులో పెట్టిన పాపాన పోలేదు, అమ్మాయిలకోసం వెర్రి మొర్రి వేషాలూ వెయ్యలేదు. ★

భోక్తలా!

(మొదటి బహుమతి 10 రూ॥)

ఇది నా చిన్నప్పుడు జరిగిన సంఘటన. మేము మా పెద్దనాన్నగారి దగ్గరికి, వేసంగిలో వెళ్ళాము. ఆయన హైస్కూలులో లెక్కలమాస్టరు. ఒకనాడు వాళ్ళింట్లో తద్దినం ఒకటి వచ్చింది. ఆరోజు శాస్త్రులవారు ఇద్దరు భోక్తలని వెంటబెట్టుకొని వచ్చేరు. ఆయన తతంగమంతా పూర్తిచేసే సరికి పన్నెండుగంట లయింది మాకు ప్రొద్దున నుండి భోజనం లేకపోవా, కొంచెం రాగాలు తీయడం మొదలెట్టేము. భోక్తలు భోజనానికి ఆసీనులయ్యేరు. అంతలో మొదటాయన తినడానికి సందేహిస్తున్నాడు. "కానివ్వండయ్యా భోజనాలు పిల్లలకోల ఎక్కువయింది" అని శాస్త్రులవారు పఠించవలసినది కాస్త కానిచ్చారు. అందులో మొదటాయన పావుగంటయినా భోజనం ముట్టలేదు కారణం చెప్పడు మాకందరికి ఆశ్చర్యం వేసింది. అతడు కొంచెం నసుగుతున్నాడు. మా శాస్త్రులవారందుకొని "ఏమిటయ్యా నీ గొడవ! ఏం కావాలో అడుగు ఆయన తప్పక చేసితీరతాడు" అని శాస్త్రులు చెప్పేడు. భోక్త కొంచెం నసిగేడు. మా శాస్త్రులు అందుకొని "మరేమీ లేదండి. ఆయనకి నలుగురు పిల్లలట..."

"సెబ్బు కావాలా?"

"అబ్బే. వాళ్ళ పెద్దబ్బాయిది మెట్రిక్కు లాస్టు ఛాన్సుట. ఏవో లెక్కలు పోయింవని గొడవపెడుతున్నాడు!" మా పెదనాన్నగారు గుప్లప్పగించి చూసేరు. కొంచెం ఆలోచించేరు. వాళ్ళు తినకపోతే, వీళ్ళు భోజనం చేయకూడదు. తప్పనిసరిగా, పేపరుకట్ట తీసి, నెంబరు చూసి, ఎర్రసిరాతో నలభై మార్కులు ఖణీగా వేయగానే, ఆయన విగునిముషాలలో భోజనం ముగించి, దక్షిణ తీసుకుండా బయటికి జారుకున్నాడు ★

డి. మోహనరావు, జార్సుగుడా.

* * *

పేరుతెచ్చిన చిక్కు

(రెండవ బహుమతి 5 రూ.)

నేను విజయవాడ ఇంటర్ మీడియట్ చదువుతున్నప్పుడు మా క్లాసులో గోపాలక్రిష్ణ అని ఒకడుండేవాడు. క్లాసులోగాని మరెక్కడగాని ఎవరన్నా ఎవరైనా ఏవన్నా ప్రశ్న అడిగితేసరి, తెలిసినా తెలియకపోయినా ముందుగా తనే సమాధానం చెప్పేవాడు. మా లెక్చరర్లు కోప్పడినా ఆ అలవాటు మార్చుకోలేక పోయేవాడు. ఒకరోజున నేను, గోపాలక్రిష్ణ గవర్నరుపేటలో సిటీబస్ ఎక్కి కాలేజీకి వస్తున్నాము. కాలేజీకి పోవాలంటే దారిలో వీధిరాజామేడ, విజయాటాకీస్, గోపాలక్రిష్ణ మోటార్ కంపెనీ మొగల్రాజపురం దాటివెళ్ళాలి. కండక్టరు అంత పెద్ద పేర్లు చెప్పలేక 'వీధిరాజా ఎవరండి', 'విజయా ఎవరండి' అని అరవటం అలవాటు సిటీబస్సు ఒక్కొక్క హాల్టుదాటుతూ గోపాలక్రిష్ణ మోటార్ కంపెనీవద్ద ఆగంగానే 'గోపాలక్రిష్ణ ఎవరండి' అని అలవాటు చొప్పున ఆ హాలు పేరు తగ్గించి కేకవేశాడు. మావాడు 'నేను' అని లేచాడు. వెంటనే ఆ కండక్టరు 'తొందరగా దిగండి' అని అప్పటికే ఆలస్యం అవటంవల్ల గట్టిగా అరిచాడు అసలే మావాడు వాడికి 'నా పేరు ఎలా తెలిసిందా' అని ఆశ్చర్యపోతున్నాడేమో మాట్లాడకుండా దిగుతూ "నేను కాలేజీ వరకు టిక్కెట్టు కొన్నానండీ" అన్నాడు. కండక్టరు "అయితే గోపాలక్రిష్ణా మోటారు కంపెనీ దగ్గర దిగేది మీరేనంటూ లేచారేం" అన్నాడు. మావాడు 'నా పేరు విని నన్ను పిలిచారనుకున్నానండి' అంటుంగానే బస్సులో వాళ్ళంతా గొల్లుమని నవ్వారు. ఆరోజున మనవాడి మొఖంలో నెత్తురుచుక్క లేదంటే నమ్మండి. ఆరోజే మనవాడు 'ఇక జన్మలో సిటీబస్సు ఎక్కననీ, విషయం తెలియకుండా సమాధానం చెప్పననీ' ఒట్టు వేసుకున్నాడు.

హెచ్. ఆర్. లక్కరాజు, తెనాలి.

* * *


కాశీగంగ

(రెండవ బహుమతి రూ. 5)

మా యింట్లో సామానుగదిలో ఓమూల చాలరోజులబట్టి రెండు యిత్తడి చెంబులు (కాశీగంగవి) పడివున్నాయి. మా తాతగారు కాశీవెళ్ళినప్పుడు తెచ్చారని మా అమ్మ చెబుతుంది. వాటి అవసరమే వచ్చిపడింది ఓసారి. మా అమ్మ అందులో ఓ చెంబు మూతవూడదీసింది మడికట్టుకొని మూత తీశాంగా బట్టి గంగ పాడయిపోతుందని (ఇప్పటికే అదో వాసన కొడుతూంది) ఉపయోగించగా మిగిలిన గంగని, ఓ రెండు సీసాల్లోకి నిండుగా పోసి భద్రంగా బిరడా బిగించారు. ఇదంతా ఓ మూలనుంచి చూస్తున్న మా అన్నయ్య (పెద్ద)కొడుకు వాటంగా వచ్చి ఓ సీసా దొరకబుచ్చుకుని "మినే పీనా సీఖ్ లియ్యా" అని బిరడా వూడదీసి గటగటా త్రాగెయ్యబోయ్యాడు, మంచినీళ్ళనుకొని. "ఇది కాశీగంగరా త్రాగకూడదు వెధవాయ్" అని అది లాక్కొని, వాడు ఏడుపు మొగం పెట్టగానే ఎక్కిళ్ళు మూసుకోమని చెప్పి, సగం సగం మూసిసగకి, మేమే బలవంతంగా మూసి ఆ సీసాలో గంగని వేరే చెంబులోపోసి, ఆ సీసాని కడిగి, దాని నిండా మంచినీళ్ళుపోసి "పోని త్రాగరా" అని వాడి చేతికిచ్చాము. వాడు ఏ 'మూడ్'లో వున్నాడోమరి, ఆ సీసాని వాడి బొమ్మలపెట్టె (పేరుకే ఒక్క బొమ్మకూడా లేదు)లో భద్రంగా దాచికొళ్ళం పెట్టి గట్టిగా లాగి చూసి మరీవచ్చాడు.

ఇది జరిగిన కొద్దిరోజులకే మా ప్రక్కింటాయనకు జబ్బుచేసింది. వాళ్ళింట్లోని ఓ గృహిణి ఆఖరి ఘడియలు సమీపించాయని కాబోలు మా యింటికొచ్చి "కాశీగంగ ఓచుక్క వుంటే యియ్యాలి" అని ఓ చిన్న సైజు బిందెలాంటి చెంబునుపట్టుకొచ్చింది. మా అమ్మ కాశీగంగ సీసాకోసం లోపలికి వెళ్ళగానే మా అన్నయ్య కొడుకు వాడి బొమ్మలపెట్లో దాచిన "మంచినీళ్ళ" సీసా ఆవిడకి యిచ్చాడు. "నా కెంతశోకం వచ్చిపడిందిరా నాయనా" అని ఆవిడ సీసాపట్టుకెళ్ళి జబ్బుతో వున్నాయన గొంతులో పోసింది. ఈలోగా మా అమ్మ "అసలు" గంగ సీసా తీసికెళ్ళి యివ్వబోయేసరికి, ఆమె "నీ మనవడు యిప్పుడే యిచ్చాడు లేవే" అన్నది. మా అమ్మకి జరిగిన సంగతి గ్రహించడానికి అట్టే సేపు పట్టలేదు. మాట్లాడకుండా తిరిగివచ్చేసింది. ఇంకా జబ్బుతో వున్నాయన యిప్పుడు శుభ్రంగా తిరుగుతున్నాడు. ఇంతవరకూ యీ రహస్యం ఎవరికీ తెలియదు మాకు తప్ప.

సారనంది రామలక్ష్మి, చిపురుపల్లి. ★



(గతసంచిక తరువాయి)

స్నేహితురాండ్రిద్దరూ చేరి రెండు కుర్చీల్లోనూ ఆసీనులయ్యారు.

"ఇప్పటికి తీరిక అయింది. ఇక నన్ను అంత అర్జంటుగా ఎందుకు రప్పించావో చెప్పు" అంది చంద్రావతి.

అప్పటిదాకా నవ్వుతూవున్న శాంత ముఖంలో ఒక్కసారి విషాదరేఖలు ఆవరించాయి. ముఖం క్రిందికి దించుకొని చెప్పడం మొదలుపెట్టింది.

"నా మొదటికలయిక రోజునే మావారంటే నా కెంతో ప్రేమ కలిగింది. మొదటి మూడురాత్రులలోనే మాను జన్మలబాంధవ్యం మా యిద్దరికీ కలసిపోయింది. ఇక్కడకువచ్చిన తరువాతకూడా, వారిది స్వంతవ్యాపారం కావడంవల్ల, ఎక్కువకాలం చమత్కారంగా కబుర్లుచెబుతూ నా దగ్గరే వుండిపోయేవారు. మనకు పెద్దవారెవ్వరూ లేకపోవడంవల్లనూ, ఇంత ఇంటిలోనూ మేమిద్దరమే వుండడంవల్లనూ, ఆటలతోను పాటలతోను ఆనందిస్తూ వుండేవాళ్ళం. అలాంటి అందమైనభర్త, అనురాగవ్యాపియుతు, ఆనందాలవంటి నా సుభర్తగా లభించినందుకు నేనెంతగానో మురిసిపోయేదాన్ని. కాని నా ఆనందం ఎక్కువకాలం నిలువలేదు. అంతకుముందు ఎలావుండేవారో నేను గమనించలేదు. కాని — కొన్నాళ్ళకు ఈ దాసీపిల్ల లక్ష్మితో వారు ఆప్యాయంగా మాట్లాడుతున్నట్లు తెలుసుకున్నాను."

"అది దర్శ్య కావచ్చు లేక స్వార్థం కావచ్చు. కాని మావారు ఆమెతో అంత చనువుగా ప్రవర్తించడం, అదివున్నంతసేపూ దానికే పని చెప్పడం నా స్త్రీ నాకేమో బాధగా వుండేది. ఈ విపరీతం ఇంతకుముందెవుందని, నేనే ఆలస్యంగా గ్రహించానని నేను బాధపడజొచ్చాను. ఒకసారి పొద్దుటే లేచి వారికి కాఫీ చేయడానికి నేను వంటగదిలోనికి వెళ్ళిపోయాను. ఇంతలో లక్ష్మి ఎప్పుడు వచ్చిందో, చీపురుపట్టుకుని వారున్నగదిలోనికి వెళ్ళిపోయింది. అప్పటికే వారు లేచి, ముఖమైనా కడుక్కోకుండా కుర్చీలో కూర్చుని పేపరు చూస్తున్నారు. వంటగదిలోనుంచి లక్ష్మి ఈ గదిలోనికి రావడం చూచి నేనిక అక్కడ నిలువలేకపోయాను. సరాసరి గదిద్వారంవద్దకు వచ్చాను. లోపల మావారిగొంతు వినపడడంతో ప్రక్కన నుంచున్నాను వినడానికి.

"సుబ్బులు ఎలావుంది లక్ష్మీ"

"అలాగేవుంది బాబూ, తలపోటు ఎక్కువగావుంది."

"అలాగా, మా అమ్మగారి నడిగి ఆస్ప్రో బిళ్ళలు తీసుకెళ్ళు"

"అలాగేనండి"

వారు దానివైపు చూస్తూ "నీకు బట్టలు చాలడంలేదా లక్ష్మీ" అన్నారు.

అది సిగ్గుతో భుజంమీద కనిపిస్తున్న చిను

ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.

ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచిలు, ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి : 712, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్సు.
సికింద్రాబాదు బ్రాంచి : 7-2-148 హిస్సాముగంజి పాత పోలీసుస్టేషను ఎదుట.




పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్యనుగురించిన్ని మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయితు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్ సబ్బులు



వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ :: మదరాసు.

గును పనికోసమో కష్టపుని తలవంచుకుని నెమ్మదిగా "లేదండి" అంది.

"సరే నేను తీసుకువస్తాలే" అన్నారు.

ఈ సంభాషణ విన్న నేనిక అక్కడనిలువలేకపోయేను. నా శరీరంపై తేళ్లుప్రాకుతున్నట్లు అనిపించింది. రెండు అంగల్లో గదిలోనికి వెళ్ళేను. వారు నవ్వుతూ "శాంతా! లక్ష్మికి రెండుఅప్పొడి బిళ్లలుఇచ్చిపంపించు" అని ఎంతో అమాయకంగా నవ్వుతూ గదిలోనుంచి బైటికి వెళ్లిపోయేరు.

నాకు ఎంతో కోపం వచ్చింది. అయినా ఆకోపాన్ని చూపించే సహసంనాలో లేకపోయింది.

"లక్ష్మీ! రేపటినుంచి అయ్యగారులేచి బైటికి వచ్చేవరకూ నీవు చీపురుతీసుకుని లోపలకు వెళ్లడానికి వీలులేదు."

"అలాగేనండి"

"నీపనులు త్వరగా చేసుకుని వెళ్లిపో"

"సరేనమ్మా"

"ఇక ఆరోజుకు వారిద్దరూ మాట్లాడుకోవడానికి అవకాశం లేకుండా చేసేను. ఆ సాయంత్రం వారు వచ్చేసరికల్లా లక్ష్మిని పంపించి వేసేను, వారు రాగానే నాతో మామూలుగా కొంతసేపు సరదాగా కబుర్లు చెప్పేరు. లక్ష్మి గొడవ ఇక లేదుగదా అని నేను అనుకుంటూ వుండేసరికల్లా "శాంత లక్ష్మి కనపడదేం" అన్నారు.

"నా మనసు చివుక్కుమని పోయింది. హారి భగవంతుడా! నా భర్త హృదయ సామ్రాజ్యానికి ఏకైక అధికారిణిని కావాలనుకున్న నాకు ఈ లక్ష్మి పెనుభూతంలా దాపురించిందే అనుకున్నాను. వారినిమాటల్లో నుంచి, హాస్యాల్లో తేల్చి, లక్ష్మి సంగతి జ్ఞాపకం లేకుండా చేసినే అన్న నాగర్వం నిమిషంలో తునాతునకలై పోయింది.

"మాట్లాడవేం శాంతా"

"వచ్చి వెళ్ళి పోయిందండి."

"అంత త్వరగా వెళ్ళి పోయిందేం ఈ రోజు"

నా అంతర్యంలో అగ్నిపర్వతం రగులుతున్నట్లు మావారు గ్రహించలేదు. "ఎందుకు వెళ్ళి పోయిందో నాకేం తెలుసు?" విసురుగానే అన్నాను. వారునవ్వుతూ "ఇంటిపేరు కనురివారు ఇంటిలో గబ్బిలాల కంపులాగ పేరు శాంతగాని నీ ముక్కుమీద వుంది కోపం" అని నవ్వుతూ నా బుగ్గమీద చిటికవేసి గదిలోనికి వెళ్ళిపోయేరు. ఆ మరునాడు ఆఫీసుకు వెళుతూ 'లక్ష్మిని సాయంత్రం నేను వచ్చేవరకూ వుంచమను' అంటూ వెళ్ళిపోయేరు. కాని ఈరోజు కూడ దానిని పంపించి వేసేను. సాయంత్రం చేతిలో ఏదో

పొర్సిలు తీసుకువచ్చి, రాగానే "లక్ష్మి ఏదీ?" అని ప్రశ్నించేరు

"వెళ్లిపోయింది"

"వుండమని చెప్పమన్నానుగా"

"మరిచిపోయేను"

మాట్లాడకుండా గదిలోనికి వెళ్ళిపోయేరు. ఆరాత్రి నేను మెళకువగానే వున్నాను. నన్ను పలుకరించాలనీ నవ్వించాలనీ వారు వ్యర్థ ప్రయత్నాలు చేసేరు ఎందుకో అర్థం కానట్టు అమాయకంగా ముఖంపెట్టి ఆఖరికి మంచంమీద నిద్రపోయేరు. అంతవరకూ వారి ముఖాన్ని సరిగా చూడ బుద్ధివెయ్యలేదు నాకు. వారు నిద్రిస్తున్నట్టు తెలుసుకొని ముఖంలోనికి చూచేను. ప్రశాంతంగావుంది వారి మోము. ముఖంలో అమాయకత్వం వుట్టిపడుతోంది. ఇంత అమాయకమైన ముఖం వెనుక ఎంత మోసంవుంది? ఆ దాసీదాన్ని ప్రేమిస్తే దానితో నేవుండకపోయేరా? నన్నెందుకు పెళ్లాడి, నా హృదయానికి ఇంత క్షోభ ఎందుకు కలిగించాలి? అనుకుంటూ అప్రయత్నంగా కంటబడిన టేబిలుపైన వున్న పొర్సిలు మెల్లిగావిప్పిచూచేను. అందులో రెండు నవుకరకం చీరలు రెండు జాకెట్టు గుడ్డలు వున్నాయి నా హృదయం భగ్గున మండిపోయింది. దుఃఖం పొంగివచ్చింది. సందేహంలేదు ఇవిదానికే! ఆగలేక కుర్చీలో పడుకుని వెక్కి వెక్కి ఏడ్చేను. ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు వారు మెల్లిగా చేయిపట్టుకొని మంచంమీదకు తీసుకు వెళుతూంటే బద్ధకంగా కళ్ళు తెరచి మంచం మీద పడుకొని మళ్ళీ నిద్రలో మునిగిపోయేను "కుర్చీలో పడుకుంటే మెడ నొప్పి పెడుతూ" అని వారు అంటున్న మాటలు నాకు అస్పష్టంగా వినిపించేయి, ఆ నిద్ర మత్తులో!

తెలవారేక ముందుగా నాకే మెలుకువ వచ్చి చికాకుగా లేచిపోయేను

'అడ్డువచ్చేనను'కు శాంతా! ఒక్క సందేహం" అంది చంద్రావతి.

"అడుగు"

"అప్పుడు మీ ఇద్దరి మధ్య వుండే అనురాగంలో భేదమున్నట్టు నీకేమైనా తోచిందా?'

'లేదు చంద్రా! అదే విచిత్రం. వారికి నాయందు ఎప్పటి అనురాగమే. ఎప్పటి వాత్సల్యమే! ఎప్పటి అమృత హృదయమే. కాని నేనే అదంతా నటనగా భావించి ఎప్పటిలా వుండలేకపోతున్నాను."

'సరే! తర్వాత కానియ్యి."

"ఆ మరునాడు ఆపార్సిలులో ఏముందో వారు చెప్పలేదు నేను అడగనూలేదు. ఉదయమే లేచి ఆ పార్సిలు తీసుకుని వెళ్ళిపోయేరు దానిని లక్ష్మికే ఇచ్చినట్టు తరువాత నేను గ్రహించుకున్నాను. మనసులో వున్న కోపాన్నంతా మాటల్లో వెళ్ళగ్రక్కాలనుకున్నాను. కాని వారి అమాయకమైన ముఖంచూస్తే నాకు మాటలు పెగలవు. ఏమిచేయను చంద్రా! ఇదే నా మనసులోని క్షోభ! మదిలోని ఆరాటం! నాకు ఏమీ లోటులేదు. నాకు ఏది కావాలన్నా తెచ్చి ఇస్తారు నాతో ఆనందంగా వుంటారు. కాని ఈ ఒక్క కారణంవల్లనూ నేనే వారితో ముభావంగా వుంటున్నాను. నా ముభావం వారికి ఎంతో బాధను కలిగిస్తున్నట్టు వారి మాటల్లోనూ, ముఖంలోను స్పష్టంగా తెలుస్తూనే వుంటుంది. కాని నేను ఏం చెయ్యను? వారిలో వుండే ఈ ఒక్క లోపాన్ని నేను సమర్థించుకోపోతున్నాను. సహించుకోలేకపోతున్నాను."

శాంత కళ్లల్లో నీళ్లు తిరిగేయి. గొంతు బొంగురుపోయింది.

"అమ్మగారు! పని అయిపోయిందండి" దూరంగా నుంచుని లక్ష్మి కేక వేసింది.

"సరే వెళ్లిపో" అంది శాంత.

లక్ష్మి వెళ్ళిపోయింది.

అంతా విన్నాక చంద్రావతి "శాంతా! నీ బాధను నేను అర్థం చేసుకోగలుగుతున్నాను. కాని నీవు మీ వారిని అపార్థం చేసుకున్నావేమోనని నాకు భయంగా వుంది. మీ ఇద్దరి మధ్య వుండే అనురాగమునకు, ఆనందమునకు ఏమీ మార్పు రాలేదని నీవు చెప్పినదే అందుకు నిదర్శనం. కాని నేను వచ్చిన ఈ కొద్దిసేపటిలోనే మీ వారి చర్య నాకు కొంచెం విపరీతంగానే తోచింది. అయినా నీవేమీ బాధపడకు దీనికి ఏదో మార్గము చూద్దాం"

వంట చేసుకోడానికి టైము అయిందని శాంత లేచింది. చంద్రావతికూడ శాంత వెనుకనే వెళ్ళి, తమ చిన్ననాటి సంగతులు కొన్ని జ్ఞాపకం చేస్తూ శాంతను నవ్విస్తూ వుంది. ఇద్దరూ తమ వయసులను మరచిపోయి చిన్నపిల్లలవలె నవ్వుతూ కేరింతలు కొడుతూ వున్నారు. కొంచెం సేపటికి చీకటి పడింది. శాంత లైటు వేసి తన పనిని సాగిస్తూ వుంది.

"అమ్మగారూ!" బైటనుంచి కేక వినిపించింది.

"ఎవరు?"

"నేనండి రాముడిని"

"ఏంరా! ఏమిటి విశేషం"

"లక్ష్మి తల్లి సుబ్బాలుకు చాలా ప్రమాదంగా వుందటండి. అందుకని అయ్యగారు డాక్టరును తీసుకునివెళ్ళేరట. డాక్టరు ఏవో మందులు వ్రాసియిచ్చి ఈరాత్రి జాగ్రత్తగా ఆ మందులు వాడమని, తెల్లవారినతరువాత వచ్చి చూస్తాననీ వెళ్లిపోయారట. అయ్యగారు మందులు కొనుక్కునివెళుతున్నారు. వాటిని

L E

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact

MADAN MANJARI PHARMACY

JAMNAGAR (SAURASHTRA)

బొంబాయి ఏజెంటు:

Honesty. Tea Depot, opp. Plaza cinema Dadar. Bombay.

తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయుటయేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు అపన్నం చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమకు ఉద్రేగించబడుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, కొద్దిజ్వరమ్ము, నరముల బలహీనతతో యీ వ్యాధి బాధయూవును పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు ఎండుట, మంటలు, కాళ్ళలో నరముల లాగుకొనుట, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మున్నొన్ని సంభవింపవచ్చును

"వీనస్ చారమ్" మూత్రము వాడి, అనేక వేలమంది తమబాధల నుండి నివారణపొంది మృత్యుకరాళము నుండి రక్షింపబడిరి, "వీనస్ చారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన ఆయుర్వేద విధానప్రకారం అమూల్య ఓషధులు, శాకమూలములు, స్వాభావిక క్షీరముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... మాటిమాటికి మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు బాధాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు వగానికైగా స్వస్థత చేకూరునట్లునిపించును. "వీనస్ చారమ్" కొద్ది వ్యయముతో, సులభముగా, త్వరగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు ఆదరించటంకే ఎక్కువరకాల ఆహారపదార్థములు తినవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును


ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము


లభించు స్థలము:

VenusResearch Laboratory (A. P. W)

P. O Box No. 587, Calcutta.


ప్రత్యేక త్రిగుణచర్యతో
గూడియున్న మెక్లీన్స్
పెరాక్సయిడ్ టూత్ పేస్టు
1
చాలా బాగుగా
* శుభ్రపరచును!
ప్రత్యేకంగా మెక్లీన్స్‌లోనున్న 'సైపాయిడ్' సాల్వెంట్ మీ వళ్ల మీద యేర్పడు చుండే – మురికిని క్రిములను గలిగియుండే పాచి పొరను నిర్మూలించును. ఈ పొరను కరిగించుటవల్ల మెక్లీన్స్ మీపళ్లను బాగుగా శుభ్రపరచును.
2
చాలా బాగుగా
* తెలుపుజేయును!
మెక్లీన్స్‌లోనున్న ప్రసిద్ధమైన "పెరాక్సయిడ్" మీ పళ్లకు గల వికృతమైన దాగులను, గారపట్టిన రంగును తొలగించును – అందువల్ల వాటిని మెరిసేటట్లు తెల్లగా జేయును.
మెక్లీన్స్
3
*
బాగుగా కాపాడును!
కలిగించే క్రిములను నిర్మూలించును.
బాగుగా పరిశుభ్రపరచును + బాగుగా తెలుపుజేయును + బాగుగా కాపాడును.
ఈ మూడు గుణములు సుప్రసిద్ధమైన టూతిక మీకు త్రిగుణ చర్యను గలిగించును, ఇవి మెక్లీన్స్‌లో మాత్రమే ఉన్నాయి!
అతి శుభ్రమైన, అతి తెల్లని, అత్యారోగ్యవంతమైన పళ్లకోసం.. నేడే మెక్లీన్స్ కొనండి!
MTY-49

అసలు రహస్యం



చిత్రం : రామచంద్రశెట్టి, ఆద్రా (ప. బెంగాల్)

ఎలా వాడాలో లక్ష్మికి తెలియదనీ, ఈ రాత్రి అక్కడేవుండి అయ్యాగారు స్వయంగా మందులు ఇస్తాననీ చెప్పేరండి. అందువల్ల ఆయన రావడానికి వీలులేదని మీతో చెప్పమని నాకు త్రోవలో చెప్పేరండి"

ఆ మాటలువిని చంద్రావతి నిశ్చేష్టిత అయినది. కాంతముఖం కోపంతోను, అనుమానంతోను ఎరుపెక్కి పోయినది. రాముడు వెళ్లిపోయేడు. అంతలోనే కాంతిముఖంలోని భావనలు మారిపోయేయి. చంద్రావతి భుజంమీద తలఆన్చి భోగన విడవడం మొదలుపెట్టింది. కాంతను పూరుకోమని బుజ్జగిస్తూ నెమ్మదిగా కుర్చీలో కూర్చోబెట్టింది చంద్రావతి.

"ఈ విపరీతం ఎక్కడైనా చూచేవా చంద్రా?" దాసీ దాని తల్లికి జబ్బుగేస్తే ఏ ఇంటి యజమానియైనా ఏసహాయమైనా చేస్తారుగాని ఇలా వాళ్ళ ఇంటికెళ్లి తెల వాళ్ల దానికి వుపచారాలు చేస్తూవుంటారా? మనిషి ఎంత తెగించిపోయేక?" అంది కాంత.

"విపరీతంగా వున్నమాట నిజమే"

"అసలు ఈజబ్బు అబద్ధమేమో కూడాను. అది ఆలస్యంగా రావడం, కారణమడిగితే తల్లికి జబ్బుగావుంది. అనడమూ దానికి వీరు కల్పించుకుని, నేను వెళ్లి చూస్తాను నీవు త్వరగా వచ్చేయమనడమూ, ఇప్పుడు ఇలా కబురు చేయడమూ చూస్తే ఇది ఒక నాటకంలాతోస్తూవుంది. చంద్రా! ఆఖరికి నాకు ఆ విధి ఎలా లిఖించేడో తెలీదు" అంది కాంత కన్నీళ్ళు కారుస్తూ.

కొంతసేపు ఎవ్వరు మాట్లాడలేదు. బైట గాలి గుయ్యిన వీస్తూవుంది. మేఘాలు పట్టినట్లుగా వుంది. మధ్య మధ్య 'ఢం ఢం' అని వురుములు వినిపిస్తున్నాయి. గట్టిగా వీచే గాలికి బేరంవేసిన వీధితలుపులు ఢళ్లున తెరుచుకున్నాయి. చిన్న జడివాన పడుతున్నట్లు గలగల శబ్దం అయింది. ఆరోజు అమావాస్యకావడంవల్ల చిక్కని చీకటు గాఢంగానలువైపుల కమ్ముకున్నాయి. తళుక్కున మెరిసిన మెరుపులు ఆ చీకటిలో మరింత అందంగా కనిపిస్తున్నాయి. బైట ఎంత అంధకారంగా వుందో కాంత మనసులోకూడా అంత అంధకారంగావుంది. ఆ చీకటి హృదయంలో తళుక్కున మెరుపులా ఒక ఆలోచన తోచింది.

"చంద్రా! ఇప్పుడు మనం వెళ్ళి అక్కడ ఏమి జరుగుతుందో చూడాలి" అంది కాంత.

చంద్రావతి ఆశ్చర్యంగా ఆమెవైపు చూచింది. ఈచీకటిలో, ఈదురుగాలిలో చిన్నవానలో ఎలా వెళ్లడం? అనే ఆలోచన కలిగింది చంద్రావతికి.

"భయపడకు చంద్రా! ఇక్కడనుంచి రెండువీధులు దాటి, పార్కు అవతల కనిపించే పూరిపాకలవద్దకు వెళితే ఎవరిని అడిగినా వాళ్లిల్లు చూపిస్తారు. పద! ఆలస్యం వద్దు. మీమరది కనీసం వెళ్లేడుగా. ఇంతలో రాడు. ఏమంటావ్" తొందర చేసింది కాంత.

"పద! పద! అదీ ఒకందుకు మంచిదే."

వీధితలుపులు తాళంవేసి, బైటపడి రెండు వీధులు దాటేరు ఇద్దరూను. పార్కుదగ్గర ఎవరూ లేరు. చినుకులుపడడం మూలాన్ని కాబోలు వెళ్లిపోయివుంటారు. పార్కులో ఎలుగువైపులా చంద్రబింబాల్లా గుండ్రని ఎలక్ట్రిక్ దీపాలు వెలుగుతున్నాయి. 'కీ'అని కీచురాళ్లు గానం చేస్తున్నాయి, అప్రక్క నున్న గుడిసెవైపునుంచి ఏదో దుక్క అరుస్తూంది.

ఇద్దరూ పార్కు దాటి అవతలకు పోయారు. ఎవరినో అడిగి లక్ష్మియిల్లు తెలుసుకుని అక్కడకు వెళ్లేరు.

అది ఒక పూరిపాక. పరిసరాలు శుభ్రం చేయబడినట్లున్నాయి. వెంటనుప్పులుగాని, కుళ్లుకంపులుగాని వారికి కనబడలేదు. చప్పుడు చేయకుండా వెళ్లి ఆ పాకకవున్న ఒక్క కిటికీలోనుంచి చూడసాగేరు.

లోపల చిన్నదీపం వెలుగుతోంది. ఒక పక్కమంచంలో లక్ష్మి తల్లి సుబ్బులు పడుకునివుంది. లక్ష్మి ఆమె కాళ్ళదగ్గర కూచుని కాళ్లు పిసుకుతూంది. సత్యవతి ఏదోమందు గ్లాసులో పోస్తున్నాడు. ఒకవూరకుక్క ఆమె మంచానికి దగ్గరగా పడుకుని కండ్లు మూసుకుంది. రోగి సుబ్బులు జాలిగా మూలుగుతోంది.

కాంత, చంద్రావతుల ముఖాల్లో ఎలాంటి భావనలు వున్నాయో ఆ చీకటిలో వారికి తెలియడంలేదు.

"నేను పొరబడ్డానేమో"అనుకుంది కాంత!

"ఎంత హృదయవిదారకమైన దృశ్యం!" అనుకుంది చంద్రావతి.

"సుబ్బులూ! మందుపోస్తాను నోరు తెరు" లోపలినుంచి సత్యవతి కంఠం వినిపించింది.

"చినబాబు! ఎందుకు మీకీ శ్రమ? ఈ లోకంలో నా ఋణం తీరిపోయింది... ఇక లక్ష్మి బాధ్యత మీదే! ఇన్నాళ్లు నేనే కన్నతల్లినని లక్ష్మికూడా నమ్మింది. నేను ఇన్నాళ్లు ఆ రహస్యాన్ని భరించేను కాని చినబాబూ! ఈ ఆఖరి ఘడియల్లో నైనా అసలు రహస్యం లక్ష్మికి చెప్పి, తేలికపడిన మనసుతో నేను వెళ్ళిపోతాను."

దగ్గువచ్చింది కాబోలు దగ్గలేక దగ్గి గట్టిగా మూలిగింది.

ఈ మాటలు వింటున్న కాంత కాళ్ళు గజగజ వణికేయి. గుండెలు ఎందుకో వేగంగా కొట్టుకున్నాయి.

"రహస్యం అంటుంది ఏమిటి?"

నెమ్మదిగా గొణిగింది చంద్రావతి. ఎవరికీ వినిపించని ఆమాట గదిలో వున్న ఆ కుక్క ఎలా పసికట్టిందో "భోయ్' మంటూ బైటకి దూకి మొరుగుతూ, కాంత చంద్రావతి వున్న

★ అసలు రహస్యం ★

క్రుళ్ళే పరుగెత్తుకు రాసాగింది. వచ్చివేసింది కూడాను.

అనుకోని ఈ సంఘటనకు ఆ ఇద్దరూ కూలిపోయేరు. అసలే చీకటి, వచ్చింది క్రొత్త ప్రకాశం, వున్న చోటు రహస్యం. కుక్క కరవడానికి మీదకు వురుకుతోంది. కాంత భయంతో కెవ్వుమని "ఏమండీ! కుక్క కరుస్తోంది" అని గట్టిగా కేకవేసి, మీదకు వురుకుతున్న కుక్కనుంచి దూరంగా పారిపోడానికి ప్రయత్నిస్తోంది. చంద్రావతి చేతికందిన రాయితీసుకుని కుక్క మీదకు ఆ కటిక చీకటిలో విసురుతోంది.

కేక విన్న సత్యదేవ్ గొంతు ఆనవాలు పట్టి ఒక్క వుదుటున లేచి – "కాంతా!" అంటూ బైటికి పరుగెత్తేడు. అతని వెనకనే లక్ష్మి పరుగెత్తింది... లక్ష్మి పిలుపు విని కుక్క ఆగిపోయి, వూరికే మొరుగుతోంది. సత్యదేవ్ కాంత దగ్గరగా వెళ్ళి ఆమె చేతిని తన చేతిలోనికి తీసుకుంటూ "ఏమిటి కాంతా! ఈ కటిక చీకటిలో ఇక్కడకు ఎలా రాగలిగేవు? ఎందుకు వచ్చేవు?" అన్నాడు. భయంతోను, అవమానంతోను వణికిపోతున్న కాంతకు మాట బైటికి పెగలలేదు.

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనవు తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరా మార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) ? A.P

గ్రైపెండ్

బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును

అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి

ఎల్‌క్రైవ్ పెరీరా ప్రైవేట్ లి.

మద్రాసు-7

57-70

ఏమి సమాధానం చెప్పాలా అనే సమస్యకంటె, గుండెను [illegible] పరచుకోవడమే పెద్ద సమస్య అయింది.

చంద్రావతి కల్పించుకుని "సుబ్బులుకు ప్రమాదంగా వుందనీ, మీరు ఇక్కడే వుంటారనీ కబురు విన్నప్పటినుంచీ, సుబ్బులుకు ఎంతో ప్రమాదంగా లేకపోతే మీరు వుండరనీ ఆమెకు ఎలా వుందో తనకూడా చూసి తీరాలనీ పట్టుబట్టి నన్ను బలవంతాన తీసుకు వచ్చిందండీ" అంది.

ఆమె సమయస్ఫూర్తికి కాంత 'హమ్మయ్య' అనుకుంది.

"బలే దానివే" అన్నాడు సత్యదేవ్.

"సరేగా! లోపలకు" అంటూ ఆ నలుగురూ లోనికి దారితీసేరు. అప్పటికే ఆయాసం ఎక్కువైపోయింది సుబ్బులుకు. పాలిపోయిన ఆమె ముఖంలో ఆఖరి ఘడియలు సమీపిస్తున్న సూచనలు కనిపించసాగేయి. నలుగురూ ఆమె మంచాన్ని సమీపించేరు. "సుబ్బులూ! నిన్ను చూడడానికి మా కాంత వచ్చింది చూడు" అన్నాడు సత్యదేవ్.

"ఎవరూ?"

"మా కాంత సుబ్బులూ! ఇటు చూడు"

ఆ బక్కచిక్కిన శరీరం ఒకసారి మూలిగింది. మూతలు పడుతున్న ఆమె కండ్లు మెల్లిగా బరువుగా తెరుచుకున్నాయి. పుల్లలాంటి ఆమె సన్నని చేతులు బలవంతంగా పైకిలేచి నమస్కరిస్తున్నట్లు దగ్గరకు చేరేయి. ఆమె హీనస్వరంతో 'కాంతమ్మగారా? ఆ లక్ష్మిదేవి నా ఇంటికి వచ్చిందా? నే నెంత అదృష్టవంతురాలను?' ఆమె ముఖంలో ఏదో జీవకళ ఆవహించింది. ఆమె హృదయం ఆనందంతో పరవళ్లు తొక్కుతున్నట్లు సూచనలు ముఖంలో అస్పష్టంగా కనిపించి అంతలోనే అదృశ్యమై పోయేయి. ఆయాసం హెచ్చింది.

"చినబాబూ! అమ్మగారుకూడ సమయానికి వచ్చేరు, నా అంత్య సమయంలో ఈ రహస్యం ఎంతో బరువుగా నా గుండెలమీద కూర్చుంది. అమ్మగారికి ఆ రహస్యం చెప్పివేయండి" వెక్కిళ్ళు వచ్చి మాటలు ఆగిపోయేయి. సత్యదేవ్ ప్రక్కనే ఉన్న నీళ్లను గరిటెతో ఆమె నోటిలో పోయమని లక్ష్మికి సంజ్ఞ చేసేడు. లక్ష్మి రెండు గరిటెలు పోసింది.

"అలాగే చెబుతాను సుబ్బులూ! ఇక లక్ష్మి బాధ్యత నాది".

సత్యదేవ్ మాటలు ఆమె వీనులకు సోకేయో లేదో తెలియదు. లక్ష్మి పోసిన నీళ్లు ప్రక్కలనుంచి జారిపోయేయి. సుబ్బులు కళ్ళు శాశ్వతంగా మూసుకుపోయేయి. వాడమూచిన చేతిని క్రిందికి దించుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు సత్యదేవ్. లక్ష్మి బావురుమంది. అప్పటికే కాంత చంద్రావతులకు ఆ దృశ్యం చూచినప్పటినుంచి కన్నీరు కారుతూనే వున్నాయి. ఏడుస్తున్న లక్ష్మిని చెయిపట్టుకు లేవదీసింది చంద్రావతి. లక్ష్మి ఏడుపువిని ప్రక్కగుడిసెలనుంచి ఇరుగు పొరుగులు వచ్చేరు. శవదహనానికి ఏర్పాటులు చేసేడు సత్యదేవ్. తరువాత లక్ష్మిని బలవంతంగా కాంతచంద్రావతులు రెండుచేతులూ పట్టుకొని బండి ఎక్కించి ఇంటికి తీసుకువచ్చేరు.

"ఇందులో ఏదో రహస్యముంది. నీవు అనవసరంగా మీ వారిపై కోపగించుకోక నెమ్మదిమీద ఆ రహస్యమేదో తెలుసుకో. తరువాత నీకు ఇష్టమైతే నాకు వ్రాయి. లేకపోతే మనం మనం కలుసుకున్నప్పుడు చెబుదువుగాని. అనవసరంగా బెంగపెట్టుకోవద్దు.

"మీ వారికి నీవంటే ఎంతో ప్రేమ అని నేను తెలుసుకున్నాను" అని చెప్పి ఆ మరునాడు చంద్రావతి వెళ్ళిపోయింది.

* * *

ఆ మధ్యాహ్నం.

"కాంతా! లక్ష్మి భోజనం అయిందా?"

"లేదండి. పెట్టిన అన్నం పెట్టినట్లేవుంది."

"ఏడుస్తూ వుందా?"

"ఔను"

"కొంచెం తినేటట్లు చూడు కాంతా"

"క్షమించండి. అంత సాహసం నాకు లేదు."

"నీకంత కోపం ఎందుకు కాంతా?"

"................"

"లక్ష్మి ఎవరనుకుంటున్నావు?"

"నా పాలిట శని అనుకుంటున్నాను"

"పొరబాటు కాంతా! లక్ష్మి నా చెల్లెలు. నా తండ్రే ఆమె తండ్రి. నా రక్తం ఆమె రక్తం ఒక్కటే. అందుకే నాకు ఆమెపై అంత ఆప్యాయత! ఆమె సుఖంకోరకు నా తహతహ!" మాట బొంగురుపోయి సత్యదేవ్ కళ్లనుంచి నీరు కారజొచ్చింది.

తనభర్త తన ఎదురుగానే ఇలా చిన్నపిల్లవానివలె కన్నీరు కార్చడం చూచి కాంత హృదయం ద్రవించుకుపోయింది. 'ఆమె నా సోదరి.' అని అతడు చెప్పిన వెంటనే తన నడవడికకు ఆమెలో పశ్చాత్తాపము ప్రజ్వరిల్లింది. అతని ప్రక్కన కూర్చుని తనపవిట చెంగుతో కన్నీళ్ళు వత్తుతూ "క్షమించండి నేను పొరబాటుగా భావించేను."

"అది నీ పొరబాటు కాదు కాంతా! నాది! నా కుటుంబ గౌరవానికి సంబంధించిన ఒక రహస్యాన్ని నీకు తెలియకుండా చెయ్యాలని ప్రయత్నించి నీ అపోహలకు,

అనుమానాలకు గురిఅయ్యేను. కాని నీవద్ద దాచి ప్రయోజనంలేదు. ఆ రహస్యాన్ని ఇప్పుడు నీకు చెబుతాను" అంటూ లేచి సత్యశీల్ బీరువా తాళంతీసి, ఏదో మూల సన్నని బటను నొక్కగానే అడుగుభాగాన ఒక రహస్యపుఅర తెరుచుకుంది. అందులో నుంచి ఒక కవరును బైటకితీసేడు.

"శాంతా! ఇది మా నాన్నగారు తన అంత్యసమయంలో నాకిచ్చి, తన దిన కార్యముఅయిన తర్వాతనే దానిని చదవ మని ఆదేశించేరు. అందులో వున్న రహస్యాన్ని సాధ్యమైనంత గోప్యంగా వుంచుతానని మాట తీసుకున్నారు. కాని ఇప్పుడు అది అసాధ్యమని తోచడంవల్ల నీకు ఇస్తున్నాను. ఇది నా తండ్రిగారి గౌరవమునకు సంబంధించినది. నా తండ్రి గౌరవమే నా గౌరవము. నా గౌరవమే నీ గౌరవము. ఈ రహస్యాన్ని నీమనసులో దాచుకో"అంటూ ఆ కవరును ఆమెచేతిలోపెట్టి, మంచంపై పడుకున్నాడు.

శాంత వుత్తరముతీసుకుని మెల్లగా చదువ సాగింది.

"బాబూ!

నా కోరిక ప్రకారము నీవు ఈ వుత్తరాన్ని నా దినకార్యము అయినతరువాతనే చదువుతుంటావని నమ్ముతున్నాను. నేను నా జీవితంలో చేసిన ఒక పాపకార్యాన్ని నా పుత్రుడవైన నీతో చెప్పడము తప్పుకాదు. అయినా బ్రతికివుండగానే నీతో చెప్పి మరల నీకు నాముఖం చూపించలేక నా మరణానంతరము మాత్రమే నీకు తెలిసేలాగ నీకు ఈ వుత్తరము వ్రాస్తున్నాను, ఇందులోని సంగతులు సాధ్యమైనంత గోప్యంగా వుంచమని నా కోరిక.

ప్రతివ్యక్తి తనజీవితంలో ఏదో ఒక పొరబాటును చేసివుంటాడని నా నమ్మిక. అది తెలిసీ తెలియని చిన్నతనంలోనే కావచ్చు, మంచిని మంచిగాను చెడ్డను చెడ్డగాను తెలుసుకోలేని యౌవనములోనే కావచ్చు, లేక వృద్ధాప్యంలోనే కావచ్చు. నేను నా యౌవనములో చేసిన ఒక పొరబాటును నీకు వ్రాస్తున్నాను.

"నీవు గర్భములో నుండగా పురిటికి మీ అమ్మ తల్లిగారింటికి వెళ్ళింది. పరదాలు తీసిన ఆ చిన్న వయసులోనే మీ అమ్మను విడిచివుండడం నాకెంతో కష్టంగావుండేది. కాని ప్రక్క ఇంటిలో వున్న కాంతం అనే వితంతువుతో నాకు స్నేహం కలసి, నేను మీ అమ్మను కొంతవరకూ మరచిపోగలిగేను. కాంతం నేనూ చిన్నప్పటినుంచీ ఒకరి నొకరం ఎరుగుదుము. ఆమెకు నా కంటె చాలా ముందుగానే వివాహం కావడం మరుసటి సంవత్సరమే వితంతువు కావడంకూడ జరిగిపోయింది. ఆమె కూడ నా పొత్తును కాంక్షిస్తూ వుండడంవల్ల నాపని చాలా తేలిక అయింది. మన దొడ్డిలో వున్న మామిడి చెట్టును ఎక్కి దాని కొమ్మగుండా వాళ్ళ దొడ్డిలోనికి దూకి, మరల తెల్లవారఝామున అదేవిధంగానే తిరిగి రావడంవల్ల మాస్నేహం సంగతి ఇతరులకు ఎవ్వరికీ తెలియని రహస్యమైపోయింది. కొన్ని మాసాల తర్వాత మీ అమ్మకు నీవు జన్మించినట్లు విని నేనెంతో మురిసిపోయేను. కాని నా మురిపెము మూన్నాళ్ళ ముచ్చట అయిపోయింది. నెల తిరుగకుండానే నిన్నూ నన్నూ ఈ లోకంలో విడిచి మీ అమ్మ వెళ్ళిపోయింది.

అప్పటికి నేను యౌవనంలో వున్నప్పటికీ కాంతంతో స్నేహం ఫలితంగా నేను మరల వివాహప్రసక్తి తేలేదు. కాంతం నా విచారాన్ని గమనించి నన్ను మరపించడానికి తన శాయశక్తులా ప్రయత్నించి కృతకృత్యురాలు కాగలిగింది. ఆమె సాంగత్యంలో నేను మీ అమ్మను తాత్కాలికంగా మరువగలిగేను. మా స్నేహానికి ఫలితంగా కాంతం గర్భం ధరించింది. మేము ఇద్దరమూ చాలా భయపడ్డాము. కాని కాంతం మొదటినుంచీ ఎవరికంటా పడడం అలవాటు లేదు గనుక ఆ రహస్యాన్ని దాచగలిగేం. కాంతం ప్రసవసమయం వస్తుండగా మన దాసీ మనిషి సుబ్బులుకు మాత్రం ఈ రహస్యం చెప్పి సహాయం చేయమని ప్రార్థించేను.

ప్రసవ సమయంలో సుబ్బులు ఎంతో సేవచేసింది. కాంత చాలా ప్రయాసపడింది. ప్రాణాపాయం కలుగవచ్చునని ముందుగా సందేహించినా, డాక్టరును గాని, ఆఖరికి మంత్రసానిని గాని తీసుకురావడానికి ఆమె సుతరామూ ఒప్పుకోలేదు. రెండురోజులు మృత్యువుతో ఘర్షణపడి, ఒక ఆడశిశువును ప్రసవించి ఆ రాత్రి కాంతం ఈ లోకాన్ని విడిచింది. ఈ దృశ్యం నా కళ్ళఎదురుగానే జరగడం వల్ల నేనెంతగానో గుబులుతో కుమిలి పోయేను. కాంతం కథ అంతటితో ముగిసి పోయింది.

సుబ్బులుకు ఎవరికీ తెలియకుండా మన ఇంటిలో రెండు రోజులు వుంచి, ఆ రోజునే ఆమె వూరినుంచి వచ్చినట్లు, తనచెల్లెలు ఆడపిల్లను ప్రసవించి చనిపోవడంవల్ల, తాను ఆ శిశువును తీసుకువచ్చి పెంచుకున్నట్లు ఆమెచేత చెప్పించేను. ఆమెకు లక్ష్మి అని పేరు పెట్టేను. ఆమెకు కావలసిన ఖర్చులు నేను రహస్యంగా డబ్బు ఇస్తూనే వుండేవాడిని.

నా రెండు ప్రేమజ్యోతులూ, ఒకటి మీ అమ్మ రెండు ఈ కాంతం, ఇలా ఆరిపోవడంవల్ల నాలో ఎంతో విరక్తి కలిగిపోయింది. అప్పటికి ఏడాది దాటిన నిన్ను మీ తాతగారి ఇంటినుంచి తీసుకువచ్చి, తల్లిని తండ్రిని నేనే అయి నిన్ను పెంచుకున్నాను.

లక్ష్మిని సరిగా గమనిస్తే నా రూపం స్పష్టంగా తెలుస్తుంది. నీది మీ తల్లిరూపు. లక్ష్మి మూడూ మూర్తులా నాలాగే వుంటుంది. లక్ష్మికి ఏ లోటూ రాకుండా కాపాడుతానని మరణశయ్యపై నున్న ఆమె తల్లికి వాగ్దానం ఇచ్చేను.

నీవు నా అసలు భార్యకు కొడుకువు గనుక నా ఆస్తి సమస్తమూ నీకు చెందుతుంది. కాని నాయనా! నా రక్తం పంచుకుపుట్టిన లక్ష్మికి ఏ లోటూ రాకుండా నీవు ఆమెను కాపాడాలని నేను నిన్ను కోరుతున్నాను. లక్ష్మిని సంతోషింపజేస్తే అమరలోకంలోని నా ఆత్మ తృప్తిపడుతుంది. నీ కన్న తండ్రియొక్క ఈ ఆఖరి కోర్కెను తీరుస్తావని నమ్ముతున్నాను."

నెమ్మదిగా చదివి వుత్తరము ముగించేసరికి శాంత కళ్ళలో నీరు తిరిగాయి. సత్యశీల్ వెక్కి వెక్కి ఏడుస్తూ "శాంతా! నీవు మా నాన్నగారిని ఎరుగవు. చూచివుంటే లక్ష్మి ముఖంలో ఆయన పోలికలు స్పష్టంగా కనుపించి వుండేవి. ఆ కారణంవల్లనే ఆమె ముఖంలోనికి చూస్తూ మా నాన్నగారిని చూస్తున్నట్లు నేను తృప్తిపడేవాడిని. కాని నీవు దానిని వక్రోద్దేశంగా అర్థం చేసుకున్నావు. అందువల్లనే ఈ రహస్యం నీకు చెప్పవలసివచ్చింది."

"నన్ను క్షమించండి" అంటూ శాంత సత్యశీల్ గుండెలమీద వాలిపోయింది. ★

అయిదారుగురు కూర్చుని ఉన్న ఇంటిసరండాలో కొంచెం నిశ్శబ్దం తర్వాత ఒకతను ఇలా అన్నాడు.

"అన్నట్లు మీరా వేలువిడిచిన అల్లుడికి బదిలీ అయిందిటగా ఈ చుట్టుపట్లనించి"

అందుకు అందులో ఒక పెద్ద మనిషి చేటంత మొహం చేసుకుని...

"వారం రోజులుగా నా కుడి కన్నూ మా ఆవిడ ఎడంకన్నూ ఎందుకు అదురుతున్నయ్యో ఇప్పుడు తెలిసింది. అందుకే; ఇదిగో ఏమేవ్ కోళ్ళంతా ఇవాళ ఇక్కడే భోజనం" అని ఊరుకున్నాడు.

హరివంశము

హరిత శివశర్మ

బృందావనవిహార పర్వం: 1

బ్రహ్మ విష్ణు మహేశానాం
హరివంశం జగుర్వపుః।
శబ్దబ్రహ్మ మయంవిద్ధి
హరివంశం సనాతనం॥

అచింత్యాయ సుచింత్యాయ
తస్మై చింత్యాత్మనేనమః।
హరాయ హరిరూపాయ
బ్రహ్మణే బ్రహ్మదాయినే॥

వ్రజస్థానాన్ని వదలి బృందావనములకు గోపకులు వచ్చారేగాని ఇక్కడ వారికిగాని, వారి మందలకుగాని సుఖం యెక్కడా కన్పించడం లేదు. వచ్చిన తరువాత కొన్నినాళ్లు చెట్లు కొట్టడము, ఇళ్ళు కట్టుకొనడము, దొడ్లు వేసుకొనడము, వ్రతిస్థానములను ఏర్పాటు చేసుకొనడము మొదలైన పనులతో సరిపోయినా, పశువులకు ఇక్కడ ఆరోగ్యం ఎంతమాత్రం సరిపోతున్నట్లు లేదు. రామకృష్ణుల పోషణంలో పశుపరిపాలనం జరుగుతున్నప్పటికీ, పశువులు ఆ పరిపాలనంలో పరమోత్సుక వృత్తితో వున్నప్పటికి అంతలో నిర్భరములు, విస్మయావహములు అయిన అపసర్గాలు ఉద్భవించి, పశువులను కనిపెంచుతూ వచ్చాయి. వ్రజస్థానంలో వున్నవాళ్ళం వుండక, ఇక్కడకు ఎందుకు వచ్చామా అనుకున్నారు ప్రజలంతా. ఒక్క రోగంతో అయితే ఏదో మందు వేయవచ్చు. వెయ్యిరోగాలు వచ్చిపడ్డాయి ఇప్పుడు పశువులకు. కొన్ని నాడితో బాధపడుతున్నాయి. ఇదో విచిత్రమైన వ్యాధి. పశువులకు ఈ జబ్బు తగలగానే ముందు గుండెలు ఉబ్బుతాయి. ఆ తర్వాత బ్రహ్మవచ్చినా వాటిని బ్రతికించలేడు. ఇదిగాక ప్రపన్న, కప్పవాపురు, కడుపుబ్బ, అదగాత్రిక్క, కొమ్ముగొరుజు, తోక కొరుకుడు, నోటిగాలి, మొదలయిన అనేకమైన వ్యాధులు వున్నాయి. ఈ అన్నీ ఇప్పుడు పశువులకు సోకాయి. ఇందులో ఒక్కొక్కటి ఒక్క పెద్దరోగము. చిరుకప్పలు కాటువేస్తే, పశువులకు విరోచనాలు పట్టుకుంటాయి. ఆ రోగాన్ని కప్పవాపురు అంటారు. పశువులకు గిట్టలు పగిలి పురుగులు పడితేనప్పుడు ప్రపన్నవ్యాధి వస్తుంది. మలమూత్రాలు బిగించి కడుపుబ్బి కొన్ని పశువులకు కడుపూద కలుగుతుంది. అదగాత్రిక్కలో పశువులు తలతిరిగి నేలమీదపడి మూర్ఛ వచ్చినట్లు కొట్టుకుంటాయి. ఇన్ని రోగాలు ఒక్కసారిగ వచ్చి బృందావనం మీద పడేసరికి గోపవృద్ధులు కొరుబారై పోయినారు. పశువులు మేత మేయడంలేదు. మేసినవి బ్రతకడం లేదు. ఊరికే వణుకుతాయి. రోమకోటి నిలబడగా, మేనులు తూలగా, కన్నులందు ఎడ తెగకుండా నీరు కారుతూ వుండగా, నోటివెంట చొంగ కారుస్తూ, అధికము కృశించి, ఎముకలు మాత్రం మిగిలినవై మిక్కిలిగా గాసిచెందుతున్నాయి

ఇది అంతా చూచి ప్రేతలు పూరుకోలేదు. నిరుత్సాహం కొంచలేదు. వచ్చినవాళ్ళం ఎట్లాగూ వచ్చాము; ఈ బృందావనం అంతు మనమో, మన అంతు ఈ బృందావనమో తేల్చుకోవాలన్న ఉత్సాహం వారిలో దీక్ష వహించింది. వయోవృద్ధులయిన గోపాలురు మంత్రాలచేత, ఔషధాలచేత, అగ్నికర్మలచేత, పశువులకు కలిగిన ఆ మయబాధను నివారించుకోడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఫలితం కనిపించలేదు. పైగా వ్యాధులు ముదిరిపోయినాయి. బృందావనంలో యమునాతీరస్థ కానన దేశాలలో సంచరించే సర్వప్రాణులలోను ఈ వ్యాధులు వ్యాపించాయి. మృగపక్షి సర్పాదులలోకి ప్రాకాయి. చివరికి జంతువులకు కూడా సోకాయి. ఈ వ్యాధులచేత, ఇంకా అనేకరకాలయిన వ్యాధులచేత అక్కడి సర్వ జంతులోకం మృతము, మృతకల్పము అయిపోయింది ఇట్లు తొడగిన ఈ ఉపద్రవం అక్కడితో ఆగలేదు గోపబాలురలో కూడా ప్రవేశించింది. జ్వరవేగంచేత కొందరు తూలిపోయినారు. వరాలు బలహీనాలై, కొందరు చనిపోయారు. రోమకూపాలు అవిసి, చీము నెత్తురులు కారి. అవయవములు చీములు కట్టి, దంతాలు శీర్ణాలై, పదలాలంటే యముకలు విరిగి కంఠాలలో, జిహ్వల మీద, అధరముల మీద. ముక్కులలో, చేతుల పెనబొక్కలు లేచి, ఒక్కడుగూడా త్రొవ తడిలేక, తల తిరగక, ఆర్తులై అలమటించిపోయినారు. గోపమందిరాలన్నీ తాపదుర్గంధకంపులై పోయినాయి. యమునదరి విపినాలలో పరగో మృగ నివహాలయొక్క కరుణములైన రోగవేగ కలితాక్రోశాలచేత దిగంతరాలు పిక్కటిల్లి పోయినాయి.

యశోదకు జబ్బుచేసింది. నందుడు రోగార్తుడై పోయినాడు. రోహిణిగూడా తదవస్థను పొందింది. జననీజనకులు, సకల బంధువులు ఇట్లా అధిక క్లేశంచేత తూలుతూ వుండటం చూచి బాలకృష్ణుడు మనస్సు మనస్సులో లేనివాడై పోయినాడు. చిన్నవాడైనా, పెద్దవాడిలాగా బలరామునితో ఆలోచన చేశాడు: "రామా! మనవాళ్లు ఇక్కడికి వచ్చారు. కాని సుఖంలేదు. ఇప్పుడు మనం విడిసిన ఈ ప్రదేశం నివాసయోగ్యం కాదుకదా. ఏమి చేద్దాము?' అన్నాడు. రామునికూడా ఇక్కడినుంచి కదలడమే మంచిదన్న ఆలోచన కలిగింది. ఒక్కనాడు ఆ యిద్దరు కతిపయగోగణాలను తోలుకొని, అక్కడికి క్రోశమాత్రమైన దూరంలో పర్వతం అంతరంగాకల ప్రదేశంవుంటే, అక్కడికి వెళ్ళారు. అక్కడ నిలిచారు. కృష్ణుని మతం ఏమిటో తక్కిన గోపప్రభువులకుగూడా అర్థమైంది. వాళ్లుగూడా తమతమ గోగణాలతో కొండదరికి చేరుకున్నారు. క్రమంగా ప్రేపలెల్ల ప్రేపలై అక్కడకు వచ్చింది. రోగాలు శాంతించాయి. కాని నందుడుమాత్రం కటిసఇంట్లోంచి కదలలేడు వారికి రోగాలుగూడా తగ్గలేదు. అధిక రోగవ్యాప్తిచేతనులై బాధపడుతున్నారు. ఇది చూచి కృష్ణుడు తల్లడిల్లిపోయినాడు. పుల్లబడిపోయినాడు. సంభ్రమించిపోయినాడు. "నేను-అన్నా బలిష్ఠులమే. కాని ఏమి లాభం? ఈ ఉపద్రవానికి ప్రతీకారం దొరక్క అసమర్థులమై పోయినాము' అనుకున్నాడు.

నిజంగా రామకృష్ణులు అసమర్థులే అయిపోయినారు. నందుని దగ్గరకువచ్చి, "తండ్రీ! ఆ కొండదగ్గర బాగుంది కదలరాదా" అని కృష్ణుడు అంటే. "తండ్రీ! నీవు ఇంత అసమర్థుడవా?" అని ఆ తండ్రి అంటాడు. "బృందావనం కావాలని వచ్చావుగదా. నాయిల్లు ఇక్కడ నిప్పలేదా?"అంటాడు. ఈ మాటలు యశోదకు అర్థం కావడంలేదు. ఆమె యిది యేమో సంధిమాటలనుకుంటున్నది. కృష్ణుణ్ణి చూచి, బలరాముణ్ణిచూచి, 'తండ్రులు! ఇది యేమి కష్టం వచ్చిపడింది" అంటుంది. గోలపెడుతుంది. రోహిణి ఆమెను అనున

ముస్తుంది. కృష్ణుణ్ణి పిలిచి "కృష్ణా! అల్లా ఆ నందయ్య దగ్గర కూర్చో! నీవు కూర్చుంటే ఆయనకు ఏ బాధా వుండదు" అంటుంది

కాలం ఇట్లా గడుస్తోంది. నందగోపుడు ఎవరు చెప్పిన మాట వినడంలేదు అందువల్ల యశోద వినడంలేదు. రోహిణి సరేసరి. ఈ రోగం వస్తే ఏమి చేస్తుంది అంటూ, ఇంట్లో పనులన్నీ చేస్తుంది. కృష్ణుణ్ణి దగ్గరకు పిలిచి కథలు చెప్పనా-అంటుంది. అంత రోగంలోను అందరూ నవ్వుతారు. ఈ స్థితిలో ఒక్క రోజున విదేహం నుంచి ఒక్క గోపవృద్ధుడు వచ్చాడు. ఆయన మిథిలా వాసి. యశోద తమ్ముడు, కుంభుడు, మిథిలలో శీలారాధిపతియై వుంటున్నాడు. అక్కడనుండి ఎవరో వృద్ధుడు వచ్చాడని తెలియగానే ఆమె లేచి మంచంలో కూర్చుంది. ఆ వృద్ధుణ్ణి తమ యింటికి పిలిపించింది తన తమ్ముణ్ణిగూర్చి ప్రశ్నించింది. 'పిల్లవాడు కలిగిన తర్వాత పుట్టినింటికికూడా పోలేకపోయినాను" అని కళ్ళ నీళ్ళు పెట్టుకుంది. ఆ వృద్ధుడు ఆమెను అనునయించాడు. నందగోపుణ్ణి పలకరించాడు "ఈ రోగాలు ఏమి చేస్తాయి. నేను ఒక మంచి ఉపాయం చెబుతాను. అట్లా చేయండి. అన్నీ తగ్గుతాయి దుఃఖ పడకండి" అన్నాడు.

"అయ్యా! మాకు దుఃఖం ఏమిటి? మా తండ్రి ఇంట్లో వుండగాను" అన్నాడు నందుడు

ఔనయ్యా! ఏడి ఆ తండ్రి! దిశదిశాల ఆ పిల్లవాని పేరు మ్రోగిపోతోంది. కన్పించడేలేదే" అన్నాడు వృద్ధుడు.

అంతలో రామకృష్ణులు మందలోంచి వచ్చారు. "అదుగో! అనుకుంటూ వుండగానే వచ్చాడు. నూరేళ్ళ ఆయుస్సు" అంది రోహిణి.

ఆ వృద్ధుడు రామకృష్ణులను చూచాడు. వారి అందాలు చూచి కరిగిపోయాడు.

"తండ్రీ! ఈయన ఈ ఉపద్రవోపశాంతికి ఉపాయం చెబుతామంటున్నారు. వింటావా" అన్నాడు నందుడు.

"దానికేం! చెప్పండి అయ్యా" అన్నారు రామకృష్ణులు.

ఇంతలో గోపముఖ్యులుకూడా కొందరు అక్కడికి వచ్చారు. వారు కూడా ఆ ఉపాయం ఏమిటి? చెప్పండని ఆ వృద్ధుణ్ణి బలవంతపెట్టారు.

"చెప్పేందుకు ఏమివుంది. మనం అందరం పశుసమాశ్రయం వల్ల బ్రతుకుతున్నాము! లేదా! అసలు ఈ పశు సంఘానికి ప్రభువు ఎవరు? కృపకేతనుడైన ప్రభువు శివుడు. ప్రభువు. ఆ ప్రభువు విషకంఠుడు ఈశ్వరుడు. కాబట్టి ఆ మహేశ్వరుణ్ణి అర్చిస్తే శాంతి అవుతుంది. వేదపారగులయిన బ్రాహ్మణప్రవరులను పిలిపించి శాస్త్ర శ్రుతియుక్తి కల్పితమార్గంతో ఈ అనుష్ఠానాన్ని దేవమందిరంలో ప్రారంభం చేయించండి. ఈ ఉపద్రవం తొలగిపోతుంది."

వైదేహ వృద్ధుని మాటలు వ్రేపల్లె వృద్ధులకు నచ్చాయి. ఆ మాటల్లో వారికి తద్దయు విశ్వాసం కుదిరింది. వెంటనే అందుకు వాళ్ళు ప్రయత్నాలు ప్రారంభం చేశారు. అందుకు కావలసిన వస్తుకోటిని సమకూర్చారు. శివభక్తి, తదీయ తంత్రజ్ఞానము, తదాచార్యధుర్యత గల ఆర్యద్విజోత్తములను ప్రార్థించి తీసుకువచ్చారు. క్రతునిర్వహణంలో నియమించారు. ఆ బ్రాహ్మణులు విహితోపవాస నియమ సమాహితులై, అక్కడికి సమీపంలోవున్న సద్విస్థానంలో, ఋత్విగాచార్యతతిని వరించి, కుంభమండలోదారపూర్వమైన మహాతంత్రాలు అతిశయిల్లగా, ద్రవ్యాలన్నీ శుద్ధచేసి అధివాసనాదులు ఆచరించి, పూజలను, అనుష్ఠానాలను పూనుకున్నారు. పంచామృతాలతో, పంచగవ్యాలతో, విమల జలాలతో, పరమశివుణ్ణి అభిషేకించారు సముచిత గంధసమితితో అర్చించారు. భూరి సౌరభ పుష్పదామాలతో పూజించారు. బహువిధ స్ఫురిత దీపతతి సమర్పించారు. నల్లని ఆవుల నేతిలో ముంచిన వత్తితో రమ్యమైన మంగళకాంతులు అనర్ఘ్యాగ్ర భక్ష్య భోజ్య, లేహ్య పానీయ బహుళ నైవేద్యాలు ఘటించారు. రెండు రోజులు ఇట్లా పగలు రాత్రి శైవసంబంధ పరిచర్యలు నడిచాయి అంతటితో పూజలు, పురస్కారాలు ఆగలేదు అమ్మవారికి కుమారస్వామికి, సర్వ వృషభస్వామి నందీశ్వరునికి, సర్వగణాధ్యక్షుడు వినాయకునికి, ప్రగుణమైన అర్చనలు జరిగాయి. ఏపూటకాపూట శివునకు అతిస్థూల ఘృతధారలతో అభిషేకాలు నడిచాయి. అంతా ఒక మహాయజ్ఞంలాగా సాగిపోతోంది. ఆ యజ్ఞంలో ఋత్విక్కులు నాగేశ్వరసంభూతమైన శివానలంలో శివసంహిత మంత్రాలతో ఆజ్యము, పాయసము పూపము, మొదలైన ప్రముఖ ద్రవ్యాలతో హోమం చేశారు మృత్యుపరిహారకాలైన మంత్రాలు వల్లించారు. జపాలు చేశారు. ఉపద్రవాలను శమింపజేసే మంత్ర స్తోత్రలను పఠించారు శాంతి ప్రదాలైన కళ్యాణ ధ్యానాలు అనుష్ఠించారు భ్రూవిక్షేపాలతో, అక్షివివర్తనాలతో, చరణతాళాలతో, హస్తవిన్యాసాలతో, అతిమనోహరము, అతికుతూహలము అయిన భక్త్యావేశంతో ప్రవర్తించారు. ప్రదక్షిణప్రణామాలు ఆచరించారు.

ఏడు రోజులపాటు ఇట్లా ఈ మహాయజ్ఞం సాగింది. ఆ ఏడవనాటి మధ్యాహ్నం ఆ బ్రాహ్మణశ్రేష్ఠులలో ఒక మహాపండితుడు వున్నవాడు వున్నట్లు పడిపోయినాడు. ఆయన శరీరం వూరికే కంపించిపోతున్నది. వుండి వుండి లేచి కళ్ళు ఇంతలింతలు చేసి, ఏవో కేకలు వేస్తున్నాడు. మధ్య మధ్య "శంభో!



హరివంశం

శరభా” అంటున్నాడు. ఆయన వేదాలు గడగడా చదువుకున్నవాడు. పరమ సాధువు. ఇప్పుడు మహా అవష్టంభంతో మహాట్టహాసం చేస్తూ, పెద్ద కంఠంతో పాడుతూ, ఆడుతూ, కఠోరంగా నాట్యం చేశాడు. ఇంతవరకు మామూలుగావున్న ద్విజుడు ఇట్లా అయినాడేమా అని అంతా భయపడ్డారు. విస్మయం చెందారు. ఆ బ్రాహ్మణుడు అట్లా కొంత తడవు నాట్యంచేసి, గానంచేసి. హఠాత్తుగా ఆగి, అక్కడ చేరిన సభ్యజనాన్ని చూచి ఇటా అన్నాడు: “నే నెవడినో తెలుసునా? శంఖకర్ణుణ్ణి, ప్రమథుణ్ణి” అన్నాడు.

అప్పటికి బ్రాహ్మణులు, తక్కుంగలవారు తేరుకున్నారు. ఆ బ్రాహ్మణునికి పూనకం వచ్చిందని వారికి అర్థం అయింది. అప్పుడు అందులో ఒక వృద్ధబ్రాహ్మణుడు ముందుకువచ్చి ‘అయ్యా! శంఖకర్ణా! ఏమి పనిమీద వచ్చావయ్యా! పరమశివులు నిన్ను పంపించారా? నీవే వచ్చావా?” అని ప్రశ్నించాడు.

శంఖకర్ణుడు ఇటా అన్నాడు: “కైలాస శైలంనుండి, సర్వజగద్గురుడైన చంద్రశేఖరుని ఆనతిని శిరసా ధరించి ఇక్కడికి వచ్చాను. గోకులంలో కలిగిన ఉపద్రవాలు చూచి భక్తితో యుక్తితో మీరు ప్రయోగించిన అనుష్ఠానాలు సౌమ్యవాలై పరమశివుని మనస్సుకు వచ్చాయి. అప్పుడు ఆయన నన్ను చూచి...”


అప్పటికి సభ్యజనంలో ఉత్కంఠ ఎక్కువై పోయింది. శరభా, దశ్శరభా అంటూ పరమశివప్రియంకరమైన కోలాహలం చేశారు. తిరిగి ఆ బ్రాహ్మణవృద్ధు, శంఖకర్ణుణ్ణి చూచి “చూచి-భగవంతుడు ఏమి ఆజ్ఞ దయచేయించారు?” అని అడిగినాడు.

శంఖకర్ణుడు మళ్లీ మొదలు పెట్టాడు: ”ఆయన నన్ను చూచి- “ఓరీ! శంఖకర్ణా! నీవు ఇప్పుడు వెంటనే కాళిందీతీరంలోవున్న గోకులానికి వెళ్ళాలి. అక్కడ నా భక్తులైన జనులు రోగతాపభరంచేత, తెగ పొరలుతున్నారు. అక్కడ నన్నుగురించి పూజలు చేస్తున్న బ్రాహ్మణులలో ఒకణ్ణి ఆవేశించి వారికి నేను చెబుతున్న ఈ మాటలు చెప్పాలి”—అన్నారు.“

అని శంఖకర్ణుడు ముందుకు వెనక్కు ఊగడం మొదలు పెట్టాడు. మళ్ళీ నాట్యం మొదలుపెట్టాడు, మళ్ళీ గానం మొదలుపెట్టాడు. జనం శరభా, దశ్శరభా అంటున్నారు. బ్రాహ్మణులు శివమంత్ర స్తోత్రాలు ప్రారంభం చేశారు. కొందరు ఆ గణాచారిని పట్టుకున్నారు. ఆయన అట్టహాసంచేస్తూ “నేను శంఖకర్ణుణ్ణి! శివుని దూతను” అంటూ కఠోర తాండవకేళి సాగిస్తున్నాడు. ఎవ్వరూ అతణ్ణి పట్టుకోలేకపోతున్నారు. పట్టుకుంటే ఆయన విదుల్చుకుంటున్నాడు. అప్పుడు పూర్వపు బ్రాహ్మణ గృహస్థుడే గణాచారిని సంబోధించి ‘శంఖకర్ణా! ఈ ఆగడం ఏమిటి! పరమశివుని ఆనతి మరచిపోయినావా! శాంతించు. శాంతించి శివుని ఆజ్ఞ వినిపించు” అని గదమాయించాడు.

శంఖకర్ణుడు, నాట్యం ఆపి, గానం చాలించి, మళ్లీ అందుకున్నాడు: ‘ఏమి చెప్పమన్నాడా! ఇదిగో ఈ మాటలు చెప్పమన్నాడు. ఘనుడు విరోచనతనయుడు, బలికంటెను పూర్వజుండు; ఆ మానగర్వయుతుడు కలడు దైత్యుడు; కాలకలియన్న పేరుతో ఒప్పువాడు; ద్వాపరాంతమున దానవులెల్ల ధరణిబాధ నుద్భవింపగ, తాను ఒక కపిత్థమై, విషోత్కట విషపాలియై నగ యమున దక్షిణపులినమున జనించెను. అద్దురాత్ముని బంటులై, యసురులందరును...విషకంటక వ్యాప్త వృక్షకోటియై దానిచుట్టును కొలదిమీరి పెరిగినారు. తద్భార్యలేమ్వురు సహస్ర పుత్రవతులైన క్రూరపశువులై గోవులై పొడమినారు. ఆ ఆలకాచువారు మరంగలేక; క్రూరపశువులై కడునుగ్రమ్ముగను. ప్రాణుల వధియించి, పశుల వధియించి, ఇచ్చవచ్చిన రీతి నిలనుగ్రమ్మగను, వెలగచూమన్నదే, కాలకలికాపు, పదియు రెండేండ్లకు పూవులుపూయు, పూచినంతన పూవు ఫలముగా మారు, ఆ కాయలను మేసి అసుర పశుగణమ్ము, బ్రతుకుచునుండును, ప్రబలుచునుండు. ఇప్పుడు వ్రేపల్లె నింతయును గూడ, సంపన్నమైయుండె, సంకటం బోవదె. ఆ విషవృక్షగంధము రయం బెనగం పలుపారుకేరా...నానావిధ రోగబాధలు జనంబులకున్ జనియించెనిక్తరిన్...గోవులు గోపకుల్ తెవులు కొంటను కారణంబూ...ఇవ్విధంబూ...తద్వినితమైన సరిజ్జలమూ, ప్రస్ఫుట దోషమునొందె నెంతయున్...దీనిం పరిహరించి దూరం బరిగినదారి ఆరోగ్యంబగు...వ్రేపల్లె తత్సమీపంబున నున్న కతంబున నింతపుట్టె...నందగోప నూయుండగు కృష్ణుండును...బలదేవుండును...తాను...నవ్విషభూజంబు...భంజింపనోపు...అతండిప్పనికి ఇయ్యకొనిన అంతటం బ్రతుకుదురు...అని...పరమేశ్వరుండనుగ్రహించె...నేను పోయెదను...”

ఈ మాటలుచెప్పి ఆ బ్రాహ్మణుడు, అంతవరకు చేతితో పట్టుకోగా నిల్చిన ద్రవ్యం, ఆ చెయి వదలగా, క్రింద పడిపోయినట్లు నేలమీద కుప్పకూలిపోయినాడు. అక్కడి బ్రాహ్మణులు అతనకు ఒళ్లు తెలిసేదాకా శైత్యోపచారాలు చేశారు. కొంతసేపటికి ఆయనకు ఒళ్ళు తెలిసింది. బ్రాహ్మణులంతా అప్పుడు భూతేశ్వరుడైన పరమశివుణ్ణి పరిపరి విధాలుగా నుతించారు. తాము జరుపుతున్న క్రియలు సమాప్తించారు. గోపప్రవరులు ఆనందంతో చెన్నుసలారారు. ★



అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

'కమలమ్మా!' అంటూ ఒక స్త్రీ కంఠం పిలిచింది.

రాణి ఆశ్చర్యంగా వెనుదిరిగి చూసింది. స్త్రీని గుర్తుపట్టలేకపోయింది రాణి. కుంటుకుంటూ ఒగరుస్తూ, బలహీనంగా మెల్లగా నవ్వుతూ చేరింది. రాణి ఆమెను అప్పటికీ గుర్తుపట్టలేకపోయింది.

'నేను బాలమ్మను!'

రాణి శరీరమంతా కంపించిపోయింది.

తన్ను కులటస్త్రీల వాతావరణంనుంచి తప్పించి మహోపకారం చేసిన బాలమ్మకు ఆ దుర్గతి పట్టుతుందని రాణి కలలో కూడా ఊహించలేకపోయింది. తనకు ఎంతో సహాయం చేసిన స్త్రీని యీ దుర్గతిలో తెలియనట్లు వదిలిపోవటం ఆమెకు ద్రోహం చెయ్యటమే అని రాణి తలపోసింది. హృదయం ద్రవించి కృతజ్ఞతా ఉప్పొంగి ఒక్కక్షణం నిశ్శబ్దురాలై కన్నీటి కొలకుల్లోంచి వేడి బిందువులు రాల్చింది మౌనంగా రాణి 'నా కర్మ.. యింత హీనస్థితి వస్తుందనుకోలేదు... జీవితంలో చేసిన పొరపాట్లకు పాపాలకు ఫలం బ్రతికుండగానే చూస్తున్నా... కులాసాగా ఉన్నావా తల్లీ... నాకు దేనితో పని? పాపం! ఆనాడు జైల్లో ఎంత భయపడిపోయావు...ఆత్మహత్య చేసుకొని చచ్చిపోవాలనిపిస్తుంది..... ఉరి పోసుకోడానికి త్రాడైనా యివ్వరు ఆస్పత్రిలో...వెళ్తున్నా. మరచిపోకు తల్లీ!' అంటూ ఏడుస్తూ చింపిరి ఆకుపచ్చ చీరతో కళ్ళు తుడుచుకుంటూ కుంటుకుంటూ దూరంగా వెళ్ళిపోయింది.

కామేశ్వరమ్మ యీ సంఘటనను చూసి ఆశ్చర్యపోయింది. కుష్ఠురోగియైన స్త్రీ విలాపంతో కరుణ ఆమెలో ద్రవించినా, రాణికి ఆ కుష్ఠురోగియైన స్త్రీకి సంబంధమేమిటా అని తెలియలేదు. బెంగుళూరు మహిళా కార్యదర్శి ఆస్పత్రి పర్యటనముగించుకుని కారు దగ్గరకు వచ్చింది. కామేశ్వరమ్మ రాణిని పిల్చి గబగబ కారువైపు వెళ్ళింది.

బెంగుళూరు కార్యదర్శిని, యితర సభ్యులను వాళ్ళ యిళ్ళల్లో వదిలేసి, కామేశ్వరమ్మ, రాణి గృహోన్ముఖులైయారు. కామేశ్వరమ్మ ఆ కుష్ఠురోగి గురించి ప్రశ్నించింది.

'ఆమె మా యింట్లో మునుపు దాసీ పని చేసేది.. మా నాన్నగారు నన్ను కమలా అని పిలిచేవారు.. అందుచేత కమలమ్మా అని పిలిచింది...తర్వాత ఆ దాసి ఎవరితోనో లేచిపోయింది.. వేశ్యగా బ్రతికి శరీరం పాడు చేసుకుందేమో! పాపం!' రాణి జాలి కనపరచింది

కామేశ్వరమ్మకు రాణి సమాధానం సంతృప్తి కలిగించింది. వివిధమనుష్యుల జీవితరీతులు విచిత్రాలు అనుకుని పెదాలు విరుచుకుంది.

భోజనానంతరం చంద్రప్రభ తల్లిదండ్రులకు, రాణికి తమ కాలేజీవార్షికోత్సవం కార్యక్రమం అందిచ్చింది. తాను రాజకుమార్తెగా నటించబోతున్నానని, నాటకం తప్పకుండా చూడవలసిందని తల్లిదండ్రులను కోరింది.

ముగ్గురు స్కౌటుబాలురు తమ టీచరు వద్దకు పోయి తాము చేసిన ఘనకార్యము ఈ విధముగా చెప్పారు.

ముగ్గురు: మేమొక ముసలమ్మను రోడ్డు దాటించామండి.

టీచరు: ముగ్గురు చేయాలా దానికి?

అప్పుడు ఆఖరువాడు:

"ఆమెకు దాటాలని లేదండి"

—ఎస్. ఎ. హబీబ్

'అయితే యీ ప్రజాస్వామ్యయుగంలో భర్తగా నీకు రాజకుమారుణ్ణి వెదకడం చాల కష్టమే!' సుందరేశ్వరరావుగారు పకపక నవ్వారు.

'రాజకుమారుణ్ణి కాదు... తెలంగాణా రైతు నొకణ్ణి కట్టబెడదాం!' కామేశ్వరమ్మ హేళన చేసింది.

'మరేమీ అవస్థపడనక్కరలేదు ... నేను స్వయంవరం చేసుకుంటా!' చంద్రప్రభ నవ్వింది.

'నీ స్వయంవర ప్రకటన డప్పు వాయిస్తూ నేను చేస్తానక్కయ్యా!' అన్నాడు ప్రసాద్ కొంటెగా.

కాలేజీవార్షికోత్సవానికి రాణిసహితంగా సుందరేశ్వరరావు దంపతులు ప్రసాద్ ను వెంటబెట్టుకుని కారులో దిగారు. కాలేజీ మైదానంలో పెద్ద షామియానా పరిచి, వేల కుర్చీలు బారుల్లో అమర్చి, ఎత్తైన రంగస్థల వేదిక సుందరంగా అలంకరించారు. కాలేజీ ప్రిన్సిపాలు, ఒక కవి, గాయకుడు, చిత్రలేఖకుడు వేదిక అలంకరించారు. విద్యార్థి సంఘం కార్యదర్శి స్వాగతమిస్తూ, ఆయేటి నివేదిక వినిపించాడు. కళాశాల అభివృద్ధిగురించి ప్రశంసిస్తూ అధ్యక్షుడు తొలిపలుకులు చెప్పాడు. ప్రబంధ, నవ్య, అభ్యుదయకవిత్వరీతులగురించి శ్రావ్యంగా పద్యాలు చదువుతూ కవి ఉపన్యసించాడు ఆధునికయుగంలో కర్ణాటక లలితసంగీతరీతుల అభివృద్ధిగురించి గాయకుడు ఉపన్యసించి, కరతాళధ్వనులు చెలరేగేలా మధురంగా గీతాలు ఆలపించాడు,

చిత్రలేఖకుడుగా శివరాం ఉపన్యసించడానికి లేచాడు నగరంలోనే వుంటూ దేశవిఖ్యాతి ఆర్జించిన ప్రముఖ చిత్రలేఖకుడు వేదికమీద నిలబడగానే ప్రేక్షకులలో హర్షధ్వానాలు మారుమోగేయి. పాశ్చాత్యదేశంలో మొదట వృద్ధిచెందిన యథార్థవాద ప్రభావంతో డావిన్సీ, మైకేల్ ఏంజెలో, రాఫెల్ సల్పిన కృషి, తరువాత ప్రబలిన ఇంప్రెషనిజమ్ వివిధరీతులు. పికాసో చిత్రకళానైపుణ్యం వర్ణించాడు. అజంతా చిత్రాల అపురూపసౌందర్యం, ఆంధ్ర సంస్కృతి ప్రతిబింబాలైన లేపాక్షి, తిరుపతి, కొండపల్లి బొమ్మలు. తోలుబొమ్మల ప్రాశస్త్యం, మొగలాయీ రాజపుత్ర చిత్రకళావైభవం, ఆధునిక యుగంలో ప్రఖ్యాతికెక్కిన శాంతినికేతనకళారీతులు, ప్రస్తుత ప్రఖ్యాత చిత్రకళాకారులగురించి అనర్గళంగా వాగ్ధోరణి కురిపించాడు శివరాం.

తెరవెనుక గ్రీన్ రూమ్ లో రాజకుమార్తెగా కోటా వేసుకుంటున్న చంద్రప్రభ శివరాం ఉపన్యాససరళి వింటూ మధ్యమధ్య దొంగతనంగా తెరసందుల్లోంచి అతని ఆకారాన్ని పరిశీలించి మురిసిపోయింది. శివరాంను వేదికమీద చూసి రాణి ఒక్కక్షణం

అన్వేషణ

చకితురాలై, అతను చేసిన అనర్గళ ఉపన్యాస ధోరణి విని, చిత్రలేఖన కళలో అతను చేసిన కృషి అపారమనుకుంది. అతని గురించి భావాలు మనస్సులో కదలి ప్రేక్షకుల సందడి, ఇతర ఉపన్యాసకుల విషయాలు మనస్సుకెక్కించుకోలేదు రాణి.

ఉపన్యాసాలు పూర్తి కాగానే, ఉపన్యాసకులు అధ్యాపకులు సభనుండి వెళ్ళగానే అలంకరించారు విద్యార్థులు కొందరు సాహసించి ముందుకుపోయి శివరాంను తమ నోట్ బుక్కులో సంతకాలు పెట్టమని వేధించారు. క్రమశిక్షణ భంగం కలిగిస్తున్నారని ప్రిన్సిపాలు విద్యార్థులను కసిరాడు.

నాటక ప్రదర్శనంలో చంద్రప్రభ రాజకుమార్తె విరహాన్ని ప్రేక్షకులు రంజిల్లేలా నటించింది. సహజంగా మనస్సులో శివరాం గురించి ఆలోచనలు కలిగి సందేహాలు మెదలి, ఆమె నటనకు రాణింపు తెచ్చాయి. కూతురు నటనా కౌశల్యానికి తల్లి తండ్రులు ఉప్పొంగి పోయారు ఆనందంతో. రాణి దృష్టి నాటక రంగం విడిచి శివరాం కూర్చున్నచోటు మీదనే కేంద్రీకరించింది.

నాటక ప్రదర్శన తర్వాత విద్యార్థుల విచిత్ర వేషధారణ నృత్యాలు, బహుమతి ప్రదానం జరిగాయి.


చంద్రప్రభ వేషం మార్చుకుని తల్లిదండ్రులను చేరింది.

"రాజకుమారా! కారు ఎక్కుము. రథం లేదు యిక్కడ" అన్నాడు ప్రసాదు. అందరూ పకపక నవ్వారు.

ఉపన్యాసకుల గురించి కారులో సంభాషణలు జరిగాయి. శివరాం చిత్రకళ గురించి తానెరిగిన విషయాలన్నీ పూసగుచ్చినట్లు చెప్పి, అతన్ని ఎంతో పొగిడింది చంద్రప్రభ. ఒక్క క్షణం కురంగేశ్వరరావుగారు నవ్వుతూ ఆమె ముఖం పరిశీలించారు. హఠాత్తుగా శివరాం గురించి తన సంభాషణ ఆపి సిగ్గు పడింది చంద్రప్రభ. కామేశ్వరమ్మ భర్త వైపు చూసింది. ఏదో అంతర్గత భావంతో రాణి మౌనంగా కూర్చుని అన్నీ వింది.

కురంగేశ్వరరావుగారు మర్నాడు సాయంత్రం ఆఫీసునుంచి భార్యను పిలిచారు. తన పురాతన స్నేహితుడొకడు జైళ్ళ అధికారి, పత్నీ సమేతంగా యీనగరం వస్తున్నాడని, అతను ఒకవారం రోజులు అతిథిగా ఉంటాడని, మరునాటి ప్రొద్దున్నే విమానాశ్రయానికి వెళ్ళి అతన్ని తీసుకురావాలన్నారు. మహిళా సంఘ కార్యక్రమాలలో మునిగిపోయి తనకు విమానాశ్రయం రావడానికి తీరుబడి లేదంది. కురంగేశ్వరరావుగారు నోరు చప్పరించి చంద్రప్రభను తోడు రమ్మన్నారు. తనకు తోడుగా రాణిని కూడా రమ్మంటానంది చంద్రప్రభ. కురంగేశ్వరరావు అందుకు అభ్యంతరం చెప్పలేదు.

ఉదయం తొమ్మిది గంటలకు విమానాశ్రయం చేరారు కురంగేశ్వరరావుగారు. మదరాసు నుంచి రాబోయే విమానం రాక ప్రకటించబడింది. విమానం ఏటవాలుగా వాలి గిర్రున నేల మీద చక్రాలు త్రిప్పుకుంటూ పరుగెత్తుకు వచ్చి విమానాశ్రయం ముందు ఆగింది. కురంగేశ్వరరావుగారి స్నేహితుడు ప్రకాశరావు భార్యతో చిన్న లెదర్ సూట్ కేసు పట్టు



కొత్త... ఆహ్లాదకరమైన... రుచికరమైన...

వెరైటీ కస్టార్డ్ పౌడర్లు

బ్రౌన్ అండ్ పాల్సన్ వారివి

ఆరు రుచులు మరియు రంగులు — అన్నీ ఒక్క ప్యాకెట్‌లోనే! నిమిషంలో తయారగును. పుడ్డింగులు, మిఠాయిలతో మీగడవంటి—మెత్తని బ్రౌన్ అండ్ పాల్సన్ వెరైటీ కస్టార్డ్‌ను మీరు వడ్డించవచ్చును. అన్ని విధములైన, తాజావగు డబ్బాలలోగల పండ్లు. ఆహ్లాదకరం కూడాను.

ఉచితంగా లభించే ఉత్సాహకరమైన కొత్త వంటకాల పుస్తకము కోసం, ఈ కూపన్ పూరించి పంపండి. ఇది ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ, మలయాళం, తమిళం, తెలుగు లేక బెంగాలీ భాషలలో నున్నది (అక్కర్లేని భాషలను కొట్టివేయండి).



ఆరెంజ్ . బనానా
స్ట్రాబెర్రి . లెమన్
రాస్‌బెర్రి . వనిల్లా

తపాలా ఖర్చుల నిమిత్తం 15 న.పై. తపాలా బిళ్ళలు ఇందుతో పంపియున్నాను.
శ్రీ./శ్రీమతి./కుమారి ....
చిరునామా ....
డిపార్టుమెంట్ APW-21
కార్న్ ప్రోడక్ట్స్ కొ.
(ఇండియా) ప్రైవేట్ లి.,
పోస్టు బాక్సు నం. 994, బొంబాయి-1

కార్న్ ప్రోడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,
భారతదేశమునకు ఏజెంట్లు: ప్యారి అండ్ కంపెనీ, లిమిటెడ్.

కుని నడిచివచ్చి ఎగుగుగా ఆహ్వానిస్తూ వచ్చిన వ్యక్తులనితో కుశలాలడం చేశారు. పరస్పరపరిచయాలు అయ్యాక స్నేహితుని, భార్యను కారులో ఎక్కించుకుని, పాత కాలపు సంగతులు ముచ్చటించుకుంటూ ఇంటికి వచ్చారు.

కురంగేశ్వర్రావుగారు స్నేహితునితో ఒకరోజు తీరుబడి లేకుండా కలిసి మెలిసి గడిపేశారు.

ప్రకాశరావు తన అండలో ఉన్న జైళ్ళు పరిశీలించడానికి బయలుదేరాడు. అతని భార్య కూడా అనుసరించింది. జైళ్ళలోని ఖైదీలను చూడాలని ఆసక్తి గలిగిన చంద్రప్రభ తానూ వస్తానంటూ రాణిని తోడు తీసుకుని బయలుదేరింది.

జైలు పెద్దరాతి గోడల కోటలా ఉంది. జైలు గుమ్మం దగ్గర కాపలా కాస్తున్న పోలీసు ప్రకాశరావుకు సాల్యూట్ చేశాడు. జైలును నిర్వహిస్తున్న ఆఫీసరు ప్రకాశరావును ఆహ్వానించాడు తన పరివారంతో. ఇనుప కటకటాల తలుపులతో రాతిగోడల గదులతో, గాలి వెలుతురు లోపంతో కర్కశంగా భయంకరంగా కనిపించేయి జైళ్లు. దొంగతనాలు, వ్యభిచారాలు, హత్యలు, ఆస్తిపంపకాలలో అన్యాయాలు, వంచనాలు, అక్రమ దౌర్జన్యాలు జరిపిన వివిధ వ్యక్తుల నేర చరిత్రలు విపులీకరిస్తూ పోతున్నాడు ఆఫీసరు.

రాణి, చంద్రప్రభ, ప్రకాశరావు భార్య ఆ ఖైదీలను చూస్తూ గుసగుసలాడుకుంటూ నడుస్తున్నారు. ఖైదుకటకటాలుపట్టుకుని సన్నగా బలహీనంగా ఉన్న తనవదనాన్ని కటకటాల్లోంచి దూర్చిచూస్తూ రాణీ! అని పిలిచాడొకడు.

రాణి ఉలిక్కిపడింది. అవ్యక్తిని కొద్దిగా పోల్చింది.

'కులాసాగా ఉన్నావా?' నవ్వాడు ఖైది.

రాణి మౌనంగా ఏమీ ఎరగనట్లు నిలుచుంది.

'నేను నరసింగాన్ని—విజయను హత్య చేసేశాగా!...నా నుపర దొరికింది పోలీసులకు......పట్టుకుని ఖైదు చేశారు...నేరం ఒప్పుకున్నా...అందుకు న్యాయంగా శిక్ష విధించారు...ఏడు సంవత్సరాలు ఒంటరి దుర్భర ఖైదీ బ్రతుకు!' నిర్లక్ష్యంగా గట్టిగా నవ్వాడు.

'ఫరవాలేదు ... పిశాచిని నరకానికి పంపించాను యమబాధ పెట్టి...రిక్షా వెన్నంటి మూసినది పార్కుగోపురంమీద ఓకసి కేశాను...అది నాకు మనశ్శాంతి!'

వికటంగా ఖైదురాతిగోడలు ప్రతిధ్వనించేలా భీకరంగా నవ్వాడు నరసింగం.

పోలీసు ఒకడు అడ్డువచ్చి నరసింగం కటకటాలు పట్టుకున్న చేతులమీద చేతిలోని లాఠీతో బాదాడు అనవసరంగా జైలు అ ఏ కారను టుంబాన్ని భయపెడుతున్నాడనీ!

'వాడు ఉత్తి పిచ్చివాడులెండి!' అని అధికారి ఆడవాళ్ల అనుగ్రహం సంపాదించాలనుకున్నాడు పోలీసు.

'నాకు కాదురాపిచ్చి!...నీకు!' గట్టిగా అరిచాడు నరసింగం.

రాణిమౌనంగా ముందుకు కదిలింది.

'ఎవరు?' ప్రకాశరావు భార్య ప్రశ్నించింది.

'ఏమో ఎక్కడ చూసిన జ్ఞప్తిలేదు! అబద్ధమాడింది రాణి అతన్ని గురించి చెబితే తన పరువు ప్రతిష్ఠలు పోతాయని.

ప్రకాశరావుభార్య ఆ ఖైది నిజంగా పిచ్చివాడనుకుని ఊరుకుంది. పల్లదుకాణదారుని ఉదంతం జ్ఞప్తికి వచ్చిన చంద్రప్రభ ఆ ఖైది రాణికి తెలుసున్నా చెప్పడం మానేస్తోందని అనుమానపడింది.

ప్రకాశరావు తాను ముందు జైళ్ళను పరిపాలించవలసిన విధానంగురించి ఆలోచించసాగాడు తిరిగి యింటికి వచ్చేటప్పుడు. ఒక వారంరోజులు గడిచాక ప్రకాశరావు భార్యతో ప్రభుత్వం తనకు నిర్ణయించిన బంగళాలోకి వెళ్ళిపోయాడు.

పోలీసు ఆఫీసరు కురంగేశ్వర్రావుగారికి విన్నవించాడు ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాసే మనిషిని పరిశోధించామని. అతను కొందరి వ్యక్తులపై హత్య ప్రయత్నాలు కూడా చేసినందువల్ల బంధించామని చెప్పాడు పోలీసు ఆఫీసరు.

రామనరసు ఆఫీసులో పనిచేస్తున్న హెడ్ గుమాస్తా యీ ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాశాడని విని కురంగేశ్వర్రావుగారు పరిస్థితి అర్థంచేసుకోలేకపోయారు. భుజంగరెడ్డిమాత్రమే ఉత్తరాలు వ్రాసి ఉంటాడనుకున్న ఆయనకు అసంతృప్తి కలిగింది. అయినా అవి ఆకాశరామన్న ఉత్తరాలని, ఆ వ్రాసినవాడు న్యాయ చట్టరీత్యా నేరస్థుడవడంవల్ల, వాటికి విలువ లేదనీ, కార్యవర్గం నిర్ణయించి, రాణిమీద చర్య తీసుకోడం మానేసింది.

రాఘవరావు కొంచిగూడ పోస్టాఫీసులో భుజంగరెడ్డిపేర మరొక రిజిస్టర్డు ఉత్తరం పంపిస్తుంటే సి. ఐ. డి. పోలీసొకడు అతన్ని పట్టుకున్నాడు. రాణి తల్లి మరియమ్మను పట్టపగలే హత్యచేయించడానికి అతను చేసిన ప్రయత్నం, ఒకరాత్రి రాణిని జగదీశ్వర్ చేత పిక నులిపించి, అంగవైకల్యం చేయడానికి జరిపిన కుట్ర, సి.ఐ.డి. పోలీసులు గుర్తించి, కుట్రదారుల వెన్నంటి మూలకర్త రాఘవరావును, కురంగేశ్వర్రావుగారి పట్టుదలవల్ల అరెస్టుచేశారు.

రాణిని అపారంగా ప్రేమించిన రాఘవ



డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండె ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeo-opathic College,
(AWM) Jullundur City.

అన్వేషణ

రావును, ఆమెను నిస్సహాయురాలినిగా చేసి, తనమీద ఆధారపడేలా పరిస్థితులు కల్పించి, 'చెల్లాయి' అంటూనే చివరకు వివాహం చేసుకోవాలనే బుద్ధి కలిగింది. మరియమ్మని చంపించ ప్రయత్నించాడు. రాణి ఆఫీసుకు వస్తున్న సమయంలో ఇతర స్నేహితులతో తిరిగే రాణిపై అసూయ కలిగి, ఆ స్నేహితుల కాళ్ళు విరగగొట్టమని మనుష్యులను నియమించాడు. చివరకు పోలీసులకు పట్టుబడ్డాడు.

రాణిని పదిమందిలోనూ వెనక వేసుకు వచ్చిన తన పరువు ప్రతిష్ఠలు నిలబడ్డాయని సంతృప్తిపడ్డారు పురంగేశ్వరరావుగారు. పోలీసు ఆఫీసరుకు కృతజ్ఞతలు చెప్పారు.

'రాణి శ్రేయోభిలాషిలా కనిపిస్తున్నారు గనుక మీతో ఒక విషయం చెప్పక తప్పదు!' అంటూ మాటలు మింగేశాడు భయంతో ఆఫీసరు.

పురంగేశ్వరరావుగారు శ్రద్ధగా ఆలకిస్తున్నట్లు ప్రశాంతంగా కనిపించారు.

'రాణి ప్రవర్తన పరిశీలించమని అధికారుల వద్దనుంచి మాకు ఉత్తరువులు ఉన్నాయి... ఎక్కడినుంచి వచ్చిందో కాని అనేక మొగవాళ్ళతో... అనేక హోటళ్ళల్లో సినిమాల్లో...' ఆగిపోయాడు పోలీసు ఆఫీసరు యింకా చెప్పడం యిష్టంలేక.

'అయినా పూర్తిగా ఏ నేరం మోపడానికి మాకు అవకాశం చిక్కలేదు!' పురంగేశ్వరరావుగారి దయార్ద్ర దృక్కులలోకి చూశాడు పోలీసు ఆఫీసరు.

పురంగేశ్వరరావుగారు నవ్వారు.

పోలీసు ఆఫీసరు [illegible] నిష్క్రమించాడు.

18

మేడమీది వెనుక వరండాలో సిగరెట్టు కాలుస్తూ నిలుచున్నాడు శివరాం. సూర్యోదయం ముందు తూర్పు దిశలో అరుణ రాగం వ్యాపించింది.

వరండా క్రింది గోడ, పైకప్పు, మధ్య నున్న శూన్యంలోంచి ఉదయసూర్యుడు తన కిరణాల చేతులతో శివరాం భుజం తట్టి చల్లని ప్రాతఃకాలంలో వచ్చి దర్శనం యిస్తున్నాడు. నల్లపిల్లి వరండా క్రింద గోడమీదకు ఎగిరి కూర్చుని శివరాంకు పోటీగా ప్రాతఃకాల దృశ్యాలు చూస్తోంది. గోపి శివరాంకన్న ముందే లేచి స్నానాది కృత్యాలు తీర్చుకుని నీటుగా చిన్న నిక్కరులోకి తన చొక్కా దోపి, తల దువ్వుకుని, శివరాం బూట్లు పాలిష్ చేస్తున్నాడు. టెలిఫోను మ్రోగింది. గోపి గబుక్కున వెళ్ళి టెలిఫోన్‌లో ఏదో మాట్లాడి వరండాలో నిలుచున్న శివరాం వైపు పరిగెత్తాడు.

'సార్...... టెలిఫోన్!'

శివరాం వచ్చి మాట్లాడాడు. భుజంగరెడ్డి తన్ను పరిచయం చేసుకున్నాడు. తన కంపెనీ వ్యవహారాలు చూసే మునుపటి లాయరుతో తనకు సమన్వయం కుదరటం లేదని, [illegible] విభేదాలు పెరిగి పోయాయని ఆ పదవి స్వీకరించమంటూ, వచ్చి శివరాంతో మాట్లాడుతానన్నాడు. మధ్యాహ్నం వచ్చి కలుసుకోమన్నాడు శివరాం.


వచ్చిన ఉత్తరాలన్నీ కవరుల్లోంచి తీసి మేజాబల్లమీద ఉంచాడు గోపి.

ఒక్కొక్కటి శివరాం పరిశీలిస్తున్నాడు. రాజలక్ష్మి కాఫీ తయారుచేసి గోపికిచ్చి పంపింది. వేడి కాఫీ [illegible] నరాలలో చైతన్యం కలిగి ఉత్తరాల గురించి, పార్టీలు తమ వివాదాల గురించి వ్రాసిన విషయాలు తీవ్రంగా తర్కించుకోసాగాడు. శివరాం ఉత్తరాల కట్టలో రెండు శుభలేఖలు కూడా ఉన్నాయి. ఒకటి హుస్సేన్ అలీ, మరొకటి నగేశ పంపించారు. ఇద్దరి వివాహాలు ఒకే రోజున మూడుగంటల కాల వ్యత్యాసంలో జరుగుతాయి. నాటకరంగం నుంచి విరమించినా, నిత్య పరిచయం లేక పోయినా, పురాతన స్నేహాన్ని పురస్కరించుకునో, లేక పురాతన స్నేహితుడు అభ్యున్నతి చెందిన పెద్ద హోదాలో ఉన్నాడనో, శుభలేఖలు పంపించారు వారిద్దరూ. వారి వివాహాలకు తప్పక హాజరు కావాలనుకున్నాడు శివరాం.

జనార్దనం కూరలు, పళ్ళు, వంట దినుసులు తెచ్చి యింట్లో రాజలక్ష్మికందిచ్చాడు. ఆఫీసు పనిలో నిమగ్నుడైన శివరాంను చూసి, తన లాండ్రీలో ఇస్త్రీ పెట్టి మాడిపోతోందంటూ సెలవు తీసుకుని క్రిందకు పోయాడు జనార్దనం.

గోపి అలమరల్లో గుట్టలా పేరిగి పోయిన న్యాయశాస్త్ర గ్రంధాలమీది దుమ్ముదులిపి శుభ్రంగా, అందంగా అమరుస్తున్నాడు. నల్లపిల్లి బుర్ర త్రిప్పుకుంటూ న్యాయశాస్త్ర గ్రంధాలు పరీక్షిస్తోంది. గోపి యింట్లో పని కుర్రాడిగా [illegible] నప్పటినుంచి శివరాంకు ఎంతో తీరిక, విశ్రాంతి దొరుకుతోంది. బూట్లు విప్పడం, టెలిఫోను అందుకోడం, ఆఫీసుగదిలో నియమిత ప్రదేశాలలో ప్రతి వస్తువు అమర్చడం, ఉత్తరాలు పోస్టు చెయ్యడం, అర్జంటు పని ఉంటే బజారుకు పరుగెత్తి వెళ్ళిరావడం, ముఖ్య ఉత్తరాలు బట్వాడా చెయ్యడం, మొదలైన బాధ్యతలన్నీ గోపి భరిస్తున్నాడు. గడ్డంగీసుకోబోతుంటే వేన్నీళ్ళు రెడీచేసి అమరుస్తాడు. స్నానానికి వెడితే తువ్వాలు సబ్బు అందిస్తాడు. భోంచేస్తుంటే వచ్చి ఆప్యాయంగా వడ్డిస్తాడు. గోపిచేసే సేవ తనిచ్చే జీతంతో పోల్చడానికి వీలు లేదని, వాడిని తన యింట్లోనే తనతో నివసిస్తూ భోంచేస్తూ ఉండమని శివరాం అవకాశం కల్పించాడు. గోపికి ఆనందం ఎక్కువైంది. మేడ క్రిందనే ఉంటున్న పులిగాడు, రంగమ్మ, గోపి శివరాం యింట్లో ఉండడానికి ఏమీ అభ్యంతరం చెప్పలేదు. శివరాం మీద ఏర్పడిన గౌరవం వల్ల. ఆ అవకాశం గోపికి యివ్వడం తమ్ము ఆదరించడమే అనుకున్నారు. రాత్రి పాఠశాలలో క్రిందకు వెళ్ళి చదువుకోవడం,

(45-వ పేజీ చూడండి)



"లెఫ్ట్ ... రైట్ ... లెఫ్ట్ ... రైట్"

చిత్రం: కె. మట్టపల్లి రావు, మిర్యాలగుడా.

చీకటిపడింది...అన్ని ఇళ్ళల్లోనూ దీపాలు వెలిగించారు......వంటగదిలో కూతురు రాధిక, చంటి తమ్ముడ్ని ముద్దుగా కూర్చోపెట్టుకొని అన్నం పెడుతూండగా— శ్యామలాంబ వీధి గుమ్మంలో నిల్చుని—భర్త శ్రీహరిరావు రాక కోసం ఆదుర్దాతో యెదురు చూస్తోంది. ఆవిడ కళ్ళు అనుతున్న ఫర్లాంగు దూరం వరకూ దృష్టిని పంపుతున్నాయి. కానీ అతడి దర్శనం మాత్రం అవటం లేదు.

అప్పటికి అర గంట పైచిలుకు నుంచి శ్యామలాంబ భర్తరాకకోసం యెదురుచూస్తోంది. ఆమెకు ముప్ఫై అయిదు సంవత్సరాల వయస్సుంటుంది. అవును! ఎవళ్ళ ఆదుర్దాలు వాళ్ళకుంటూంటాయి. అందులో భర్త ప్రత్యేక పనిమీద వెళ్ళినప్పుడు— ఆడవాళ్ళయి యింట్లో వుంటే సుట్టుకు మనస్సు తిన్నగా వుంటుందా?

ఇంట్లో గోడగడియారం ఏడు గంటలు కొట్టింది "అబ్బా! అప్పుడే ఏడయింది. అటునుంచి వచ్చే బండివెళ్ళి పావుగంట దాటింది. ఇంకా ఆయన రాలేదేమిటి చెప్మా"—అనుకొన్న శ్యామలాంబ దృష్టి ఓసారి గతంమీదకు వెళ్ళింది.

అవును! రెండు నెలలనుంచి తాను పోరు పెట్టగా, పోరు పెట్టగా మంచిది చూచుకొని ఆయన యీ వుదయం కదిలారు. అక్కడ యేం జరిగిందో యేమో! తాయారమ్మగారి అమ్మాయి శ్రీలక్ష్మిని శకునంగా తాను ప్రత్యేకంగా తీసుకువచ్చింది కూడా!

తమకు సంతానం రాధికా, చిన్న పుత్రుడు కృష్ణాను. భగవదనుగ్రహంవల్ల యేదో యింత ఆస్తి, స్వగృహం వుండటం వల్ల ఆర్థికయిబ్బందులు తమ కుటుంబానికి లేవు. ఎటు నైపునా కూడా తమకు పెద్దవాళ్ళు లేరు. రాధికకిప్పుడు పద్దెనిమిదో యేడు జరుగుతోంది. కృష్ణకు మూడో ఏడు. అందువల్ల వాడ్నిగురించి ప్రస్తుతం చింత లేదు. ఈ రోజుల్లో రాధిక వయస్సు—పెద్ద వయస్సు కాకపోయినా తాను స్వతహాగా చాదస్తులవటంవల్ల—ముద్దుగా పెద్దమనిషవకుండానే దాని వివాహం జరిపించాలనుకుంటున్నారు.


తమకు బయలుదేరిన యీ తలంపులకు తోడుగా—రెండు నెలల క్రితం ఓ వివాహ సందర్భంలో, రాజమండ్రం వెళ్ళిన తమ దంపతులు తిరిగివస్తూ, నిడదవోలు స్టేషనులో బండిదిగి, తణుకు లైనుకుమారుతూంటే వుషారయిన యిద్దరు కుర్రవాళ్ళు తమ వాళ్ళతో తమ కళ్ళకు తటస్థపడ్డారు. దైవనిర్ణయం యేలా వుంటుందో కానీ—ఆ కుర్రవాళ్ళిద్దరూ తనకే కాదు...తన భర్తకూ, చివరకు రాధికకుకూడా యిట్టే వచ్చేశారు. ఇద్దరు కుర్రాళ్ళకు పదహారు సంవత్సరాలు పై



చిలుకు వుంటాయి. ఓ కుర్రాడిది గుండ్రముఖం; మరొకడిది కోల; ఆ యిద్దరు పిల్లలూ అన్నదమ్ముల బిడ్డలుట! ఇంటి పేరు శ్రీమంతం వారట! తాడేపల్లిగూడెం వాళ్ళ స్వగ్రామమట! ఆస్తిపాస్తులు బాగా వున్నాయట!

రెండు ప్లాటుఫారములమీదకూ యెదురుగా గుడ్సులు వస్తూండటం వల్ల తమ బళ్ళు చాలా సేపాగాయి. ఆ అవకాశాన్ని పురస్కరించుకొని, కుర్రవాళ్ళమీద దృష్టిపెట్టుకొన్న ఆయన వాళ్ళ దగ్గరకు వెళ్ళి—వాళ్ళ సన్నిహితులయిన వాళ్ళతో. తల్లిదండ్రులు మాత్రం కాదు.) యేవో లోకాభిరామాయణం మాటలు మాట్లాడి, పిల్లవాళ్ళిద్దర్నీ పలకరించి సంతృప్తి వెల్లడించారు. తానెవా తప్పక తన్నదికి కూతురురాధికకు ఆ కుర్రవాళ్ళను చూపించి "ఏమమ్మా! వాళ్ళు బాగున్నారా"— అని అడిగింది. రాధిక ముఖంలో తృప్తివెల్లడిస్తూ, సిగ్గుతో వాళ్ళకేసి చూస్తూ "భా...పో... అమ్మా"— అంది. నిజం చెప్పద్దూ! అప్పట్లో తనలో తాను వాళ్ళిద్దరిలో యెవరో ఒకళ్ళు తన అల్లుడయితే బాగుండుననుకొంది. ఏదో మిషతో కుర్రవాళ్ళిద్దరూ ... తమ పరిసరాల్లోకి వచ్చి రాధికను చూశారు కూడా! తనకు వచ్చే సిగ్గయింది ... వాళ్ళు వాళ్ళు కూడా దూరాన్నుంచి తమ వయిపు చూశారు. భర్త తన దగ్గరకు తిరిగి వచ్చి వాళ్ళ వివరాలన్నీ చెప్పగా విని చాలా సంతోషించింది. అన్నిటికంటె ముఖ్యంగా పెళ్ళి మాటలు సాగటానికి తమ కులగోత్రాలు కుదిరాయి. శ్రీమంతం వారి రెండు కుటుంబాలకూ పాతిక యెకరాల పొలం, మంచి కేషూ, ఉద్యోగాలూ వుండగా మరి లోటేమిటట? ఇద్దరు కుర్రవాళ్ళూ కాకినాడ కాలేజీలో యింటరు సీనియరు చదువుతున్నారట!"

"కుర్రవాళ్ళిద్దరూ నాకు నచ్చారు; స్వయంగా చూశారు కనుక మీకూ నచ్చి వుంటారు ... ఇందులో యే సంబంధం కుదిరినా మనం అదృష్టవంతులమే ... ఓ సారి తాడేపల్లిగూడెం వెళ్ళి స్వయంగా వాళ్ళతో మాట కలిపి వస్తే సరి"—అన్నారాయన. తామింటికి తిరిగి వచ్చాక రెండు మాసాల కాలం దొర్లింది. ఈ మధ్య శ్రీమంతం వాళ్ళ గురించి అవసర సేకరణ అంతా చేసి, తృప్తి వెల్లడించి "ఇద్దరన్నదమ్ములూ కవలలు కారు కానీ—అన్నీ వాళ్ళకలా అమిరాయి! అన్నదమ్ములయిన నారాయణమూర్తిగారూ, సూర్యప్రకాశంగారూ ఉద్యోగస్తులే! ఇద్దరికీ మంచి పొలం వుంది ... మంచి ఆదాయం వుంది. ఇంతకీ మన అదృష్టం"— అంటూంటే—ఆ మృతఘడియలుదాటి పోతున్నట్లుగా తాను బాధపడుతూ, వినయంగా: "అలా మీనమేషాలు లెక్కపెట్టు



మహాశివరాత్రికి కోటప్పకొండ ఆరోహిస్తున్న తీర్థప్రజ.

★ ఏది మంచిశకునం? ★

కుంటూ – కబుర్లతో కాలక్షేపం చేస్తున్నారండీ ... ఎక్కళ్ళో తన్నుకుపోతారు"– అంది. ఆయన ముసి, ముసి నవ్వుతూ: "అందుకనే యెల్లుండి కూడా ప్రయాణం" అన్నారు. ఆ ఎల్లుండి యీ రోజు వచ్చింది. తన కోరిక ప్రకారం జరగబోతున్నందుకు మురిసిపోతూ – యెటువంటి విఘ్నం యేర్పడకుండా వుండటం కోసం ముందునుంచీ జాగ్రత్త ప్రవర్తిస్తోంది. తను సంపతులను శకునాల చాదస్తం ఘంటి. అందులోనూ తెంగది శివాని హెచ్చు తానను పిచ్చి నమ్మకాలుంటూంటాయి. అందుకనే అనూన తాడే పలికూడదెం ఉదయం దేశం – తమ యింటికి నాలుగిళ్ళ దూరంలో వున్న తాయారమ్మ కూతుర్ని శ్రీలక్ష్మిని శకునంగా యెదురుగా వచ్చేట్టు చేసింది ... ఈ మార్గానికి యెదురువైపు నుండే రైలుస్టేషనుకు దగ్గర

దయినా – ఆయన శ్రీలక్ష్మి శకునం కోసం – తన యిష్ట ప్రకారం నడిచారు. కొత్తగా యీ వూళ్ళో – తను పేటలో దిగిన తాయారమ్మ కూతురు శ్రీలక్ష్మికి శకునాల పిల్ల అనే పేరు వుంది. అవకాశం లభించినప్పుడల్లా అదిస్తే తన కూతురు శకున ఫలితాలగురించి కథల్లో ఒక్కలాగా చెబుతూంటుంది. ఎటువంటి క్లిష్ట కార్యమైనా — ఆ అమ్మాయి శకునంగా వచ్చినపక్షంలో అనుకూలంగా పరిష్కారమవుతుందని తాయారమ్మ తియ్యగా చెబుతూండటంవల్లనే – స్టేషనుకు దగ్గరదారయిన – తమయింటికి ఎడంవైపు నుంచి పోతురాజు నీళ్ళకావిడితో వస్తున్నా తాను నిర్లక్ష్యం చేసింది.

అటువంటప్పుడు... తా నిప్పుడు శకున ఫలితంకోసం–భర్త రాకకోసం ఎదురుచూస్తే తప్పేం వుంది?

శ్యామలాంబ ఇలా ఆలోచిస్తూండగా నే రాధిక అన్నం పెట్టిన తమ్ముడు కృష్ణచేయి కడిగి వీధిలోకి తీసుకువచ్చి. వందగజాల దూరంలో వస్తున్న తండ్రిని చూసి: "అమ్మోయ్! నాన్న వస్తున్నాడేవ్"–అంది.

"ఆ... శుభవార్త మోసుకొని" ... అని నవ్వింది, దృష్టిని భర్తవైపుకు త్రిప్పి, ముసి ముసి నవ్వుతూ శ్యామలాంబ. "ఛా...పో అమ్మా"—అని రాధిక తమ్ముడితో— చాపతో వీధి అరుగుమీదకు వెళ్ళి కూర్చుంది. చేతులలో యేవో రెండు పెద్ద పెద్ద పొట్లాలతో, శ్రీహరిరావు నవ్వుముఖంతో వీధి అరుగులెక్కాడు. అతడు నాలుగో పడిలో పడినా – పుష్టిగా వుంటాడు.

ఈలోగా శ్యామలాంబ వికసించిన వదనంతో, లోపలకు వెళ్ళి, హడావిడిగా చెంబూనీళ్ళతో తిరిగి వచ్చింది.


శ్రీహరిరావు చేతులలో పొట్లాలు భార్య చేతులలోవుంచి, ముసి, ముసి నవ్వుతూ కాళ్ళూచేతులూ కడుక్కొని నడవలోకి వచ్చాడు. భార్య కాళ్ళు తుడుచుకోటానికి తుండు తెచ్చి యివ్వగా అతడు అక్కడే వున్న పడకకుర్చీలో కూర్చుని తుడుచుకుంటూ, మందహాసంతో భార్యకేసి చూశాడు.

'ఏమిటే ఏం చేసుకు వచ్చారూ? ఇంతకీ కాయా? పండా?

శ్రీలక్ష్మి శకునంగా వచ్చింది కాబట్టి అది పండే" శ్యామలాంబ ముసి, ముసినవ్వుతూ నిల్చొని భర్తకేసి చూసింది.

"అవునవును... ఆ అమ్మాయి నోసారి పిలవాలి' శ్రీహరిరావు సమాధానం భార్యకు నచ్చలేదు.

"ఇంతకీ పండన్నమాటేనా"—



దాక్షారామ భీమేశ్వరా

ఫోటో: ఎ.

"పంపబోతున్న కొడుకు"

"అంటే"—

"అంటే"—శ్రీ హరిరావు తిరిగి తమాషాగా నవ్వాడు. విషయం తెలుసుకువచ్చిన వాళ్ళ ఆత్రుతకంటే-తెలుసుకోలేని వాళ్ళకు యెక్కువగా వుండటం సహజం కదా!

"దయవుంచి అలా డొంకతిరుగుడుగా మాట్లాడకండీ'—శ్యామలాంబ ప్రాధేయపూర్వకంగా భర్తకేసి చూసింది.


"ఇద్దరు పెళ్ళికొడుకులూ మనకళ్ళల్లో పడ్డారు ఇద్దరూ మనసున వచ్చారు. మన యింట్లో వున్నది ఒక్కగానొక్క అమ్మాయే ఏంకి?"

"అయితే"—శ్యామలాంబ భర్తకేసి యాదిగా చూసింది.

"వాళ్ళ తల్లిదండ్రులిద్దరూ కూడా వచ్చారు. నారాయణమూర్తిగారంతో మంచివాడు. సూర్యప్రకాశంగారూ అంతే! ఈ వేళ ఏదో పనిమీద కొకినాడనుంచి వచ్చిన వాళ్ళ కుర్రవాళ్ళనూ తిరిగి చూడటం జరిగింది. వాళ్ళెంతో వినయవిధేయతలు కల వాళ్ళనుకున్నావే! ఇద్దరూ యింటరు మీడియట్ చదువుతున్నారు. నాకు వాళ్ళ గురించి తెలిసిన వివరమంతా కరక్టు. కుటుంబాలు వేరయితేనేం — ఆపుణ్యం క్రింద వుంటూంటాయి వాళ్ళమాటలు" "ఇంతకూ మీరు తాడేపల్లిగూడెం వెళ్ళి నేనుకు వచ్చిందేమిటి? ఏ కుర్రవాడ్ని ఎన్నిక చేసుకున్నారూ?"...శ్యామలాంబ మాటల్లో కొంచెం విసుగుదల కనిపించింది. ఇది



యంలో నందీశ్వరుడు.
వి. వి. నరసింగరావు, కర్నూలు.



కోటప్పకొండవద్ద శివరాత్రి ప్రభలు
ఫొటోలు: జి. జస్టిన్, మద్రాసు.

కరణం చిన్న, తెలిసివున్న మాటలే ఆయన చెబుతున్నాడు.

"నేను వూళ్ళో దిగగానే కనిపించింది నారాయణమూర్తిగారు! అందువల్ల వాళ్ళ అబ్బాయి గురించే ముచ్చటగా మాటాడటం జరిగింది."

"అంటే ఆకోలముఖం అబ్బాయా?'—శ్యామలాంబకు వంక్కవ ఆకోలమొఖం కుర్రవాడిమీద వుండటంవల అలా అంది. కాని శ్రీహరిరావు: "ఉహూం.. ఆ గుండ్రముఖం అబ్బాయి . రాజేశ్వర రావు... అతడే నారాయణ మూర్తిగారి అబ్బాయి! అయినా.. వాళ్ళిద్దరిలో యెవరో వొకళ్ళను కొన్నాం.. కానీ ఫలానా కుర్రవాడు కావాలనుకోలేదుగా..." అనటంతోటే ఆమె నీళ్ళుకారిపోయి. "మ్చ్.. నాకు ఆకోల ముఖం అబ్బాయి వచ్చాడు" అనేసింది.

"నాకీ గుండ్రముఖం అబ్బాయే నచ్చాడు... అందుకని ఆ కుర్రవాడి తండ్రితో మాట్లాడేశాను... అయినా నిపిచ్చిగాని — యిద్దరూ ఒకయీడు కుర్రవాళ్ళు కదా! ఒకే తరగతి చదువుతున్నారు. ఒకేలాగ వుంటారు. అటువంటప్పుడు గుండ్రముఖం, కోలముఖం గురించి ఆలోచించటం యెందుకు చెప్పు?" —శ్రీహరిరావు బాధతో భార్యకేసిచూటంతోటే శ్యామలాంబ లొంగిపోయి: "సరే లెండి! ఇంతకీ అక్కడ జరిగిందేమిటి"ని అడిగింది.

"కోలముఖం అబ్బాయి పేరు... రాఘవరావు. అతడు సూర్యప్రకాశంగారబ్బాయి. నాకు ముందుగా నారాయణ మూర్తిగారు కనిపించినప్పుడు — సూర్యప్రకాశంగారి అబ్బాయిగురించి మాట్లాడటం యేలా జరుగుతుంది చెప్పు?"...శ్రీహరి

ముఖాంత చలన చిత్రము



దగ్గు
నివారించ
బడును

అతని గొంతు నొప్పిగా వుండి గుండెల్లో బాధగా వుండెను అతనేమిచెయ్యాలి? గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పీసాకోసం అతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించ నారంభించాడు. నివారణ అద్భుతం. ఉందలి శమనకర ఆవిరులు క్రిములను చంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ అతని గొంతు నొప్పిని అతి వేగంగా నివారించినవి.

పెప్స్

(గొంతు మరియు గుండె బిళ్లలు, దగ్గులు, రొమ్ము పడిశె)
ముఖ్య గొంతు నొప్పులు జలుబులకు.

FPY-53 A TEL

హోల ఏజెంట్లు: దాదా & కంపెనీ, ౪౬, తైనప్ప నాయక్ వీధి, మద్రాసు - ౧.

ఏది మంచి శకునం?

రావు నవ్వగా తిరిగి అంతలోనే శ్యామలాంబ నవ్వి: "సరే లెండి... అసలేం జరిగింద"ని తిరిగి అడిగింది.

"ఇంక జరగటానికేం వుంది? కుర్రవాడ్ని చూట్టం, నారాయణ మూర్తిగారితో. సూర్యప్రకాశంగారి సమక్షంలో మంచి చెడా మాట్లాడటం జరిగిపోయింది. కట్నకానుకలూ: లాంఛనాలూ కూడా తేల్చుకొన్నాం. అయిదు వేల నూటపదహార్లు కట్నంగాయిచ్చి అయిదురోజుల పెళ్ళి చేయాలట. ఇతర లాంఛనాలతో బాటు అప్పగింతలకు వేయినూటపదహార్లు ముట్టచెప్పాలిట. నే వాటన్నిటికీ అంగీకరించాను. మంచితనానికి — వాళ్ళు తిరిగి మరోమారు రమ్మన్నారు కనుక రేపు బుధవారం వెళ్ళి వాళ్ళను తీసుకు రావాలి. ఆ వేళ బాగుంది కాబట్టే — వాళ్ళు మన అమ్మాయిని చూట్టంతోనే వెంటనే తాంబూలాలు పుచ్చుకోవటమే"

"వాళ్ళకు అమ్మాయి నచ్చుద్దూ" భర్త మాటలకడ్డువచ్చిన శ్యామలాంబ ముసి ముసి నవ్వింది

"మనకు వాళ్ళమీద అభిప్రాయం యేర్పడ్డటుగానే మన అమ్మాయిమీదా వాళ్ళకసలు అభిప్రాయం యేర్పడేవుంటుంది. లేకుంటే అంత తేలికగా దారిక వస్తారా? సూర్యప్రకాశంగా రసలు పిల్లను చూడాల్సిన అవసరమే లేదన్నాడు కానీ నేనే చూడ రమ్మన్నాను. బహుశా వాళ్ళు కూడా నిడదవోలు ప్లాటుఫారం మీద మన అమ్మాయిని చూసి తృప్తిపడి వుంటారు. రేపు బుధవారం చూపుల తంతుకు మాత్రం."

"బాగుందండీ" ... శ్యామలాంబ తిరిగి నవ్వింది.

విశేషాలు చెప్పటం పూర్తవటంతోనే శ్రీహరిరావు దృష్టి—తన కుర్చీకి పక్కగా పెట్టుకొన్న పొట్లాల మీదకు వెళ్ళింది." అరే...ఈ గొడవలో మరచిపోయాను... ప్రొద్దుట నాకు శకునం వచ్చిన ఆ అమ్మాయేది" అడిగాడతను.

"ఆ అమ్మాయి వాళ్ళింట్లో వుంటుంది. ఇంతకీ ఆ అమ్మాయికి మిఠాయిపొట్లమా లంచం? ఈ మాత్రం తాయారమ్మకు సరిపోతుందా? నన్ను యాగీచేసి మరీ?"—శ్యామలాంబ నవ్వుతూ అనగా,

'రేపు సంబంధం నిశ్చయమైన వెంటనే పెద్ద బహుమతీ ముట్టచెబుదాంలే! ప్రస్తుతానికీ బహుమానం యిచ్చిరా"—అంటూ శ్రీహరిరావు ఓ పొట్లాన్ని యిచ్చాడు.

శ్యామలాంబ తనొక్కర్తె బయటకువచ్చింది.


మర్నాడు మధ్యాహ్నం.. రెండు గంటలవేళ శ్యామలాంబగారింటికి శ్రీలక్ష్మి తోటకూరమ్మ కాలక్షేపానికి వచ్చింది. ఆమె శ్యామలాంబ ఒక్కర్తె! సమయానికి శ్రీహరిరావు ఇంట్లో లేడు. రాధికకూడా తమ్ముడ్ని ఎత్తిపెట్టుకొని ప్రక్కయింటికి వెళ్ళింది. నడవలో చాపవేసుకొని ఆ స్త్రీద్వయం కబుర్లు తీరుబడిగా ప్రారంభించారు. సమయాన్ని పురస్కరించుకొని శ్యామలాంబ అంది: "మీ అమ్మాయి శకునంమీద నాకూ నమ్మకం కలుగుతూందనుకోండి! మా అమ్మాయికి సంబంధం నిశ్చయం అయినట్టే. రేపు బుధవారం వాళ్ళు తాంబూలాలు పుచ్చుకోటానికి రాబోతున్నారు" అని ఆమె ఆ మాటలు పూర్తి చేయబోతూండగానే తోటకూరమ్మ "అందుకనే నేమిటి ఆ మిఠాయి పొట్లం బహుమానం..." అంది విసురుగా.

శ్యామలాంబ, తోటకూరమ్మ తత్వం బాగా గ్రహించిందవటంవల్ల "అప్పుడే మీ అమ్మాయికో ఫస్టుక్లాసు బహుమతీ..." అంది.

ఆ మాటలతో తోటకూరమ్మ తన స్వంత అబ్బాయియందు ఘనం మొదలు పెట్టింది. "గొప్ప చెప్పుకోటంకాదు కాని అక్కయ్యగారూ! మా శ్రీలక్ష్మి శకునం చాలామంచిది. నా[illegible] నేను చెప్పనుండా [illegible] మా శకున మహాత్మ్యంగురించి చెప్పుకొన్నట్లవుతుంది కానండి... మేం విజయవాడలో ఎన్నాంతకాలం యేం జరిగేదనుకున్నారూ! మేం వుండేవీధిలోనే వెంకట్రామయ్య అనే స్టెయిన్‌లెస్ స్టీలు వ్యాపారస్తుండేవాడు. అతను వ్యాపారంకూడా – మేం ఆ పేటలో ప్రవేశించిన తరువాతే ప్రారంభించాడు. అమ్మాయి శకునం మీద అతనే నమ్మకంతో వ్యాపారం ప్రారంభించిన మొదటి రోజున తిరిగింది! ఆనాటి నుంచీ–అతను కొట్టుకు వెళ్ళటానికి బయలుదేరుతూ శకునంకోసం మా శ్రీలక్ష్మికి కబురు పంపించేవాడు. ఒకవేళ అది ఆట, పాటల్లోపడి యెక్కడకైనా వెళ్ళినా వచ్చేదాకా యెదురు చూసేవాడు. అందువల్లే అయిదారు వేలతో వ్యాపారం ప్రారంభించిన అతగాడు...కొద్ది కాలంలో ఏభై వేలు ఆర్జించాడు. ఇప్పుడు మా యింట్లో వున్న నాలుగయిదు వందల రూపాయల స్టెయిన్‌లెస్ సామానూ అతడిచ్చిందే! అదంతో అమ్మాయి శకునాలకు [illegible]! [illegible] కూడా అతను [illegible] గారించింది [illegible] సుకూ! మేం మా నాగ [illegible] పేటలో [illegible] పూను వచ్చేశాం కానీ–యిలా మేం రావటం అతడికేమాత్రం యిష్టం లేదు. మేం విజయవాడనుంచి బయలుదేరి వస్తూంటే యేం జరిగిందో తెలుసునా? ఎవరో ఆపును గోలపెడుతున్నట్టుగా కళ్ళనీళ్ళు పెట్టుకొని వెంకట్రామయ్య స్టేషనుకి వచ్చాడు. [illegible] కళ్ళు తుడుచుకుంటూ: "పంతులుగారూ! మీ అమ్మాయి శకునంవల్లే నేయింతటివాడినయ్యాను. పోనీ మీరిక్కడే వుండిపోకూడదూ? శ్రీలక్ష్మి శకునంవంటిది–తిరిగి నాకు లభిస్తుందా? ప్రతీ నెలలోనూ ఒకవంద రూపాయలు ముట్టచెబుతూంటాను"—అని ప్రాధేయపూర్వకంగా కోరాడు. వంద రూపాయల ఆదాయం మా కేవిధంగా సరిపోతుంది? "బతుకు తెరువుకోసం–వెళ్ళటం తప్పదు" అని ధైర్యంగా అతనికి నచ్చచెప్పి... యిలా వచ్చేశాం... మేం వచ్చినప్పటి

సౌందర్యపు రహస్యమును తెలుసుకొంటోంది...

వయస్సులో చిన్నదైనా సౌందర్యముగా కనబడుటకు, కేశములను సొగసుగా కనపడేలా ఉంచుకొనుటలోని రహస్యమును తెలుసుకొనుటకు ఆమె కుతూహలం పడుతోంది. టాటా వారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్ ఆయిల్‌ను వాడమని ఆమెకు చెప్పండి. గత ఇరవైఐదు సంవత్సరములలో తల్లులు వారి ఆడపిల్లలకు యిస్తున్న సలహా కూడ యిదే. ఆహ్లాదకరమైన పూల పరిమళముగల యీ శుద్ధమైన కొబ్బరి నూనె కేశముల కుదుళ్లకు పోషణ నిస్తుంది. కేశములను ఆకర్షణీయముగా కనపడేలా చేస్తుంది!



టాటావారి
సుగంధిత
కోకొనట్
హెయిర్ ఆయిల్

దీ టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి

రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!



ఎందు చేతననగా: ఒకసారి తోముకుంటేనే

కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 వంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి దుర్వాసన పోగొడుతుంది.

భోజనం చెయ్యగానే కాల్గేటును ఉపయోగించి బ్రష్‌తో పళ్ళు తోముకొన్నట్లయితే అనేకమందికి దంతక్షయం కావడం ఆగి పోతుందని, దంత వ్యాధుల చరిత్రలో ఇది అపూర్వ విషయమని శాస్త్రీయ పరిశోధన వల్ల ఋజువైంది. అంతేకాదు. నోటినుంచి దుర్వాసన వచ్చేవారు దీనిని వాడినట్లయితే 10 మందిలో 7 మందికైనా వెంటనే గుణమిస్తుందనికూడా ఋజువైంది. ఒక్క కాల్గేట్ విషయంలోనే ఇవి ఋజువైనవి.


కాల్గేట్ మంచి నురనురమంటూ వచ్చేనురగ పళ్ళ సందుల్లోకి లోపలికంటా చొచ్చుకువెళ్ళి, అక్కడ కుళ్ళి పోయి ఉండే ఆహార పదార్థాల నలుసులను బయటికి గిలా వేస్తుంది. పళ్ళు చాలా చెడి పోడానికి, దుర్వాసన రావడానికి కారణం ఆ నలుసులే.

కాల్గేట్‌తో పళ్ళు తోముకోవడమంటే పిల్లలకు చాలా సరదా ఎందుకంటే దానినుంచి వచ్చే చాలా సేపు ఉండే పిప్పరమెంటు వాసనంటే వారు చెవి కోసుకుంటారు.

మీకు పళ్ళపొడి అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా ఇన్ని లాభాలూ ఉన్నాయి ......ఒక డబ్బా కొన్ని నెలలు వస్తుంది!

కాల్గేట్‌తో నిత్యమూ పళ్ళు తోముకొంటే.

- ✓ దంతక్షయం కాదు
- ✓ దుర్వాసన ఉండదు
- ✓ దంతాలు మల్లె పువ్వుల్లాగ ఉంటాయి



తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మరే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

★ ఏది ఘన విశేషం? ★

నుంచి వ్యాపారం అంత బాగుండటం లేదు! అతడు తరుచుగా వృత్తిరాల్లో ఆ సంగతి వ్రాస్తూంటాడు..."

"మీ శ్రీలక్ష్మి శకునంలో అంత విశేషం వుందన్న మాట"—అంది శ్యామలాంబ ఖచ్చి సంగా!

'మీరీలా మాటలతో దాటేస్తే లాభం లేదండోయ్! మీరు కోరుతున్న సంబంధం నిశ్చయం అవబోతున్నప్పుడు—మేం కోరుతున్న బహుమానం కూడా యివ్వాలి... తెలిసిందా! మా శ్రీలక్ష్మికి ఓ కాసు బంగారం కొని యివ్వండి ఏం...?"—ముసి ముసి నవ్వుతూ తాయారమ్మ అసలు విషయం బయటపెట్టేసింతో టే, చిద్విలాసమున్న మనస్సుతో "ఇది నే కోరుతున్న సంబంధం కాదండోయ్! మా వారికి నచ్చిన సంబంధం... ఏమయినా బాధలేదు. ముందుగా తాంబూలాలు పుచ్చుకోనివ్వండి... రేపు బుధవారం మీ అమ్మాయిని మళ్ళీ శకునానికి పంపించాలి సుమా......" అని అడిగింది శ్యామలాంబ.

"బహుమానం వచ్చేటప్పుడు దానికే"—తయారమ్మ నవ్వుతూండగా శ్రీహరిరావు గుమ్మం యెక్కాడు. అంతటితో ఆవిడ హడావిడిగా నిష్క్రమించింది.

*   *   *

బుధవారం రానేవచ్చింది...

ఆవుదయం శ్రీహరిరావు యిదివరలో అనుకున్న ప్రకారంగా పెళ్లి పెద్దల్ని తీసుకురావటానికి తాడేపల్లిగూడెం బయలుదేరాడు. కాలకృత్యాలూ—వేషభాషలూ పూర్తిచేసుకొని స్టేషనుకు వెళ్ళటానికి అతడు హడావిడి పడుతూండగా శ్యామలాంబ శ్రీలక్ష్మి రాక కోసం యెదురు చూస్తోంది. క్రితంటిదిన మే—తాయారమ్మకా సంగతి తెలియచేసినా—జాప్యం యెందుకు జరుగుతున్నదో శ్యామలాంబకు తెలియలేదు. తాయారమ్మ కోరిక ఆమె భర్తకు తెలియచేసిందికూడా!

శ్రీహరిరావు "బండి ప్రక్క స్టేషనులో కూసింది" అని కసురుకోవటంతో శ్యామలాంబ వడిగా తాయారమ్మగారింటికి వెడచింది. అప్పటికే శ్రీలక్ష్మికి తెములలేదు. "అవలే! మా అమ్మాయికి జ్వరంగా వుంది అక్కయ్యగారూ! ఏ దిష్టి తగిలిందో కాని రాత్రి అన్నం తినలేదు; నిద్రలేదు. మీ మాట తీసివేయలేక ఇప్పుడే నిద్రలేపాను...శకునాలయితే మట్టుకు యెదరికి పడితే వాళ్ళకు వెడతానుటండి?..." ఈలా తాయారమ్మ తనసొద చెప్పబోతూంటే.

"చెల్లెలుగారూ! మీ గోడంతా వినటానికిప్పుడు నాకు తీరికలేదు. అవతల బండికి టయిం అయిందిట ప్రక్క స్టేషనులో కూత వినపడింది. ఆయన హడావిడి చేస్తున్నారు. కొంచెం తొందరగా" అని ప్రాధేయపూర్వకంగా కోరింది శ్యామలాంబ.

ఏదో ఘనకార్యం చేస్తున్నట్లుగా ముఖం పెట్టి, ఎలాగయితే నేం మళ్ళీ అయిదునిముషాలకు శ్రీలక్ష్మికి నంగిరుస్తూలు, అలంకరణా చేసి, ముఖాన యింత బొట్టు పెట్టి 'అక్కయ్యగారూ! బహుమానం సంగతి మరచిపోకండిసుమా" అంటూ పంపించింది తాయారమ్మ! కానీ ఫలితం దక్కలేదు! ఈలోగా నే బండి వూరు చేరుతున్నట్లుగా శ్రీహరిరావు కూతవిని—ఆనాంటనే—దూరపు దారిఅయిన కుడివైపునుంచి తాయారమ్మ శకునాలకూతురు శ్రీలక్ష్మి ఎదురవస్తున్నా నిర్లక్ష్యంచేసి స్టేషనుకు దగ్గరదారిఅయిన తమ యింటి యెడంవైపునుంచి బంట్రోతు వీరాస్వామికూతురు నాగిని పేడతట్టతో, చిరిగిన బట్టలతో, నవ్వుతూ వస్తున్నా లక్ష్యంగా ముందుకు సాగిపోయాడు! శ్యామలాంబ "ఆగండి! ఆగండి..." శ్రీలక్ష్మి యెదురు వస్తోంది" అని వెనకనుంచి కేకలు వేసింది. కాని శ్రీహరిరావు వినిపించుకొన్నది లేదు.

శ్యామలాంబ యింటిముందుకు వచ్చి, విసురుగా నాగిని వంక చూసి: "సమయానికి నువ్వెక్కడ తయారయ్యావే"—అంది. నాగిని చిమిడి ముడుక్కుపోతూ: "మా అమ్మ... పేడ పోగేసుకు రమ్మందండం"టూ, నవ్వుకుంటూ ముందుకు సాగిపోయింది!

ఇంట్లో పనులు ఒకదాని తరువాత ఒకటి జరిగిపోతున్నా—శ్యామలాంబ మనస్సులో యేదో దిగులు ప్రవేశించింది! నాగిని శకునంగా రావటం ఆమె మనస్సును పిల్చి, పిప్పి చేస్తోంది.

*   *   *

మధ్యాహ్నం రెండుగంటల వేళ...

పరాధీనంగా మనస్సు వుండగా నే—భర్త చేసిన సూచనప్రకారం, వచ్చే పెళ్ళివారికి పెట్టడానికి శ్యామలాంబ మైసూర్ పాక్, కారప్పుబూంది తయారుచేసింది; ఇల్లంతా శుభ్రంగా సవరించింది. ఆ తరువాత రాధికను వసారాలో కూర్చుని జడవేస్తూండగా—తాయారమ్మ, శ్రీలక్ష్మితో అక్కడికి వచ్చింది. ఏ కారణంచేతనో ఆమె ముఖంలో కళాకాంతులు లేవు!

"రండి! చెల్లెలుగారూ! చివరకు అనుకున్నంతా అయింది! ఆ యిద్దరు కుర్రవాళ్ళల్లో యే వొకళ్ళు అల్లుళ్ళయినా చాలునని మురిసిపోయాను. శ్రీలక్ష్మి శకునంమీద గురివుంచుకొన్నా... కానీ"—శ్యామలాంబ బాధగా తాయారమ్మ కేసి చూసింది.


'ఆ.. నిన్నా నా పేడతట్టతో.. ఆ ముండ యెదుర్తో శకునం తప్పిందటగా... నే అప్పుడే అనుకొన్నాను"—అంది దుగ్ధగా తాయారమ్మ.

"దేనికయినా అదృష్టం వుండాలికదండీ! కాసు బంగారం యిప్పించడానికి మా వారిని వొప్పించానుకూడా—కాని యిలా అయింది! (పొద్దుటనుంచి నా మనస్సు తిన్నగా లేదు...ఏమిటో మాట్లాడు

55 వ పేజీచూడండి)

అన్ని కాలములలోను

ప్రతి దినము



సేవించండి.

దీనిని సోడా, చల్లని పాలుతో కలిపి తీసుకొనవచ్చును.

మీ ఆరోగ్యమును. జీర్ణశక్తిని. బలమును పెంచు రుచికరమైన పానీయము.

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.

—NVKR

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

2-3-1960 బుధవారం మొదలు
8-3-1960 మంగళవారం వరకు.

మేషం.

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీ దినసరి కార్యక్రమాలు ఆటంకాలు లేకుండా సాగిపోతూ ఉంటవి. బయటిమనుష్యులకు చేసిన వాగ్దానాలను నెరవేర్చుకోగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో సాధారణంగా శ్రమకనుపిస్తుంది. కాని, మీ గౌరవము, ఆదాయము క్రమంగా పెరుగుతవి. మీతో విరోధభావముతో వుంటున్నటువంటివారు మిమ్ములను అనుసరిస్తారు. అందువల్ల మొదట సందేహాలు వస్తవి. కాని నిదానంగా మనస్సుకు నెమ్మది కలుగుతుంది. ఉన్నత స్థితియందున్నటువంటి పెద్దమనుష్యుల స్నేహము, వారివల్ల సహాయము లభిస్తవి. ఆరంభంలో కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండక మానసికంగా ఆందోళన కలుగుతుంది. కాని భగవంతుని దయవల్ల త్వరలో నెమ్మదించగలదు. శుభకార్య ప్రయత్నాలకు అనుకూలమైన సమయం. బంధుమిత్రుల రాకపోకల వల్ల ఖర్చులు పెరగగల అవకాశాలున్నవి. 4, 5 తేదిలలో శుభవార్తలు తెలుస్తవి. ధనలాభం. విలాస కాలక్షేపాలు.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

గౌరవంకోసం పాటుపడగలుగుతారు. మీరుచేసినశ్రమ ఫలిస్తుంది. స్నేహితుల వల్ల గౌరవము కార్యసిద్ధి ఉంటవి. అయితే ధనం ఎంత వచ్చినా ఖర్చులు ఎదురుగానూ ఉండటంవల్ల బాధపడవలసి వస్తుంది. ప్రయాణాలు చేయవలసిన అవసరం కలుగుతుంది ఈ సమయంలో ఇతరుల నిమిత్తం విశేషంగా శ్రమ చేయవలసి వస్తూ ఉంటుంది. మీకు సహాయం చేస్తాను చెప్పిన మనుష్యులు సమయంలో తప్పుకోవటంవల్ల తాత్కాలికంగా ఇబ్బందిపడవలసివస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. వృత్తి ఉద్యోగాలలో మీ ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చుకోగలుగుతారు. ఇంతకు ముందు మిమ్ములను గురించి తప్పు అభిప్రాయంతో ప్రవర్తిస్తున్న వారు కొందరు యథార్థాన్ని గుర్తించి మీ మార్గాన్ని అనుసరించగలుగుతారు. వారాంతంలో మీకు ఏవిధంగాను సంబంధంలేని దండుగఖర్చులను భరించవలసి వస్తుంది. 2, 3 తేదీలలో మానసికంగా ఆందోళన, వస్తువులు పోగొట్టుకోవటం, అకస్మాత్తుగా దెబ్బతగలవచ్చు.

మిధునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

సాధారణంగా ఎవ్వరూ మీతో ప్రత్యక్షంగా విరోధానికిరారు కాని ఇంతకుముందు చాల స్నేహంగా ఉంటున్న మనుష్యులు కారణంలేకుండా మధ్యవారి మాటలు నమ్మి తటస్థంగా ఉండటంవల్ల ఆందోళన కలుగుతుంది. కుటుంబంలో మనశ్శాంతికి భంగం రావచ్చునని భావించవలసిన అవకాశాలు కనుపించి క్రమక్రమంగా

గ్రహస్థితి

కన్యలో రాహువు; ధనుస్సులో గురు శనులు, మకరంలో కుజ శుక్రులు. కుంభంలో సూర్యుడు, మీనకుంభాలలో బుధుడు వక్రగతి, మీనంలో కేతువు. మేష వృషభ మిధునాలలో చంద్రుడు.

అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. వృత్తి వ్యాపారాలలో మీ శక్తి సామర్థ్యాలను వినియోగించుకొని ఉన్నత స్థితికి రాగలందులకు ప్రయత్నిస్తారు. ఫలితంకూడా బాగుంటుంది. అయితే నిదానంగా అనుకూలిస్తవి. వ్యవహారరంగంలో అనుకూలత కలుగుతుంది. కాని ధనసంబంధమైన ప్రయోజనంమాత్రం మీరు అనుకున్నంతగా ఉండదు. బంధుమిత్రులవల్ల ఖర్చులు పెరుగుతవి. ఉత్తర దిక్కునుంచి ప్రతికూలవార్తలు వింటారు. తలపెటిన ప్రయాణాలు శుభంగానూ, సుఖంగాను జరిగే అవకాశాలు తక్కువ. వారాంతంలో నీచులతో కలహ ప్రసంగాలు రావచ్చు. 7, 8 లలో శుభపూర్వ కార్యాలు, సంఘంలో గౌరవం.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

బుద్ధిబలంతో అన్ని పనులు సాధించుకోగలుగుతారు. కొన్ని సందర్భాలలో మనస్సులో అసంతృప్తి కనుపిస్తున్నా నిగ్రహంతో వ్యవహరించటంవల్ల సంఘంలో ఉన్నతస్థితి లభిస్తుంది. తాత్కాలికంగా ధనలాభం కనుపిస్తుందని అనుకోవద్దు. ఒక ప్రక్క నష్టాలు, అపవాదులు వచ్చే సూచనలు కనుపిస్తున్నా, మీరు సమయానుకూలంగా సా[illegible]ంతో వ్యవహరించి విజయం పొందగలుగుతారు. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. ఈ సమయంలో ఖర్చులు అమితంగా పెరగవచ్చు. కాని సుఖసంతోషాలు లభిస్తవి. ఈ వారం ఆరంభంలో ఆరోగ్యం తాత్కాలికంగా లోపించవచ్చు. సాధారణంగా కలహప్రసంగాలు రాగల సమయం సత్యమైనంతవరకు నిబ్బరంతో ఉండటం అవసరం. కోర్టు కచేరీలలో అనుకూలమైన సమయం. వారాంతంలో విలువగల వస్తువులు కొంటారు. చాలా రోజుల నుంచి ప్రయత్నిస్తున్నా జరగని పనులు సులభంగా నెరవేరుతవి. 2, 3 లలో ఇష్టవస్తు ప్రాప్తి. ధర్మకార్యాలు, అకస్మాత్తుగా కలహ సూచనలు.

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ సమయంలో ప్రతిపని కొంతభారంగానే కనిపిస్తుఉంటుంది. మీ అంతస్తును కాపాడుకొంటు బంధుమిత్రులకు కూడా సహాయం చేయవలసి వస్తుంది. ఎంత ఓర్పు వున్నా ఏదో ఒకసమయంలో నిర్మొహమాటంగా వ్యవహరించవలసివస్తుంది. ఖర్చులు విశేషంగా కనుపిస్తవి. కాని అందుకుతగినట్లు ప్రయోజనం లేకపోవటంవల్ల మానసికంగా బాధపడవలసి వస్తుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించినట్లు కనుపించినా వెంటనే నిర్ణయాలు చేయలేకపోతారు. దైవకార్యాలు, నిరాటంకంగా జరుగుతవి. దైవకార్యాలు, ఆధ్యాత్మిక విషయాలు మొదలయినవాటియందు ఆసక్తి పెరుగుతుంది. కోర్టుకచేరీలలో శ్రమపడి అనుకూలం సాధిస్తారు. దూరమందున్నటువంటి బంధుమిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. ఆదాయం మీరు అనుకున్నంతగా పెరగదు. కాని ఇంతకుముందుకన్నా పెరుగుదలలో ఉంటుంది. 4, 5 లలో వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, అధికారుల పరిచయం.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

బాధ్యతలను మీరు తగ్గించుకుందామనుకుంటు ఉంటారు. కాని క్రమంగా పెరిగిపోతూ ఉంటవి. అయితే ఈశ్వరానుగ్రహం వల్ల చిక్కులుమాత్రం ఉండవు. శ్రమ తప్పదు. మీ ఆలోచనాశక్తి పెరుగుతుంది. ఆలోచించిన ప్రతిపనీ క్రమక్రమంగా కార్యరూపంలోకి వస్తుంది. మీ ఆరోగ్యం గురించి అశ్రద్ధగా ఉండవలసిన సమయం కాదు. ఆహారమునందు అయిష్టత శిరస్సుకు సంబంధించిన అవయవములయందు బాధ కనుపించే అవకాశాలున్నవి. ఇతరులకు మీరు

చెప్పినసలహా బాగా ఉపయోగిస్తుంది. అధికంగా ధన పెట్టుబడి పెట్టి చేయు పనులలో ముందుకొంచెం శ్రమకనుపిస్తుంది. కాని నిదానంగా ఉపయోగం పొందగలుగుతారు. బంధువులతో స్వల్పవిషయాలలో కలహ ప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. మీరు ఇతరులకు చెప్పినమాటను కాపాడుకోన గలుగుతారు. కాని చాలా శ్రమపడవలసి వస్తుంది. 2, 3 లల్లో కారణంలేని భయం, అధికారులతో కలహప్రసంగాలు. వృథా సంచారం.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇంతకుముందున్నటువంటిచిక్కులనుంచి క్రమక్రమంగా బయటపడగలుగుతారు. ఇతరులవద్దనుంచి రావలసినధనం సమయంలో చేతికివస్తుంది, శారీరకంగానూ, మానసికంగా కూడా ప్రశాంతత లభిస్తుంది. ఆదాయం విశేషంగా పెరిగినట్లు కనపించదు. కాని మొత్తంమీద ముందుకన్నా మేలుగా ఉంటుంది. మంచివారి సలహా, సహాయము లభిస్తవి. అనేకవిషయాలలో ప్రవేశించి ఉత్సాహంతో పనిచేయగలుగుతారు. కుటుంబంలోకూడా సుఖం లభిస్తుంది సంఘంలో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. మీ కార్యక్రమాలలో సంచారము శ్రమ అధికంగా కనుపించవచ్చు. దైవకార్యాలు అనుకున్న వెంటనే సులభంగా జరుగక పోవచ్చు క్రొత్తమనుష్యులతో పరిచయం లభిస్తుంది. వారం రెండవభాగంలో అదృష్ట సూచనలున్నవి. క్షణంకూడా విశ్రాంతిలేకుండా కార్యక్రమాలలో ప్రవేశించవలసి వస్తుంది. వాహనాలవల్ల గాని, ఆయుధాలు మొదలైనవాటి వల్లగాని బాధకలిగే అవకాశాలున్నవి. 2,3 తేదులలో కుటుంబంలో శుభకార్యాలు, వస్త్రాలంకార ప్రాప్తి.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

మనస్సులో చాలా కాలంగా ఉన్నటువంటి సందేహాలు తొలగిపోయి కార్యరంగంలో ప్రవేశించ గలుగుతారు. మీ నిత్య వ్యవహారాలలో ఏవిధమైన చిక్కులు లేకుండా సాఫీగా జరిగిపోతూ ఉంటవి. ఆదాయం మీరుఅనుకున్న దానికంటే బాగా ఉంటుంది. పదిమందిలో గౌరవం పొందగల సమయం. పటాటోపం నిమిత్తం ధనవ్యయం చేయవలసి వస్తుంది. మీతో పైకి మంచిగా మాట్లాడుతు మీ రహస్యాలను బయటకు లాగటానికిప్రయత్నించే మనుష్యులుంటారు. జాగ్రత్తగా ఉండండి. కోర్టుకచేరీలలో అనుకూలమైన సమయం. వృత్తివ్యాపారాలకు సంబంధించిన పనులలో మీ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుకో గలుగుతారు. కొన్ని సమయాలలో డబ్బుకు ఇబ్బంది పడవలసి వస్తుంది. కాని వెంటనే సర్దుబాటు అవుతూ ఉంటుంది. పిల్లల ఆరోగ్యం బాగుండదు. అధికారులవల్ల అపకారం కలుగుతుందేమోనని అనుకుంటారు కాని దేవునిదయవల్ల అటువంటిచిక్కు ఎంత మాత్రం ఉండదు. 2, 3 లలో అనారోగ్య సూచనలు పొరపాటువల్ల వస్తువులు పోగొట్టుకోవటం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రస్తుతం సుఖంమాత్రం తక్కువ. పేరు ప్రతిష్ఠలు బాగుంటవి. దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. మనస్సులో సందేహాలు బాధిస్తునే ఉంటవి కాని ఆయావిషయాలలో జరుగవలసిన పనులు యథాప్రకారంగా జరుగుతునే ఉంటవి. బంధువర్గంలోని వారి వల్ల ప్రతికూల సూచనలు కనుపిస్తవి. సంఘంలో మీ మాటకు అభ్యంతరం ఉండదు. పుణ్యకార్యాలు నిరాటంకంగా జరుగుతవి. మీ వృత్తి వ్యాపారాలలో ఎప్పటికప్పుడు శ్రమ చిక్కులు కనుపిస్తుంటవి. మీరు ధైర్యంతో ఉండటంవల్ల సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం అనుకూలంగా ఉండదు. విశేషప్రయత్నంతో జరుగవలసిన పనులు సకాలంలో నెరవేరుతూ ఉంటవి. సులభ ప్రయత్నంతో సుఖంగా జరుగవలసిన చిన్న చిన్న పనులు మాత్రం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ ఉంటవి. మీ ముఖ్య విషయాలలో ఇతరుల సలహా పాటించటం అంత మంచిదికాదు. చిక్కులకు దారితీయవచ్చు. 7, 8 లలో వ్యవహారజయం, అకస్మాద్ధన లాభం.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈ సమయంలో జరిగేపనులు కొత్త పద్ధతిలో ఉంటవి. ఆదాయం పెరుగుతుంది. ఇతరులవద్దనుంచి రావలసినధనం సకాలంలో చేతికివస్తుంది. ఇంతకు ముందు ఎటుతేలకుండా నిలచిఉన్న వ్యవహారాల్లో ఒకనిర్ణయం జరిగి అనుకూలం కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో చురుకుదనంతో సమయానుకూలంగా ప్రవర్తించి ఇతరులవల్ల మాటరాకుండా కాపాడుకో గలుగుతారు. ప్రస్తుతం ఆత్మీయులను సంతృప్తిపరచటం శ్రమకరంగా తోస్తుంది. వారం చివరికాలంలో మీ ఆరోగ్యం కొద్దిగా భంగంఅయ్యే సూచనలున్నవి. అందువల్ల మీ పనులకు విఘ్నంగాను చిక్కు ఉండదు. విలువగల వస్తువులు కొనే అవకాశాలున్నవి. పడమర ఉత్తర దిక్కులనుంచి వచ్చే వార్తలు లాభదాయకంగా ఉంటవి. అధికారులవల్ల అపకారం జరుగుతుందేమోనని అనుకుంటారు. కాని చివరకు ఉపకారమే జరుగుతుంది. ముందుగా ఎవ్వరికి ఏవిధమైన వాగ్దానాలు చేయటం మంచిదికాదు. 2. 3 లలో పుణ్యకార్యాలలో పాల్గొనటం. బంధువుల రాకపోకలు, వ్యవహార విజయం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

“కరవమంటే కప్పకుకోపం విడవమంటే పాముకుకోపం”, అనే సామెత ఈ సమయంలో అనుభవంలోకి వస్తుంది. ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించి ఎవ్వరిమాటనూ కాదనటానికి అవకాశం లేకపోవటంవల్ల చిక్కుపడవలసి వస్తుంది. మీ స్వకీయకార్య కలాపాలలోకూడా శ్రమకరంగా ఉంటుంది. కాని నిదానంగా ఒక మార్గానికి రాగల అవకాశాలున్నవి. ఇతరులతో కలిసిచేయు పనులలో శ్రమ కలతలు కనుపించి క్రమంగా నివృత్తి అవుతవి. స్నేహితులవద్దనుంచి కవ వార్తలు తెలియగలవు. వారం రెండవ భాగంలో పరిస్థితులు క్రమక్రమంగా అనుకూలించగల అవకాశాలున్నవి. మీ శ్రమ ఫలించి ఆదాయం చేతికివస్తుంది. సంఘంలో సన్మానం పొందగలుగుతారు. కుటుంబంలో కూడా సుఖసౌఖ్యాలు లభిస్తవి. మీమాటకు విలువ పెరుగుతుంది. సాధారణంగా అప్పులు చేసే ప్రయత్నాలు విరమించుకోవటం మంచిది. అధికారులతో కలహప్రసంగాలు రావచ్చు. 6, 7, 8 లలో పిల్లవల్ల ఆనందం. ధనప్రాప్తి క్రొత్తవారితో పరిచయం.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

అన్నివిధాలా ఉత్తమమైన సమయం. కుటుంబగౌరవం పెరుగుతుంది. తలవని తలంపుగా ఆదాయం పెరుగుతుంది. మీ నిత్య వ్యవహార వ్యాపారాది విషయాలలో మీ శక్తిసామర్థ్యాలు బాగా ఉపయోగపడుతవి. అధికారులవల్ల అనుకూలమైనసమయం. అనుకున్నప్రకారం ప్రయాణాలుసాగే అవకాశాలు లేవు. వారం ఆరంభంలో మీ ఆరోగ్యం లోపిస్తుంది. కాని మీ పనులకు విఘ్నంగాను ఇబ్బంది ఉండదు. విశేషంగా ఇతరులకార్యభారంవల్ల అప్పుడప్పుడు మీ స్వంతపనులలో కొంత ఆలస్యంమాత్రం కనుపిస్తుంది. అప్పులు ఇవ్వటం, పుచ్చుకోవటంవంటి పనులలో ఎవరితో ఏవిధంగా వ్యవహరించటం మంచిదో ఆలోచించుకుని ప్రవేశించవలసి ఉంటుంది. తొందరపడి అందరిని నమ్మవద్దు. మీకు సంబంధంలేని పనులలో ప్రవేశించటంవల్ల అపవాదులు రాగల అవకాశాలున్నవి. 4, 5, 6 లలో పెద్దలతో మైత్రి. వృత్తిలో అనుకూలత. ధనలాభం.



వనితాలోకం

అతివలు-ఆక్షేపణలు

చిత్రపురాధ

ఇంతవరకు చాలమంది అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. చాలమటుకు ఎక్కువగా పట్టణ వాతావరణంలోని యువతులను గురించి, వారిపై మగవారి ఆక్షేపణలు వ్రాశారు కాని మామూలుగా మన సంసారాల్లో అతివలు చేసే ఆక్షేపణలూ కొంచెం బాధగానే పరిణమిస్తున్నాయి. మగువల ఆక్షేపణలు మగవారివాటిని మించుతున్నాయి.

పట్టణాలలోను, పల్లెలలోనుకూడా, రూపురేఖలూ, కట్టూ బొట్టూ, వేషభాషలూ, పనిపాటలూ, మొదలైనవాటిపై నేటి అతివల ఆక్షేపణలకు హద్దూపద్దూ లేకుండా వుంది. ఇలాంటి ఆక్షేపణలు చేసి ఎదుటివారి మనస్సును నొప్పించినంతమాత్రాన వారికి ఒరిగేదిలేదు. కాని కలతలు పుడతాయి.

ప్రతీ విషయంలోనూ వంక పెట్టి అనవసరంగా తోటిస్త్రీని అసమానూ ఆక్షేపిస్తూంటే మూర్ఖత్వం అనిపిస్తుంది.

మనవాళ్లు సాధారణంగా ఎవరింట్లోనో మాటవరస పెట్టో, నలుగురూ కల్సుకున్నప్పుడో, వాళ్ళవరో ఏరికోరి చేసుకున్న కోడలికి చిన్నికళ్లనో, నల్లగా వుంటుందనో ఆక్షేపిస్తారు.

"అవును గాని వాళ్లమ్మాయికి రూపా? రేఖా? విలాసమా? ఎవరు చేసుకుంటాడో గాని..." అంటారు. మళ్ళి ఇలా అన్నవాళ్ళ ళ్ళల్లో అందరూ అందగత్తెలే అనుకోకండి కాకపోయినా ఆ పిల్ల రూపురేఖలు ఆమె కల్పించి తెచ్చుకున్నవా?

'అసలే అమాత్రం; అందులో పిల్లలుపుట్టిన తర్వాత మరీఅసహ్యంగా కొంగలా పొడుగ్గా తయారైంది!" ఆమె కావాలనే పొడుగ్గైందా? అన్ని దిద్దుకుని బాగుగా వుందామన్నా మన చేతిలో పనికాదు.

కట్టూ - బొట్టూ

ఇషం లేకపోతే 'అదేమిటే బాబూ— అంత షోకూ అంతలా కిందదాకా కోడ్డిడున్నూ కట్టుకోకపోతే ఆచీర కాస్తంత పైకి కడితేనే అందంతక్కువా? ఆ బొట్టేమిటే–! షోకు మరీ మండిపోతోంది' అంటూ ఎదుటివారమ్మాయిను తేలిగ్గా అనేస్తారు.

ఇప మెనవాళ్ళు ఇంకా ఇంకా షోగ్గా కట్టుకుని మా రెమ్మల్లా అంతంత పెద్దపెద్ద బొట్లతో, సినిమా స్టార్లని అనుకరించినా అది షోకు కాదు. లక్షణం.

సరళ సలహా!

సోదరి అనూరాధ రాసిన విషయాలు చూస్తుంటే యీరోజుల్లో ఒంటరితనం, వనవాసం మేలనిపిస్తున్నాయి.

అనూరాధ అపరాధాలు లెక్కపెట్టబోయింది. అది సాధ్యమా? కాగా ఈ డైరీవల్ల మరెన్ని కల్లోలాలు వచ్చినా రావచ్చు.

మొత్తానికి కుటుంబంలో ఓ నోటదురుసు చేతి దురుసు మనిషి అవాకులూ చవాకులూ రాశాడని పిచ్చిపిల్ల అనూరాధ వాటికి నకలు రాసి చూపెట్టాలనుకుంది. దాంతో ఇద్దరి స్వాగతం పరగణం అయింది. గతం గతః.

అయినా అందర్నీ ఇలాటి డైరీలు రాయమనటం లేదు అనూరాధ. అంచ్చెలని దూరంగా వుంచి చిన్న పంస్కృతిని కాపాడుకోమంటుంది

'మంచాళ్లట్టి వెధవాయిలో యీ' అన్న గిరీశం మాటలో నిజానికి అనూరాధ డైరీ గీటురాయి. కొందరికి నల్లమంట అయినా 'మనలో వెధవాయిత్వం మరపించే పాఠం!' అనూరాధ మాట!

వేషభాషలు

"ఏమండీ! మీఅమ్మాయి స్నేహితురాలు ఒస్తుంది చూశారూ—ఆ అమ్మాయికి పెళ్ళయిందా? అదేమిటండీ! మరీ విపరీతం. ఆ రెండు జడలూ - ఆ వేషం ఆ కబుర్లూ- ఆ అల్లల్లాటా అదిమాస్తే కుర్రకున్నదానిలా కనిపించదు' అని మా అమ్మతో పీతమ్మగారంది. అలా అన్న కొన్నాళ్ళకే ఆ అమ్మాయినే-వాళ్ళ తమ్ముడే-కొనాలనే-చేసుకున్నాడు!! ఇప్పుడు ఎవళ్ళని ఆక్షేపించడం మానిందా! అని కాదు. అంత ఎక్కువగా, అనవసరంగా, అస్తమానూ- అందరినీ తెగ ఆక్షేపించకూడదన్న సంగతి ఆవిడకి తెలిసొచ్చింది.

పాటలు - మాటలు

ఆక్షేపణలు చేసే అతివలముందు పాడితే ఇక చెప్పక్కర్లేదన్నీ. పాడడమే భయం. ఇలాటి వారిముందు మాట్లాడితే ఒక గొడవ మాట్లాడకపోతే ముంగితంటా! ఎక్కువగా కబుర్లు చెపితే వాగుడుకాయ అనీ, లేకపోతే ముంగిమూషాణమనీ ఆక్షేపిస్తారు!!

పని

ఈ పైనవన్నీ ఒకయెత్తు పని ఒక్కటి ఒక యెత్తూను. ఈ పనులమీద ఆక్షేపణ చేసేవారు రకరకాలుగా వున్నారు. ఓ రకం వాళ్లు ఎప్పుడూ ఇతరులని ఆక్షేపిస్తూనే వుంటారు. ఇలాటామె మా ఇంటావిడ. తెల్లవారిం దగ్గర్నుండి అందరితోను మా ప్రక్కవాటామె ఉద్యోగం చేసుకుంటోంది లెండి) అంట్లుబాగా తోల్చుకోదని, పనిమనిషే గంటెంట్లో కళ్ళి అన్నీ సవరిస్తుందనీ, మడి, తడీ లేదని అంటుంది.

ఇంకొక రకంవారున్నారు. వాళ్లు పని చేసుకోలేరు. ఇంకొళ్లు చేస్తేనచ్చరు. చేసుకో

(43 వ పేజీ చూడండి)

లేనిపోని వదంతులు!

(వదంతులు! వదంతులు!!

ఎంతవాళ్ళదగ్గరనించీ వదంతులూ, వాటిప్రచారమూనూ! ఇటు వర్తమానం-అటు భవితవ్యం ముందు నుయ్యి వెనుకగొయ్యి ఈవదంతులలో-

మన సంసారాల్లో ఈ వదంతులు పుట్టించే, ప్రచారంచేసే వ్యక్తుల్ని గట్టిగా అభిశంసించడం ఎంతయినా అవసరం.)

పాప పుట్టినరోజు పార్టీ జరుగుతోంది. పిలిచినవాళ్ళంతా వస్తూ పోతున్నారు. నేనూ ఇంకొందరు ఫ్రెండ్సూ ఓ ప్రక్కగా కూచున్నాం. ఇంటి గృహలక్ష్మి సరదాగా మాట్లాడుతోంది. దగ్గరగా ఏవో మాటలు వినిపించేసరికి అటుతిరిగాము. నలుగురయిదుగురు ఆడవాళ్ళు చేరి పైకి వినీవినిపించనట్లు గుసగుసలాడుతున్నారు. కానివాళ్ళ మాటల్లోని ప్రతీ అక్షరం మాకు వినపడుతోనేవుంది. ఒకావిడ అంటోంది 'ఆ జానకి లేదూ! ఎర్రగా బక్కపలచగా వుంటుందీ! అదేదో ఆఫీసులో ఉద్యోగంకూడ చేస్తుందీ. ఆపిల్ల-టా రెండు వారాల్నుంచీ కనిపించడంలేదట' అంది. 'ఇంకేం! ఏదో జరిగే వుంటుంది' అంది వేరొకావిడ. 'నీ కింకా తెలియదూ ఆపిల్లట ఎక్కడికో-ఎవరితోనో-పారిపోయిందట' "... ఆఁ! నిజమే! ఏం లోకం! ఏం లోకం" అంటూ మిగతా వాళ్లు బుగ్గలు నొక్కుకుంటూ తలలాడించారు.

'అదా సంగతి. ఆవేళ ఆపిల్లతల్లి వాకిట్లో కుంచుంటే-ఏమండీ! అన్నాం - అమ్మాయి కోసమమ్మా! ఇంకా రాకపోతేనూ' అంది. ఇంకేంవస్తుంది. ఆకాడిపిల్ల ఎక్కడికో పుడాయిస్తేనూ అంటూ మూతి ముచ్చటగా మూడు వంకర్లు తిప్పి. 'ఊరుకుందురూ! మనకెందుకు: ఎవరేం గడ్డికరుస్తే...' అని మరో ఆవిడ అందుకుంది.

వాళ్ళ సంభాషణల్ని విని తెల్లబోయాం. జానకి! జానకినిగురించా వాళ్లిలా నీచంగా మాటాడుకొనేది. పాపం, జానకి! తన మానాన, తను వచ్చిపోయే జానకి! ఎవరికేసీ కన్నెత్తి చూడని జానకి! జానకి రెండువారాల్నుండీ కనుపించని మాట నిజమే. కాని జానకి ఇలాటి నీచపు పని చేస్తుందా! ఎలాంటి వదంతి లేవదీసారు. పైకి ఏమనలేక మనస్సులో బాధపడుతూ కూర్చున్నాం. గుమ్మందగ్గర చప్పుడయింది. ఎవరో వస్తున్నారు. చూద్దుము గదా! జానకి! ఆఅమ్మలక్కల సంభాషణలోని సారాంశాన్ని ఛిన్నాభిన్నం చేసి వేసూ జానకే వస్తోంది చిన్న చెల్లాయిని చేత్తో పట్టుకొని. మమ్మల్ని చూసి నవ్వు ముఖంతో మా దగ్గరకు వచ్చింది. అమ్మలక్కలు జానకిని నఖశిఖపర్యంతమూ పరిశీలించి చూస్తున్నారు పులుకుపులుకున.

'ఏమమ్మా! జానకీ! ఎక్కడకెళ్లావు! ఈమధ్య కనిపించడం లేదు, అంది గృహలక్ష్మి. 'ఆఫీస్ స్టాఫ్ అంతా ఎక్స్‌కర్షను వెడుతూంటే మా లేడీస్ స్టాఫ్‌కూడ వాళ్లతో వెళ్లామండీ! అజంతా, ఎల్లోరా, తాజ్ అన్నీ చూచి వచ్చాం.' అంది సంతోషంగా. జానకిమీద అలాంటి అసహ్యమైన వదంతిని లేవదీసి చాటుతూన్న ఆ అమ్మలక్కల్ని చూస్తుంటే అసహ్యమేసింది. వాళ్ళముఖాలు వెలవెల బోతున్నాయి. వాళ్లు ఊహించినది జరగలేదని కాబోలు వాళ్ళ దుగ్ధ. గప్‌చుప్‌గా జారుకున్నారు. ఇంటి ఇల్లాలు వాళ్లకేసి చిరాకుగా చూసింది. 'ఛీ! ఛీ! ఎంత రూమరు పుట్టించారు. వీళ్ళకేం పోయిందో' అంది కోపంగా. జానకి తెల్లబోయి 'ఏమిటండీ అంటున్నారు ఎవర్ని! అంటోంది.

ఆవిడ చెప్పింది. 'నీ వల్లా వెళ్ళావో లేదో జానకీ, ఎలాంటి వదంతులు పుట్టాయని. నీవు ఎక్కడికో పారిపోయావని - ఎక్కడో వున్నావని." నేను గాబరాగా జానకికేసి చూశాను, ఏమనుకుంటుందో అని. కాని జానకి ఇలాంటి గాలికబుర్లకు జడిసిపోయే పిరికిది కాదు. జానకి ఒక్కనిమిషం మౌనంగా కూర్చుండిపోయింది. తర్వాత చిరునవ్వు నవ్వింది. "ఎంత చులాగ్గా కథలల్లేస్తారండీ ఇంకానయం, మళ్ళీ వారంకూడా వుంటే ఇంకా ఏం పుట్టించేవారో!" అని మళ్లానవ్వేసింది. కాని అంతర్లీనంగా వేదనాఛాయ ఆమె కళ్లల్లో నీడలా కనిపించి మాయమైంది. అందరం మౌనంగా కూర్చుండిపోయాం.

కొందరికి ఇతర్ల మీద ఇలాంటి వదంతులు పుట్టించడం, వాటిని ప్రచారం చేయటం హాబీ అనుకుంటాను. ఈ వదంతులమూలంగా—లేక నీలాపనిందలమూలంగా అవతలివారు బాధపడుతూంటే చూచి, 'హాయ్ హోయ్' అంటూ ఆనందించడమే వారికి వినోదమనుకుంటారు. ఇలాంటి రూమర్లు ప్రచారంచేయడం కొందరు ఆడవాళ్ళకి ఉగ్గుపాలతో పెట్టినవిద్య. వీధి వీధికీ ఇలాంటి వదంతులు మోసుకుపోయే అమ్మ(లక్క)లక్కడక్కడా వుంటుంటారు. ఈవీధి చివరనున్న తులసమ్మ, ఆవీధి కొసనున్న రాధమ్మ, మధ్యలోవున్న మరిణమ్మ పోగయి ఈ వదంతులను ఊరూరా వ్యాపింపజేసే మహత్తరబాధ్యతను తమ భుజస్కంధాల మీదున్నట్లే భావించి-కష్టపడి అన్ని గృహాలకు-స్త్రీకేంద్రాలకు తిరిగి—తిరిగి—ఈ వార్తలు ప్రసారం చేస్తుంటారు. — వ్యాఖ్యానాలు చేస్తుంటారు. రేడియో శబ్దతరంగాలకన్నా ఈ వార్తలు అతివేగంగా ప్రసారం చేయబడుతుంటాయి. అవునుగానీ! ఇది మీకెవరు చెప్పారు అనండి! నాకు పక్కింటి పార్వతి చెప్పిందంటారు. పార్వతి అంటుంది నాకు తులసమ్మ చెప్పిందంటుంది. తుల

బి. ప్రేమలీల

ఎప్పుడూ ఇంతే—22 శంకర్.



★ లేనిపోని వదంతులు ★

వమ్మకి—రమణమ్మ... రమణమ్మకి— దేవుడమ్మ...మరి ఆ దేవుడమ్మకి ఎవరు చెప్పారో-ఆ దేవుడికే తెలియాలి; ఈ భూప్రపంచంలో మనకు చచ్చినా ఆ మొదట చెప్పిందెవరో మనిషిరూపంలో కన్పించదు!

ఏదో చిన్న కంటిమీటరు మేర కబురు ఆధారంగా దొరుకుతుంది ఇలాంటివారికి. దాన్ని ఊతగా పెట్టుకొని 'ఇదుగో పులి!' అని తులసమ్మంటే ఆఁ! ఆఁ! అదిగో తోక! అని ఎల్లమ్మ అంటుంది.' మరి: అదిగో మొండెం అని పుల్లమ్మ అందుకుంటుంది. ఇలా తలా—తోకా—మొండెం—లేని పులి లాంటి కల్పనని ఊరులోని అమాయకుల మీద వదిలి వాళ్లుమాత్రం ప్రక్కకి తప్పుకొని 'చోద్యం' చూస్తుంటారు.

ఈ వదంతుల ప్రచారం ఒకోసారి మరీ గమ్మత్తుగా వుంటుంది. ఒకసారి ఒకావిడకు మెల్లకన్ను పిల్లవాడు పుడితే అది రెండు వీధుల అవతలి కెళ్ళేసరికి ఒంటికన్ను కుర్రవాడిగా మారిపోయాడు. ఒకసారి కాలు బెణికి వాచి నేను బాధపడుతూంటే, ఒకావిడ వచ్చి 'నిచ్చెనమీంచి పడ్డావుట. ఎంత ఎత్తుమంచీ' అంది. నేను తెల్లబోయాను. నేనే - నిచ్చెనమీదనుంచే - పడిపోవటమే! ఊహించేసరికి కళ్ళు తిరిగినట్లయింది. మీ కెవరు చెప్పారండీ! అన్నా. ఆ! ఆ! ఆ చుక్కమ్మ చెప్పిందిలే! అంది. నా కప్పుడు జ్ఞాపకం వచ్చింది. మెట్లమీద కాలుజారి జాయింట్ బెణికిందని చుక్కమ్మతో చెప్పాను. ఆ వార్త ఈవిడదగ్గర కొచ్చేసరికి ఈ రూపాంతరం పొందింది.

ఇలాంటి రూమరయితే పరవాలేదు. ఒకసారి నవ్వేసి పూరుకుంటాము. కాని జానకిమీద బయలుదేరిన వదంతుల్లాంటివే మనస్సును పాడుచేస్తాయి. ఆ తర్వాత - తర్వాత - అసలు విషయం తేలి ఈ వదంతులన్నీ నీటిబుడగల్లా పుటుక్కున పేలిపోయినా - వాటి తాలూకు ఛాయలు మాత్రం మనల్ని వెంటాడుతూ - బాధపెడుతుంటాయి. ఆ స్మృతులన్నీ మన మెదడుల్ని పురుగులా దొలిచివేస్తుంటాయి. ఈ లేనిపోని వదంతుల మూలంగా— నీలాపనిందల మూలంగా నూరేళ్ల జీవితం నాశనం అయినవారు ఎంతమందో! ఇలాంటి వదంతుల్ని గుడ్డిగా నమ్మేసి ఇది నిజమా కల్పనా! అనే విచక్షణాజ్ఞానములేక ప్రవర్తించడం మూలంగా ఎన్నో, స్త్రీ జీవితాలు కన్నీటిమయం అంధకారబంధురం అవుతున్నాయి. ఈవిధంగా నిండుజీవితాలను నిలువునా నాశనం చేయటంవల్ల ఆ వదంతులు ప్రచారం చేసేవారు బావుకొన్న దేమిటో? ఆ వార్తలను నమ్మినవాళ్లు మాత్రం గుడ్డిగా ప్రవర్తించి జీవితాలను నాశనం చేసికుంటున్నారు.

పబ్లిక్ ఫిగర్స్‌గా పేరుగాంచిన వ్యక్తుల మీద పుట్టే వదంతులు కూడా చిత్రంగాల గమ్మత్తుగా వుంటాయి. ఈ వదంతుల్నే మీ వారు కేరి చేయరనుకోండి. ఈ వదంతులతో నిండిన పత్రికల గిరాకీ ఎక్కువగా వుంటుంది. ఇక సినీతారలగురించి రూమర్లు చెప్పనక్కరలేదు. ప్రత్యేకం వాటికి ప్రాధాన్యం ఇచ్చే పత్రికలు కొన్ని వుంటాయి. వాళ్ళనిగూర్చి రూమర్లుగల సంగతులు పైకి చెప్పుతూ పత్రికలమ్మే వ్యాపారాళ్ళని చూస్తుంటె నవ్వొస్తుంది. ఇక రాచకుటుంబాలకు చెందిన స్త్రీపురుషులు కాస్త పోషల్‌గా తిరిగేసరికి వళ్లనిగురించి పెళ్లి తాలూకు రూమర్లు బయలుదేరి వాటిని పత్రికల్లో హెడ్ లైన్స్‌తో నింపేస్తుంటారు. 'ఏమీ లేదు. మిత్రులం' అని వాళ్ళంటున్నా, ఈ వదంతులు అలా అలా-పాకిపోతూనే వుంటాయి.

ఎలాంటి వదంతులు పుట్టినా - అవి జీవితాల్ని వ్యక్తుల ఉజ్వలభవిష్యత్తును అరికట్టేవిగా ఉండకూడదు. అన్యాయంగా పనికిమాలిన వదంతుల్ని అమాయకుల మీద వేస్తూ తాము సంతోషించే రాక్షసహృదయులు అక్కడక్కడ కనిపిస్తుంటారు. ప్రతి విషయాన్ని విశాలహృదయంతో పరిశీలించే ఉత్తమ సంస్కారమున్నా వారి కలవడ జేయాలి. లేదా అమ్మలక్కల సినిమాలో చివరి సీనులో అమ్మలక్కల్ని తరిమి తరిమి కొట్టినట్లు దూరంగా నన్నా తరిమి వేయాలి. లేకపోతే మనమున్నా ఇలాంటి వదంతులు పుట్టినప్పుడు వినకుండా గట్టిగా చెవులు మూసేసుకోవాలి. అంతకుమించి గత్యంతరం లేదు. ★

రీటా మీ కేశ సంబంధమైన సమస్యలను తొలగించును!

కేశములకు ఆకర్షణ చేకూర్చి నల్లగానూ, ఒత్తుగానూ పెంచును.

మనోహరమైన, నల్లని, నిడుపాటి కేశ సంపదగల శిరముకంటె అందమైనది వేరొకటి లేదు. దీనికి రీటాపై ఆధారపడండి....ఇంతేగాక ఇది బట్టతల, చుండ్రు, నెరయుట రానీయదు

రీటాను కొబ్బరినూనె లేక మంచి నూనెలోగాని కలిపి, బాగుగా ప్రతిదినం రాయండి.



ప్రతిచోటా దొరకును



రీటా అందమైన కేశములను పెంచును.

R.I-T6

వీటో కంపెనీ, మద్రాసు.

పాకశాల:

వెజిటబుల్ పలావు

20-1-60 వారపత్రికలో పి. లక్ష్మి (జబల్‌పూర్) గారు వెజిటబుల్ పలావ్, సూపులనుగూర్చి అడిగిన దానికి - వాటిని ఎట్లా తయారుచేయాలో తెలుపుతున్నాను.

కావలసిన వస్తువులు: బియ్యం 1 పావు శేరు, నెయ్యి 1 చటాకు (5 తు.), పెరుగు 1 అర్ధపావు, ఉల్లిగడ్డలు 2 పెద్దవి, నిమ్మకాయలు 2, పచ్చిమిరపకాయలు 7 పెద్దవి, ఉప్పు తగినంత, పసుపు ¼ టీ స్పూను, అల్లం చిన్నముక్క, వెల్లిగడ్డ 1. దాల్చినచెక్క, లవంగములు, ఏలకులు, సువాసనకొరకు.

కాయగూరలు: ఆలుగడ్డలు 1 చటాకు, వంకాయలు 1 చటాకు, చిక్కుడుకాయలు, చటాకు, (French Beans అయినా వాడవచ్చును.) పచ్చిబటాణి 1 చటాకు, క్యారెట్టు దుంపలు 1 చటాకు, టమాటోలు 1 చటాకు, పచ్చిమిరపకాయలు 2, కొత్తిమీరకొంచెము (అలంకరణకొరకు).

చేయువిధానము: ఉల్లిగడ్డల పొట్టు (తొక్క) తీసి శుభ్రముగా కడిగి పొడుగ్గా చీలికలుగా తరుగవలెను. పచ్చిమిరపకాయలు కూడ కడిగి పొడుగ్గా తరుగవలెను. కాయగూరల నన్నింటినికూడ శుభ్రముగా కడిగి తరిగి వుంచుకొనవలెను. అల్లము కడిగి పొట్టు తీసి అల్లము, వెల్లిగడ్డ నూరి వుంచుకొనవలెను.

పొయ్యిమీద కళాయిఉన్న గిన్నె కాని సిలుగిన్నె కాని పెట్టి నెయ్యిపోయవలెను. నెయ్యి బాగా కాగినతరువాత ఉల్లిగడ్డ ముక్కలను దోరగా వేయించి ఒక పళ్ళెములోకి తీసి వేరుగా పెట్టుకోవాలి. మిగిలిన నేతిలో అల్లము వెల్లిగడ్డముద్దను, పచ్చిమిరపకాయ ముక్కలను వేసి దోరగా వేయించాలి, పసుపుకూడా వేయాలి. తరువాత కాయగూరముక్కలను వేయాలి. కాయగూర ముక్కలు నేతిలో బాగా వాడినతరువాత పెరుగుపోసి. ఉప్పువేసి మూతపెట్టాలి. ఆ కూర బాగా మెత్తబడిన తరువాత దించి పెట్టుకోవాలి.

పావుశేరు బియ్యం అన్నం వండాలి. ఒక వెడల్పాటి గిన్నె (కళాయివున్నది) పొయ్యి మీదపెటి, టేబుల్ స్పూను నెయ్యివేసి అది బాగ కాగిన తరువాత ఒకవరుస అన్నము, ఒకవరుసకూర, మరల అన్నము, కూరయిట్లా ఇది ఒకవరుసా, అది ఒకవరుసా పెట్టుకుంటూరావాలి. వరుసలు పెట్టేటప్పుడు దాల్చినచెక్క, లవంగములు, యాలకులు (కాయలుగానే) వేయాలి. గిన్నెలో అన్నము కూర అంతా పేర్చి సన్నటి సెగమీద 5 నిముషములు ఉడకనివ్వాలి. తరువాత నిమ్మరసం పిండాలి. నిమ్మరసం పిండిన 5 నిమిషాలకు పలావును దించాలి.

ప్లేటులో పలావువుంచి దానిని వేయించిన ఉల్లిగడ్డముక్కలు, కొత్తిమీర ఆకులు పెట్టి, డైమండ్సు ఆకారములోగాని, పద్మము మాదిరిగా గాని మనయిష్టమువచ్చినట్లు అలంకరిస్తే చూడడానికి చక్కగా వుంటుంది. ఉప్మావాటిలాగ పలావును వేడిమీదతింటేనే బాగా అనిపిస్తుంది. పలావుతో ఏదైనా పచ్చడివుండాలి.

2. టమాటో సూప్

వెజిటబుల్ సూప్సులో నాకు టమాటో సూప్‌గూర్చి తెలుసు. అందుకని టమాటో సూప్ ఎట్లా చేయాలో వ్రాస్తున్నా:

కావలసిన వస్తువులు: టమాటోలు 1 పావు, ఉల్లిగడ్డ 1 పెద్దది, క్యారెట్టుగడ్డ 1, బియ్యంపిండి 1 టీ స్పూను, మిరియాలు 10, ఉప్పుతగినంత, పసుపు 1 చిటికెడు.

చేయువిధానము: ఎఱ్ఱగా పండిన టమాటోలను తీసుకోవాలి. వాటిని శుభ్రముగా కడిగి రసముతీయాలి. ఉల్లిగడ్డను, క్యారెట్టును తరిగి ఈ ముక్కలను టమాటోరసములో వేసి 10 నిమిషములు ఉడికించవలెను. తరువాత ఉప్పు, పసుపువేయాలి. బియ్యం పిండిలో కొంచెము నీరువేసి బాగాకలిపి దాంట్లో వేయాలి 5 ని||లయిన తరువాత మిరియముల పొడవేసి దానిని దించవలెను.

సోమంచి సత్యవతి.
వర్ధన్నపేట, (వరంగల్ జిల్లా.) ★

అతివల-ఆక్షేపణలు

(40-వ పేజీ తరువాయి)

లేకపోతే ఎవరైనా జాలిపడి ఆ పనిచేస్తే వంకలుపెట ఆక్షేపణ చేస్తారు.

ఇలాగే మాపిన్ని పరిస్థితి కూడా. ఇంట్లో వాళ్ళనే ఎగటివాళ్ళముందు ఆక్షేపించుతుంది. తను రోజూ నెమ్మదిగా నచ్చినట్లు చేసుకుంటుంది. ఖర్మం చాలక హడావిడి వంటవచ్చిన రోజుని చూడాలి అవస్థ. పోనీ అని ఎవరైనా సాయం చేద్దామని, కూరతరిగో బియ్యం కడిగో ఆ వున్న కూతుళ్లు కోడళ్లు చేస్తే వాళ్లని ఆ వచ్చిన చుట్టాలముందరే మంచీ-చెడ్డా తెల్సుకోకుండా ఆక్షేపణ చేస్తుంది. వీళ్ళతో అడుగడుగునా చిక్కే వస్తుంది. నెమ్మదిమీద చెప్పిచేయించుకోరు, ఆక్షేపిస్తారు.

ఏమీ లేకపోతే అన్నీ బావున్నా ఏవో వంక పెట్టి ఆక్షేపిస్తారు మరి కొంతమంది. వాళ్ళపని చూడబోతే మరీ అధ్వాన్నంగా వుంటుంది. ఇతరులు ఎడ్డిగా చేస్తారనీ, వంట బావుండదనీ, వంటంతా బావున్నా వడ్డన ఇలా చేస్తుందనీ, అలా చేస్తుందనీ ఆక్షేపించి నవ్వుతారు. మా తెలిసినావిడ ఆదరి అమ్మాయిలు పనులికి వంకలుపెట్టి పనులేరావని అనేది. వాళ్ళన్నయ్య కూతుళ్లు కుర్చీలు విరిగేటట్లు కూర్చుంటారని అత్తారిళ్ళకెడితేగాని పాట్లు తెలియవని అనేది. చివరికి ఆవిడ రెండో కూతురిని అత్తగారు దిగబెట్టి ఆరునెలలు వరకు పంపవద్దని వెళ్లింది.

ఎందుకోకాదు. పని తీరువుగా నేర్పమని, అంగుళే ముందూ వెనుకా చూసుకోకుండా ఆక్షేపించ కూడదు. ఎదుటివాళ్ళని ఆక్షేపించడం నేర్చుకుందిగాని తన కూతురికి తీరువుగా పని నేర్పలేకపోయింది.

తమాషా వాగుంటారు. వీరు వాళ్ళల్లో వాళ్ళని మనదగ్గిర ఆక్షేపిస్తారు. ఇంకోచోట కల్సి అంతా కలసి మనల్ని ఆక్షేపిస్తారు. మేమామధ్య ఓ పల్లెటూరికి బదిలీ నిమిత్తం వుండివచ్చాము. అక్కడ వాళ్ళు అపరహ్ణం దాటితే గాని తినరు. మాములుగా 10 గంటలకే తినేసన్నా చాటుగా చెవులమీద నుంచేవా ఆరకుండా తిని 'గుడిపాము'లా ఇంట్లోనే కూర్చుంటావని ఇలా వుంటావని అలా చేస్తావని పరుగుని పనే చెయ్యవనీ అంతా కలిసి ఆక్షేపించే వారట!

అసలు ఆక్షేపించడం ఆడవారిలోనే ఎక్కువగా వుంటుంది. ఎందుకంటే తీరుబడి ఎక్కువగా వుండి సత్కాలక్షేపం చెయ్యలేక. వాళ్ళతో సమానంగా వుండక పోయినట్లయితే అనుకోవచ్చు వున్నా వీరితీరే అంత.

ఇక కుటుంబాలలో ఎక్కువగా ఆడబడుచులూ, మరదులూ క్రొత్త కోడలిని ఆక్షేపణ చేస్తారు. కొంచెం ఊరుమోతుతనం వారయితే కష్టం. లేకపోతే తేలిగాతీసి పారేసి వాళ్ళతో పాటుగా కాలక్షేపం చేసే భాగ్యాలేదు. ఆక్షేపణకి ఒక అర్ధం వుంది.

కాని పైగా అందరినీ అనవసరంగా ఆక్షేపణలు చేయడం అన్నివేళలా అంత శ్రేయస్కరం కాదు. ఇలా రాశానంటే నన్నాక్షేపించే వారెంతమందో? ★



ముస్తాబు ద్రవ్యముల చరిత్రలో ఇంతవరకు తయారుకాని కొంగ్రొత్త ఫేస్ పౌడర్లు!

గోకుల్ శాంటోల్ టాయిలెట్ పౌడరు :

శుద్ధమైన చందనపు చెక్కల పొడరుతో (మైక్రోనైజ్డ్) చాల శ్రేష్ఠమైన టాల్కుం చేర్చబడి, తయారుకాబడిన పౌడరు. మీ ముఖ కాంతిలో పెరుగు చూపుట, చెమటను అపుట, చాలకాలము పావన యుండుట దీని ముఖ్య విశేషములు. చెమట పొక్కులను ఆపుచేయును,

గోకుల్ శాండల్‌వుడ్ టాయిలెట్ పౌడరు :

శుద్ధమైన చందనపు చెక్కలనుండి తయారుకాబడిన పౌడరు. ఫేస్ పౌడరులకు వలయునంత సున్నితము చేయబడినది.

గోకుల్ బ్యూటీ పౌడరు :

పరిశుద్ధమైన వేపపుకొమ్ముల నుండి తయారుకాబడిన పౌడరు. వివిధ ఛాయలలో గలదు. మీ ముఖవర్చస్సును పెంపొందింపజేయును. క్రిమి సంహారక సంబంధమగు వస్తువు గుణములు గలది. దీని సువాసన గంటలతరబడి నిలచియుండును.

టి.యస్.ఆర్ & కో., కుంబకోణమ్

C.L. Mani

ఆన్వేషణ

(30-వ పేజీ తరువాయి)

విడిస్తే గోపీ పూర్తిగా రాత్రింబగళ్ళు శివరాంకు చాకిరీచేస్తూ కాలం గడుపుతున్నాడు.

శివరాం చదివి ప్రక్కనపెట్టిన ఉత్తరాల తోటి లాయరుగా తానూ చదవి తీరాలని కుర్చీలోకి గెంతి కూర్చుని, తీవిగా ఉత్తరాల వైపు చూస్తోంది నల్లపిల్లి.

శివరాం సరదాగా ఒక ఉత్తరం విప్పి దాని కళ్ళముందు త్రిప్పాడు. కళ్ళు మిటకరించి, తలత్రిప్పి, ఉత్తరంలో సలహాలు న్యాయశాస్త్ర రీత్యా పసందుగా లేవంటూ 'మ్యావ్' మంది నల్లపిల్లి.

శివరాం ఫక్కున నవ్వాడు.

'మిస్టర్! శివరాం!' రాజారావు తారాజువ్వలా లోపలికి దూసుకుంటూ విసురుగా వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

'ఓహో లాయరు మిత్రమా!...నమస్తే!' చక్రవర్తి తన సహజ మందస్మితం చేసుకుంటూ, కాళ్ళు ఈడుస్తూవచ్చి వాలు కుర్చీలో ఒరిగాడు. నల్లపిలి మ్యావ్ మంది.

శివరాం నల్లపిల్లిని తనతో కలిసి పని చేస్తున్న మరొక లాయరుగా పరిచయం చేశాడు. రూపురేఖల్లో లాయరుగా కనిపిస్తున్న నలపిల్లిని చూసి, రాజారావు, చక్రవర్తి, నవ్వుకున్నారు.

'జంతువుల స్నేహం అపాయకరం మిత్రమా!'

చక్రవర్తి నల్లపిల్లిని దువ్వాడు.

'ఇది విశ్వాసంగల పెంపుడు జంతువు... కరిచే పిచ్చికుక్క కాదు!' నవ్వాడు శివరాం.

ఉదయం ఎనిమిదిగంటలకే వచ్చిన వారందరినీ చూసి శివరాం కొంచెం ఆశ్చర్యంలో మునిగాడు. ఏటాక్సీలో పదిరూపాయిలు ప్రొద్దున్నే అర్పిసి ఉంటారనుకున్నాడు.

'స్వామీ!... మన సంకల్పం ఈడేరింది!' నవ్వాడు రాజారావు.

శివరాంకు రాజారావు సంకల్పమేమిటో అర్థం కాలేదు. అతని మనస్తత్వమే చిత్రం. హఠాత్తుగా దారిలో కనిపించి తక్షణం తనతో రమ్మని, గమ్యస్థానం టాక్సీ కుదిర్చి, పెద్ద హోటల్లో ఫలహారం యిప్పించి, సిగరెట్టు త్రాగించి, టాక్సీ వాడిని పొమ్మని, టాంగా కుదిర్చి, ఏ పుస్తకాల దుకాణానికో వెళ్ళి రెండు పుస్తకాలు కొనుక్కొని, టాంగా వదిలేసి, గట్టుమీద కాస్సేపు నడిచి హఠాత్తుగా సందులోకి నడిచి, ఒక గుడి పూజారితో తాను అభిషేకం చేయించాలనే సంకల్పం చెప్పి, డబ్బు యిచ్చి బయటికి వచ్చి, సాంపు తినుకుంటున్నానంటూ, సమాధానం కోసమైనా ఎగురు చూడకుండా ఆటో రిక్షా ఎక్కి పోయే ప్రవర్తన చూపే రాజారావు లో ఏ సంకల్పాలు ఎప్పుడు ఎలా ఉద్భవిస్తాయో ఎవ్వరికీ అర్థం కాని విషయం అనుకున్నాడు శివరాం.

'బాబుగారు మోటారుసైకిలు కొన్నారు గ.... ఆ వాహనం మీద ప్రథమంగా మేమిద్దరం షికారీచేసి వచ్చాం .... యీ సాయంత్రం ఆనందంగా గడపాలని బాబుగారి ఉద్దేశ్యం!' చక్రవర్తి స్నేహితుని మనస్తత్వ వాఖ్యాతలా నిశ్చలంగా మాట్లాడాడు.

రాజారావు ఉత్సాహంగా వీధి వరండాలోకి గెంటాడు శివరాంను. నల్లపిల్లి కూడా ఆత్రుతగా పరుగెత్తి వీధి వరండాగోడ ఎక్కి క్రిందఉన్న మోటారు సైకిలు చూసింది శివరాంతో పాటు.

'మూడువేలు ఖరీదు! చిరునవ్వు నవ్వాడు రాజారావు గంభీరంగా.

ఏ గుఱ్ఱప్పందాలలోనో రాజారావుకు యీ సొమ్ము చిక్కి ఉంటవచ్చుననుకున్నాడు శివరాం. రాజారావుతో కలిసి పెరేడు మైదానాల ప్రక్క జరిగే గుఱ్ఱప్పందాలకు చాలాసార్లు వెళ్ళాడు శివరాం. ఎప్పుడూ తనకూ, రాజారావుకు, ధననష్టమే కాని లాభం కలగలేదు. చక్రవర్తి ఎప్పుడూ కానీ ఖర్చుచెయ్యకుండా లాభనష్టాలు చూస్తూ ఆనందించేవాడు. హఠాత్తుగా బుద్ధిపుట్టి బొంబాయి గుఱ్ఱపందాలు చూడడానికిపోయి అదృష్టంతో మూడువేలు తెచ్చుకున్నాడనుకున్నాడు శివరాం. ఇంత ఆలోచన ఎందుకని అడిగేవాడు కూడా.

'లేదు స్వామీ...ఈ సంకల్పం కలిగి అప్పుడే అయిదుసంవత్సరాలు దాటింది... ఎంతకాలం ఈ తీరకుండా ఉండడం... లాటరీల్లో గుఱ్ఱప్పందాల్లో వచ్చించిన సొమ్ము ఎంతో నీకు తెల్సుగదా...మనకు ఎప్పుడో అస్పష్టం ...టతేగుతుంది...అప్పుడు ...ను మెల్లి కాలక్షేపంగా బీచ్‌కిపోయి ఆనందిస్తా...కాని ఈలోపుగా మోటారు సైకిలు కావాలనిపించింది. నాలాంటి తిరుగుడుమనిషికి ముఖ్యమనిపించింది...ఒక ఎకరం పొలం అమ్మేసి, భార్యనగలు తాకట్టుపెట్టి కొనేశాను...మనకు కావలసిన ఆనందం జీవితంలో పొందకపోతే యీ ధనం విలువ ఏమిటి? రాజారావు తీవ్ర ఆలోచనలతో ముఖం చిట్లించాడు గంభీరంగా.

'బాబుగారిమాటల్లో అసత్యముందని ఎవరనగలరు మిత్రమా!' చక్రవర్తి శివరాంవైపు చూశాడు. రాజారావు పకపక నవ్వేశాడు. గోపీ స్నేహితులకు కాఫీ తెచ్చియిచ్చాడు. నల్లపిల్లికి ఒక చిన్న కప్పులో పాలు అందిచ్చాడు. శివరాం స్నేహితులతో పోటీగా నల్లపిల్లి పాలు త్రాగింది.

రాజారావు కాఫీత్రాగి జేబులోంచి నాలుటిక్కెట్లు తీసి యిచ్చాడు. ఒరిస్సా, కాశ్మీర్ దేశాల్లో నడుపుతున్న క్షయవ్యాధి నివారణ నిధికి ఏర్పాటుచేసిన లాటరీలో శివరాంపేరట నాలుటిక్కెట్లు కొన్నాడు రాజారావు.

'నా అదృష్టం లేకపోతే, జీవితంలో అభివృద్ధి కోరుతున్న నీకైనా అదృష్టం ఉండి తీరుతుందని నీ పేర టిక్కెట్లు కొన్నాను...బహుమతివస్తే నీదే సుమా...... నాది కాదు!'

నిస్వార్థంగా హాయిగా నవ్వేడు రాజారావు.

'బాబుగారి ఆజ్ఞతో యీటిక్కెట్టుకూడా యిస్తున్నా...అందుకో మిత్రమా! చక్రవర్తి తనచొక్కా జేబులోంచి మరొకటిక్కెట్టు అందిచ్చాడు శివరాంకు.

రాజారావులేచి ముక్కుతో సంగీతం సరిగమలు వాయిస్తూ నృత్యం చేశాడు ఆనందంగా. చక్రవర్తిలేచి నిలుచుని ఇంగ్లీషు పాటవిసిరాడు ఆంగ్లరీతుల్లో నృత్యం చేస్తూ. నల్లపిల్లి గబుక్కున క్రిందకుదూకి రాజారావును చక్రవర్తినిచూసి రెండుకాళ్ళ మీద నిలుచుని లీలగా ఆడింది.

తినడానికి భయమా?
హ్యాలెట్స్
మిక్శ్చర్
భోజనం తరువాత కల్గే కడుపు నొప్పికి సుస్థిరముగా నివారణ కలుగును.
పి. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
86/A వయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-3


అన్వేషణ

రాత్రి పది గంటలకు ... సుందరీమణుల మనోజ్ఞ నృత్యభంగిమల్లో...అమృతపానంతో ఆనందం...! వ్యాఖ్యానించాడు చక్రవర్తి రాత్రి చూడబోయే బాలే డాన్సు దృశ్యాన్ని.

శివరాం సంతోషంగా అంగీకరించాడు. ఎడతెగని కేసులతో న్యాయవాద వృత్తులు తగ్గించే తన మెదడుకు వినోదం కలిగి శరీరానికి విశ్రాంతి దొరుకుతుందని. 'ఆఫీసులకు పోవాలి...గుడ్ బై!' అంటూ చక్రవర్తి భుజం తట్టి ..మ్మగా విసుగ్గా నడిచి క్రిందకుపోయి మోటారు సైకిలు ఎక్కి వెళ్ళిపోగా రాజారావు చక్రవర్తితో.

హైకోర్టుకు వెళ్ళవలసిన సమయం ఆసన్నమయ్యింది. ఒక బీద వ్యవసాయదారుణ్ణి బెదిరించి అతని పొలంలో కొంతభాగం ఆక్రమించ ప్రయత్నించిన ఒక ధనిక గ్రామీణ ఆసామీపై వేసిన దావా గురించి నేడు తీర్పు యివ్వబడుతుంది. తాను వాదించవలసిన ఆఖరి అంశాలు నిర్ణయించుకున్నాడు శివరాం గబగబా.

రాజవ్వ వంట పూర్తిచేసి ఇల్లు తుడిచి, వరండాలోని పూలకుండీలలో నీళ్లు పోసి వెళ్ళిపోయింది. శివరాం స్నానాదికాలు పూర్తిచేసుకున్నాడు. గోపి వడ్డించాడు. దుస్తులు వేసుకుని శివరాం తయారుకాగానే, గోపీ డ్రైవరును పిలిచి కారు సిద్ధంచేయించి శివరాం తాను తీసుకువెళ్లవలసిన కాగితాలు ప్రత్యేకంగా పెట్టినవి తీసి అందిచ్చాడు.

కోర్టులో న్యాయమూర్తి గంభీరంగా తన తీర్పు వినిపించాడు. శివరాం తన కేసు నెగ్గాడు. ప్రతిపక్షాన వాదించే లాయరు వచ్చి శివరాంకు అభినందనలు తెలిపాడు. కేసు ఓడినా, నెగ్గినా, తనకు సుముఖమేనంటుందని ప్రతిపక్షం వకీలు సంతోషించాడు. విచారసూచకంగా ఎదురైన తనపార్టీతో తాను చేయవలసిన ప్రయత్నమంతా చేశానని, విధి తప్పింప ఎవరితరమంటూ నిష్క్రమించాడు.

కేసు నెగ్గినపార్టీ శివరాం దగ్గరచేరి రక్షించారన్నట్లు ఆనందంగా కృతజ్ఞతగా చేతులు జోడించాడు. 'బీదవాణ్ణి యింతకంటే యివ్వలేను.' అంటూ పదిరూపాయలు శివరాం చేతిలో పెట్టబోయాడు. శివరాం పరవాలేదన్నాడు. న్యాయం వాదించడమే తన కర్తవ్యం కాని, శ్రమఫలాలు దైవనిర్ణయాలన్నాడు శివరాం. పెద్ద ధనికయజమానులు తమవ్యవహారాలు చూస్తున్నందుకు యిస్తున్న ధనం పుష్కలంగానే ఉన్నప్పుడు బీదవాళ్లను దృష్టిలో కనికరించి, తగిన రీతినే శ్రమకు ప్రతిఫలం తీసుకోవడం భావ్యమనుకున్నాడు.

కారు ఇంటివైపు నడిపించాడు. దారిలో కృష్ణమూర్తి కనిపిస్తే, కారు ఆపి ఎక్కించుకున్నాడు శివరాం. కృష్ణమూర్తి నవయువక నాటకమండలి కార్యక్రమాలు వివరించాడు అరిగిపోయిన గ్రామఫోను రికార్డులా. మొన్ననే ప్రభుత్వం కోరితే గ్రామాల్లో నాటక ప్రదర్శనాలు జరిపామని, ఒకవారం క్రితం ఢిల్లీపోయి అఖిలభారత నాటకకళాపునరుద్ధరణ సంఘం కార్యవర్గం సమావేశానికి హాజరయివచ్చానని ప్రస్తుతం మరొక కొత్త నాయికను కలుసుకుందామని ఇలా వచ్చానని తన సహజ మందస్మిత ధోరణిలో వాక్రుచ్చాడు. ఎన్ని సంవత్సరాలు గడిచినా ఎన్నికలు జరిపించక తన పదవి నిలబెట్టుకుంటూ. నిత్యం కార్యదర్శిగానే కనిపించే కృష్ణమూర్తిలో నాటక కళోద్ధరణే కాక మరో అంతర్గత స్వార్థం లేదని మాత్రం అనడం అసంభవమనుకున్నాడు. ఏదినైనా కాలం మార్పులో చలనం, చైతన్యం లేక, ఎక్కడ అడుగిడినట్లుగా అక్కడే పాతుకుపోయి పరిభ్రమిస్తున్నారనిపించింది శివరాంకు. ఆచారి తనతో చీలి మరొక నాటకసంస్థ స్థాపించాడని భీమారావు చిన్నతవిక(?) పూర్తిచేసి కాలేజీలో లెక్చరరు పదవిలో ఉన్నాడని, శ్రీనివాసు ఆఫీసరుగా బాపట్ల బదిలీ అయిపోయాడని. హుస్సేన్ తబలీపూర్తిగా కంగా మారిపోయాడని జగదీశ్వర్ మునిసిపాలిటీ గుమాస్తా ఉద్యోగంలోనే అల్లాడుతున్నాడని, స్నేహితుల సమాచారాలు వినిపించాడు కృష్ణమూర్తి. అతన్ని యింటిదగ్గర వదిలేసి శివరాం గృహోన్ముఖుడైనాడు.

జమీందారుమిత్రుడు జమీందారుతో మాట్లాడుతూ "మీ ఇద్దరి కొడుకులలో ఒకడు రసికుడు, రెండోవాడు వేదాంతి అవుతాడు" అన్నాడు గ్యారంటీ ఇచ్చినట్టు.

"ఏం? ఎలాగా?" ప్రశ్నించారు జమీందారు.

"ఒకేయ్ తాజ్ మహల్ గురించి నీ వుద్దేశమేమిటని మీ పెద్దవాడిని అడిగితే" "అది ఒక ప్రేమికులచిహ్నం. మరుపురాని మధురగాథ" అని ఒకగంట లెక్చరు దంచేశాడు.

"అదే ప్రశ్న మీ చిన్నవాడిని అడిగితే" "అది ఒక సమాధి" అని వాగకున్నాడు అని సమాధానమిచ్చాడా మిత్రుడు

—నాగేశ్వరరావుబాబ్జీ
విజయవాడ.

ఇంటికి రాగానే శివరాంకోసం వేచి ఉన్నారు చాలమంది. భుజంగరెడ్డి శివరాంతో మాట్లాడి తన కంపెనీ లాయరుగా అతన్ని నిశ్చయపరచుకొని వెళ్ళిపోయాడు. గుమాస్తాలసంఘ కార్యదర్శి ఆప్తుడైన శివరాంతో కొందరి గుమాస్తాల దురవస్థలు చర్చించాడు. బంట్రోతుల సంఘం అధ్యక్షుడు శివరాంతో వారి కనీస కోర్కెలు తీర్చడానికి అవలంబించవలసిన పద్ధతులగురించి ప్రస్తావించాడు. టెలిఫోను మ్రోగింది. సాయంత్రం ప్రముఖులాయర్ల సమావేశం తనింట్లో జరుగుతుందని, రాబోయే అఖిలభారత న్యాయవాదుల సమావేశాలకు కార్యక్రమాలు నిర్ణయించాలని చంద్రశేఖరం మాట్లాడాడు ఫోనులో. తమ వివాద పరిష్కారాలకోసం వచ్చిన పార్టీలు తమ కేసులు చెప్పుకున్నారు శివరాంతో.

పులిగాడు వచ్చి క్రిందయిండ్లలోని తోటివారిగురించి కాస్సేపు మాట్లాడి, పిల్లలంతా సాయంత్రం ఆడుకొందుకు ఉయ్యాలలు మొదలైనవి అమర్చడానికి తమ పేటలో సన్నాహాలు చేయాలన్నాడు. వచ్చినవారితో కార్యాలుపూర్తి చేసుకుని తోటలునుంచి గోపి తెచ్చిన ఫలహారాలు సేవించి ఒకక్షణం మంచంమీదకుపోయి విశ్రమించాడు.

చిన్న కునుకుతీసి ముఖప్రక్షాళన చేసుకున్నాడు శివరాం. కేసులకాగితాలు కొద్దిసేపు పరీక్షించుకుని, సాయంత్రం సభలు, సమావేశాలు ముగించుకుని, రాత్రిభోజనం పూర్తిచేసి సూటు తొడుక్కొని, టై కట్టుకొని నీటుగా ముస్తాబయి, సెంటు ఘుమఘుమల్లో, తాంబూలం సుగంధంలో సిగరెట్టుపొగల కమ్మతనంలో ఆనందిస్తూ కూర్చున్నాడు శివరాం. ★

(ఇంకావుంది)

బాల సాహితి

నక్క యుక్తి

ఒక ఊళ్లో ఒక గొర్రెలకాపరి మంచి కుక్కను పెంచుతూండేవాడు. కుక్క విశ్వాసంగల జంతువుగదా? యజమాని వెంట ఎక్కడికి పడితే అక్కడికి వెళ్తూండేది. గొర్రెలు ఎటూ పోకుండా కాపలా కాస్తూండేది. తోడేలూ, నక్కవంటివి రాకుండ ఇంటికి కాపలా కాస్తూండేది.

ఒకరోజున గొర్రెలకాపరి సంతకు వెళుతూ కుక్కను వరండాలో ఓ గుంజకు మంచి తాటితో కట్టేసి వెళ్లాడు. వెళ్లేముందు కుక్క తినడానికని ఓ పళ్లెంనిండా అన్నమూ, మాంసమూ పెట్టి వెళ్లాడు.

గొర్రెలకాపరి అటు వెళ్లగానే ఆ యింటిదగ్గరికి ఓ నక్క వచ్చింది. కుక్కముందున్న అన్నం పళ్లెం చూచేప్పటికి నక్కకు నోరు ఊరింది. మరి కుక్క భౌభౌమని మొరుగుతోంది. కాళ్లు ఎత్తుతోంది. దాన్ని చూస్తేనే భయమేస్తోంది నక్కకు.

కుక్కకుఅందకుండ దానిచుట్టూ పరుగెత్తింది నక్క. ఇంకా ఇంకా బిగ్గరగా అరుస్తూ కుక్కకూడ గుంజచుట్టూ గుండ్రగా తిరుగుతోంది. అయిదు నిమిషాలయ్యేప్పటికి కుక్క మెడతాడంతా గుంజకు చుట్టుకుపోయింది. ఇక కుక్క గుంజ చుట్టూ తిరగడానికి వీలు లేదు. అన్నంపళ్లెం కుక్కకు చాలా దూరమైంది. నక్కగారు నిదానంగా భోంచేసి “చూచావా మరి నా తెలివి” అన్నట్టు కుక్కకేసి ఓచూపు విసరేసి పలాయనం చిత్తగించారు!

'సితారా'

★

న్యాయమైన తీర్పు

సులోచనాలు మా సొత్తని
చురచుర చూచాయి కళ్లు;
రా స్వాధీనంలో ఉన్నాయి కనక
నా ఆస్తే అంది ముక్కు.
నీ కెవ డిచ్చాడు హక్కని
నిప్పులు కురిశాయి కళ్లు;
ఛీ ప్రలాపం చాలని
చీదరించుకుంది ముక్కు.
వాదాలతో తీరవు తమ
భేదా లని నిశ్చయించి
తగవు తీర్పుకోసం న్యాయ
స్థానానికి వెళ్లాయి.
నాలుకరావు న్యాయవాది
నైపుణ్యంగల న్యాయవాది;
కర్ణశాస్త్రి న్యాయమూర్తి
ఘనతవహించిన న్యాయమూర్తి.
“చిత్తగించండి ప్రభువువారు
చిరకాలంనుంచి ముక్కు
అధీనంలో ఉన్నాయి కనక
హక్కుదారు ముక్కే కదా.”
అని వాదిస్తూ న్యాయవాది
అద్దాలను పైకితీసి
ఇంకా ఇలా వివరంగా
హేతువు లనేకం చెప్పాడు.
“ఏలినవారు పరీక్షిస్తే
ఇట్టే తెలిసిపోతుంది
ముక్కు కొలతకు తగినట్టుగా
నిక్కచ్చిగా ఉంది ఫ్రేము.
“ముఖంలో కనక అసలు
ముక్కన్నది లేకపోతే
సులోచనాలకు స్థానం ఏది?
ఎవరు ధరిస్తారు వాటిని?
“ముక్కుకోసమే సులోచనాలు
ముఖ్యంగా చేయబడ్డాయి.
ముక్కు సులోచనాలకోసమే
ముఖ్యంగా అమరింది.”
నరంలేని నాలుకగారు
క్షణంలో అటు తిరిగారు;
కళ్లతరఫున వాదించడానికి తత్
క్షణమే పూనుకొన్నారు.
“లోకంలో వాడుక సు
లోచనా లనే కాని-
ఎవరైనా సునాసిక అని
ఎప్పుడైనా అన్నారా?
“కళ్లద్దా లనడంలోనే అవి
కళ్లవి అని తెలుస్తూనే ఉంది.
కళ్లద్దా లిచ్చేది ఎవరు?
కళ్ల డాక్టరా? ముక్కు డాక్టరా?”
వాదం అంతా కోర్టువారు
వరసగా విన్నారు.
పక్షపాతం లేకుండా
పరిష్కారం చేశారు.
“ముక్కుగారు సులోచనాలు
మక్కువగా ధరించినపుడు
కళ్లు తెరచి ఉండరాదు,
మూసుకునే ఉండవలెను!”

జి. కల్యాణసింగ్



(గతవారం తరువాయి)

షేర్‌వుడ్‌లో సెలయేళ్ళు ఎంత వరదాగా దొరలిపోతున్నాయో రాబిన్‌కూ, అతని మిత్రులకు రోజులు అంత హాయిగా గడచి పోతున్నాయి. వందమందీ వందడిగా నిశ్చింతగా కాలం గడుపుతున్నారు. కాని రాబిన్ అప్రమత్తుడై ఉంటున్నాడు. అలాగే అతని మిత్రులు లిటిల్ జాన్, ఫ్రయర్ టక్ రెండు కళ్లు మూసినా వేయి కళ్లు తెరచుకుని నిద్రపోతున్నారు. నాటింగ్‌హాంనించి ఏ పిట్టకూడా ఆ అడవి చెట్టుపై వాలకుండా ఉండా లంటాడు రాబిన్. 'పిట్టవాలితే యేమంట? మరీ అంత పిరికి బాలేదు మాస్టర్' అన్నాడు మిల్లర్ అనే నిక్షేపరాయుడు.

'హోరి తెలివి తక్కువ దద్దమ్మా పిట్టంటే పిట్ట కాదురా పిడుగు—పిడుగుమాట నే చెబుతూంట. నాటింగ్‌హాం షెరిఫ్ పెంపుడు పిట్టల మాట నేనసేది' అన్నాడు రాబిన్.

'అయితే అది పిట్టగాని పిల్లేరుగాని గుట్టుపట్టి మట్టుపెట్టాల్సిందే ఖచ్చితంగా' అన్నారు ఆ మాటకు నిక్షేపరాయుళ్లు!

రాబిన్‌హుడ్‌కు వీళ్ళంటే ప్రాణం! వీళ్ళు అమాయకులు. విశ్వాసపాత్రులు. పానకంలో పుడకల్లాతయారై చెప్పదంటు ప్రశ్నలు వేస్తూ ఉంటారు. విసుగూ విసుగూ లేకుండా జవాబిస్తే తలాడిస్తారు. వీళ్ళమాటా వినాలి. ఊకొట్టాలి. ఆకట్టాలి. కట్టుగా నిలబడి కట్టుదిట్టంగా ఉండాలి. అప్పుడు ఏపిట్టలూ అటు రావు. నాటింగ్‌హాం పిట్టలకు నాటుమందు ఇదే. ఈ సంగతి రాబిన్‌హుడ్‌కు తెలుసు.

శుభశ్రీ

కాని ఓరోజున షెర్‌వుడ్‌లో ఫౌంటెన్స్ లోయపక్క ఒక్కగా నొక్కత్తెగా కాపురముంటున్న ఒక్క ముసలమ్మ రోజుకుంటూవచ్చి రాబిన్‌హుడ్ ఎక్కడని అడిగింది. అక్కడ సరిగా జవాబుచెప్పే వాళ్లెవరూ లేరు. ఓ నలుగురు నిక్షేపరాయుళ్ళుమాత్రం ఉన్నారు. వాళ్లు తగాదాలో పడ్డారు. తగాదాకి కారణం తలతిక్క. తలతిక్కకు కారణం కళ్లుతిరుగుడు. దానికి పైత్యం కారణం!

దాంతో వాళ్ళు కలబడ్డారు. 'ఈ బాణంపెట్టి సూటిగా నేకొట్టితే జల వస్తుందా రాదా' ఒకడు అడిగాడు.

'తప్పకుండా వస్తుంది పందెం' మరొడన్నాడు.

'బొత్తిగా రాదురా మట్టిబుర్రా' మూడోవాడూ పందెమే పెట్టాడు.

'సరే. ఏసంగతీ నే తేలుస్తాను' అంటూ నాలుగోవాడు ఆగడబిడలో లాగి నేలకు బాణం కొట్టాడు.

అది కర్మచాలక మొదటివాడి బొటనవేలికి తగిలి చిటుక్కున చిట్లింది. 'అయ్యబాబోయ్' అని గావుకేక పెట్టాడు. బావురుమన్నాడు. వాణ్ణిచూసి వాడి వేలు విడిచిన తమ్ముడుకూడా ఆవురుమన్నాడు. వాళ్ళిద్దరూ కలిసి మిగతా యిద్దరిమీదా పడ్డారు. కలబడ్డారు. నలుగురి వీపులూ వాచిపోయినాయి. బుగ్గలు బూరెల్లా పొంగిపోయాయి. తడివి చూసుకుని మళ్ళీ నలుగురూ బావురుమంటూ ఒకళ్ళ నొకళ్లు కావలించుకొని గొల్లుమన్నారు. ఇదంతా చూసి ఆశ్చర్యపోయింది ముసలమ్మ! 'ఉత్త దున్నపోతులు కద' అనుకుని ఆసక దగ్గరకొచ్చి 'అబ్బాయిలూ ఒక్క బాణంతో ఎంత జల పుట్టిందో చూశారా' అంది. 'ఎక్కడ ఎక్కడ — చెబుదూ మాంఛిదాన



బిషప్‌ని గుర్రంమీద వెనక్కి తిప్పి కూర్చోబెట్టి కట్టివదిలేశారు అతడు అవమానంతో, అపజయంతో క్రుంగిపోయాడు.

పుగా' అంటూ నలుగురూ అవ్వ వెంట పడ్డారు.

'కళ్లు చిల్లులుపడేట్టు ఈ కాలేదంతా జలేగా' అంది మునలమ్మ.

కళ్లు తుడిచిమాసుకుని 'అరె! నిజమేరా భలే భలే' అని సంబర పడ్డారు వాళ్ళు.

అప్పుడు మళ్లీ ఆ మునలమ్మ ఇదే సమయమని రాబిన్ హుడ్ దగ్గరికి తీసుకుపొమ్మని అడిగింది.

'ఓ ఆల్ రైట్ గా' అనుకుంటూ వాళ్ళు ఆమెను వీపుకెత్తుకుని పరుగెత్తారు.

ఈ హడావిడికి రాబిన్ హుడ్ ఆశ్చర్యపడ్డాడు. మునలమ్మ ఎందుకొచ్చిందో తెలిలేదు. నిక్షేపరాయుళ్లు మునలమ్మను దించిదించగానే ఆమె రాబిన్ దగ్గరకు పరుగెత్తింది.

"నాయనా ప్రమాదం ముంచుకొస్తోంది. షెరీఫ్ దండో రాబిని హెర్‌ఫర్డ్ నించి మదపుటేనుగులా బిషప్ వస్తున్నాడు. అండగా ఓదండుకూడా వస్తోందిట! మా నాయన—వు దేవుడు నిన్ను కాపాడలి. నిన్ను చూస్తే నా కడుపు పండినట్టే ఉంది. బీదా బిక్కీని వేయికళ్ళతో కనిపెట్టే చల్లటికేంద్రుడివి. ఎక్కడ దాక్కుంటావో—ఏం చేస్తావో నాయనా' అని ఏకరువుపెట్టి కళ్ల నీళ్లు ఒత్తుకుంటూ వెనుదిరిగింది.

ఇదంతా విన్న రాబిన్ హుడ్ అదంతా విననట్లే కదల్లేదు - మెదల్లేదు. లిటిల్ జాన్ నరసకొచ్చి 'ఏమిటి మాస్టర్ ఆలోచన?' అని అడిగాడు.

రాబిన్ హుడ్ కు ఎందుకో కళ్ళ నీళ్లు తిరిగాయి. చకచకా రెండడుగులు వేసి మునలమ్మను గట్టిగా కౌగలించుకున్నాడు. తనపై మునలమ్మకు ఎంత ప్రేమో—బీదా బిక్కీ తనకెంత కాపుగా ఉన్నారో అప్పు డర్థమైంది రాబిన్ హుడ్ కి!

అప్పుడు వెంటనే ఒక యోచన చేశాడు. దేహబలం, బుద్ధిబలం రెండూ ఉపయోగించి బిషప్ ను ఓడించి పీడించి పలాయనం చిత్తగించేటట్లు చేయాలి. దెబ్బకు అబ్బ జ్ఞాపకం రావాలి అనుకున్నాడు. ఆ మునలమ్మతో పాటు రాబిన్ హుడ్ కూడా ఆమె గుడిసెకు వెళ్ళాడు. లిటిల్ జాన్, మరికొందరు వీరులు బిషప్ వచ్చేదారి కాస్తున్నారు.

ఇక్కడ రాబిన్ హుడ్ తన దుస్తులు మునలమ్మకిచ్చాడు. ఆమె దుస్తులు తనుతీసుకున్నాడు. గడ్డం మీసం తీసేసి, కర్ర పట్టుకుని మూడు

రాబిన్ హుడ్

వాళ్ళు ముదుసలిలాగా తయారైనాడు. తనబట్టలు కట్టబెట్టి ముసలమ్మను జబర్దస్తీగా తయారు చేశాడు. నాటకంఅంతా ఎలాఆడాలో చెప్పాడు. తాను ముసలమ్మ వేషం వేసుకుని బయలుదేరాడు. ముసలమ్మను ఇంట్లోనే ఉండమని చెప్పాడు.

అప్పటికి మిట్టమధ్యాహ్నమైంది. నాటింగ్ హాంనుంచి హెర్ఫర్డ్ మతాధికారి బిషప్ బయలుదేరే వేళఅయింది. అతనితో నాటింగ్ హాం షెరీఫ్ సొంత మనుషులుకూడా కొందరు అండగా వస్తున్నారు. ఈసారి ఆరు నూరుగాక నూరు ఆరుగాక రాబిన్ హుడ్ ను పట్టుకుతీరాల్సిందే అని వాళ్ళు బహుపట్టుదలగా వస్తున్నారు.

మూడుకాళ్ళ ముసలమ్మ వేషంలో వెళ్ళిన రాబిన్ హుడ్ తనవిరులంతా ఉన్నచోటికి మెల్లిగా కర్రతో నడచి వెళ్ళాడు. అతను అచ్చం ముసలమ్మలానే తయారై అలానే నడుస్తున్నాడు.

గభీక్కున దండులో ఒక నిక్షేపరాయుడు బాణం ఎక్కుపెట్టి 'దయ్యం వస్తోందిరా దయ్యం. వెయ్యండి బాణాలు' అంటూ విల్లు వదలబోయాడు.

'ఆగండి' అని బిగ్గరగా అరచాడు రాబిన్.

'నేను దయ్యాన్నీ కాను భూతాన్ని కాను. మీవాణ్ణే - మీ నాయకుణ్ణే—ఏమిటా తొందరపాటు' అన్నాడు

అంతా నివ్వెరపోయి బాణాలు దించేశారు. ముసలమ్మలా ఉన్న రాబిన్ని మిగతా విరులందరూ గుర్తించలేకపోయారు. వప్పలో కాలేశారు టోపీలో వడ్డారు ఆతరవాత విల్లంతా రాబిన్ మాటప్రకారం దారంట పొంచికూర్చున్నారు. రాబిన్ హుడ్ బిషప్ వచ్చేదారినే చల్లగా ఎదురువెళుతున్నాడు.

కొంతసేపటికి దూరాన ధూళి మబ్బులు కనిపించాయి. గుర్రపు గిట్టల మట్టగింపు చప్పుళ్ళు వినిపించాయి. చెట్లపుట్టలమీది పిట్టలు బిట్టునెగిరిపోతున్నాయి. కనుచూపుమేరలో గుర్రాలమీద వస్తున్న బిషప్పూ అతని పరివారం కనిపించారు.

వాళ్ళు సరాసరి ఈ దొంగముసలమ్మదగ్గరికి వచ్చారు. "ఇక్కడ దాక్కున్న బందిపోటు రాబిన్ హుడ్ ఎక్కడ ఉంటాడు? ఎటుపోవాలి" అని అడిగాడు బిషప్.

'ఎందుకు మనవడా' అంటూ గొంతువణికిస్తూ నేలచూపుచూస్తూ అడిగింది దొంగముసలమ్మ.

'ఎందుకా? పట్టి బంధించి న్యాయాధిపతులముందు పెట్టేందుకు! పరగణాలో శాంతి, భద్రతలు నెలకొల్పేందుకు! ఈ దుర్మార్గుడి భయం ప్రజలకు తొలగించేందుకు! విచ్చలవిడిగా దోచుకుని ప్రాణాలు తీస్తున్న ఆబందిపోటుదొంగ పుండాకోర్ని ఉరికంబం ఎక్కించి పీడవదిలించేటందుకు' అని ఉక్రోషంగా ఏకదమ్మున ఏకరువుపెట్టి ఆగి—

'అయినా నీకెందుకు? వాడుండేది ఈ అడవుల్లోనేగా. వాడిజాడ చూపించు డొక్క చీరేస్తాం' అన్నాడు బిషప్.

'అయితే ఈదోవనే అరమైలు పోయి ఎడంపక్కకు తిరుగు అక్కడో ఒంటినిట్టాడి పాక ఉంటుంది. అందులో యీ పాటప్పుడు గుర్రుపెట్టి నిద్దరపోతూ ఉంటాడు ఆ దొంగ చచ్చినోడు. ఇప్పుడయితే తపీమని పట్టుకోవచ్చు ఆపనిచేస్తివా నా ఆయుస్సుకూడా పోసుకు బతుకుతావు మనవడా' అంటూ ముందుకు నడిచింది దొంగముసలమ్మ. ఈమాట విని వాళ్ళు శరవేగంతో గుర్రాల్ని దౌడు తీయించారు. తన దొంగ ముసలమ్మ వేషంతీసేసి రాబిన్ పరుగునవెళ్లి దండులోచేరి దారి కాస్తున్నాడు.

బిషప్ తన దండుతో గుట్టు చప్పుడుకాకుండా గుడిసె చుట్టూ కమ్ముకను రమ్మన్నాడు. చుట్టూ కాసి పీకపట్టి కిసుక్కు మనిపించాలని బిషప్ పథకం వేశాడు. అలా కమ్ముకురాగానే బిషప్ యిద్దరు ముగ్గురు పకడ్బందీ మనుషులతో గుడిసె ప్రవేశించాడు. హడావిడి ఏమైనా జరుగుతుందేమో అని సిద్ధంగా ఉన్నారువిల్లు. కాని నేల

కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును
అన్ని షాపులలో దొరకును
కాంఫరాల్ లేబరటరీ. పాలకొల్లు.


నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము నిశ్శాక, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు. డబ్బీ రు. 3-8-0 పోస్టేజి రు.1-1-0
శి సి ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం. పెరిడేపి (PO) నెల్లూరుజిల్లా

బాగుగా ఆకుపచ్చ వేటదుస్తులతో ఓ మనిషి పడుకునివున్నాడు. ఒంటరిగాడు. ఎవరూ లేరు. లేరన్న ధైర్యం రాగానే తటాల్న వెళ్ళి ఈ ముగ్గురూ ఆ మనిషిని గట్టిగా పట్టి బంధించారు. చేతులు వెనక్కి కట్టేశారు. బందీ కదుల్చుకునన లేదు. కట్టి కట్టేయగానే ఆనందం పట్టలేక ఉబ్బి తబ్బిబ్బై పగలబడి నవ్వుకున్నారు అంతా. బిషప్ కు పొట్ట చెక్కలయ్యేలా కట్టలు తెగి పొంగుకొచ్చింది సంతోషం. ఇంతలో బయటవాళ్ళంతా కమ్ముకొచ్చి గుమికూడి రాబిన్ పిట్టలా రాబిన్ హుడ్ ను ఇట్టే పట్టి బంధించిన బిషప్ తెలివికి ఆశ్చర్యపోయారు.

బిషప్ కూ, పరివారానికీ ఆ పట్టుకున్నది రాబిన్ హుడ్ ను కాదని తెలీదు! 'బడా చోర్ బడా చోర్ ను ఎక్కించండి గుర్రం! దిట్టంగా కట్టండి ఈ వాళ్టితో వీడి పని ఖాళీ!' అని బిగ్గరగా నవ్వాడు బిషప్ మళ్ళీ!

'అసలుకు పనేలేదు ముసలోడు ద్వారా! ఏమైనా పిట్ట చిక్కింది— మా టదక్కింది.' అన్నారు కొందరు.

ఒక గుర్రం మీద రాబిన్ రూపంలో ఉన్న ముసలమ్మను కూర్చోబెట్టారు. మరో గుర్రం అంగా గేలా బిషప్ నిండుగా బైఠాయించారు.

కాని వీళ్ళంతా గుర్రా లెక్కి కదిలి కదలగానే వీళ్ళ గుండెల్లో గుర్రాలు పరుగెత్తినయ్!

అల్లంత దూరంనించి గల్లంతుగా విల్లంబులు పట్టుకొని, రాబిన్ దొంగలముఠా వచ్చిపడుతోంది. వీళ్ళందరికీ ముచ్చెమటలుపోసి కళ్ళు తిరిగినై. ఇటు పట్టుకున్న బందీ వైపు తిరిగి 'ఎవరు వాళ్ళంతా. ఏమిటిదంతా' అన్నాడు బిషప్.

అప్పుడు తలెత్తింది ముసలమ్మ. 'హోరి పిచ్చప్పా (బిషప్పా) ఇంకెవరు! రాబిన్ హుడ్డూ, వాడి బలగమూను' అంది ముక్తసరిగా. 'చచ్చాం' అన్నారు బిషప్ మనుషులంతా. బిషప్ గుండె గుభుక్ మంది. 'అయితే నువ్వెవరు?'

'నేనా-నిజంగా పిరికి సన్నాసుల్ని ఓ ముగ్గుర్ని కన్న ముసలమ్మని— నేనే రాబిన్ హుడ్ నైతే చచ్చు పీనుగల్లే ఇట్లా పడుందునుటా హోరి పిచ్చినాయనా' అంది ముసలమ్మ.

పరుగెట్టుకుంటూ దౌడుతీయా లనుకున్నారు బిషప్పూ, షెరీఫ్ దండూను. కానీ అలా అనీ అనుకుంటుండంగానే లగావ్ మని పట్టేసి చుట్టేశారు రాబిన్ హుడ్డూ అతని వందమంది వీరులూను. వాళ్ళంతా ధడాల్న వచ్చి మీద పడ్డారు. రాబిన్ హుడ్ లాగిపెట్టి బిషప్ దవడమీద ధనాయించి కొట్టాడు. మిగతా వాళ్ళని వందమందీ పట్టించారు. లిటిల్ జాన్ ముసలమ్మను పక్కకు తీసుకుపోయి కాపాడాడు.

బిషప్ గుర్రం చెట్టుకు కట్టారు. వీళ్ళందర్నీ కూడా అలానే చేశారు. బిషప్ కోటువిప్పించి నేలమీదపరిచి వున్న ధనం కుమ్మరించారు. డబ్బు అయిదువందల పౌన్లు ఉంది. చివరికి మళ్ళీ బిషప్ ని గుర్రంమీద వెనక్కి తిప్పి కూర్చోబెట్టి కట్టి వదిలేశారు. అతడుఅవమానంతో అపజయంతో క్రుంగిపోయి ఇల్లు చేరాడు.

ఈ మిగతా బందీల్లో సగంమంది రాబిన్ హుడ్ కు దాసులైనారు. దండులో చేరతామని బాసచేశారు. తతిమ్మా వాళ్లను విడిచిపెట్టారు. వాళ్ళు బతుకుజీవుడా అంటూ చావు తప్పి కన్నులొట్టబోయి కొంపలు చేరుకున్నారు. మొట్టమొదటిసారిగా రాబిన్ హుడ్ షెరీఫ్ పై సాధించిన ఘనవిజయం ఇదే!

ఈ పరాజయం బిషప్ ది కాదు— షెరీఫ్ ది. షెరీఫ్ ది కాదు—రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పరిపాలించే రాజాధిరాజుది!

ఏది ఏమైనా విజయం మాత్రం రాబిన్ హుడ్ దని వీరూ వారూ అంతా అంగీకరించారు. 'వీణ్ణి ఎలా పట్టకోడమూ' అని కనుబొమలు ముడివేసి మరీ ఆలోచించారు షెరీఫ్ ఈసారి — ఆలోచనలో తలోసలహా చెబుతున్నారు అలాగే రోజూ ప్రొద్దు కూకుతూ తెల్లవారుతూ కాలం గడచిపోతూంది.

హోరుగాలిని జారుకుంటూ
జోరుగా రాగాలు తీస్తూ
జయం మీదే అని వెన్నెల్లో
సంగీతములు పాడున్.

అలల గలగల కులుకు లన్నీ
కొంటచిపోసే సెలవాగులు
జయం మాదే లెమ్మనంటూ
సరసముల నాడున్.

(ఇంకావుంది)

పుస్తకములు

మీకు సుఖమైన జీవితం గడపాలని ఉందా? కామవిషయాలలో ఉన్నతమైనవి తెలుసుకోవాలని ఆత్రుత పడుతున్నారా? మీరు అన్యోన్య దాంపత్యాన్ని వాంఛిస్తారా?

ఐతే, మీరు చక్కని మార్గదర్శకమైన ఈ గ్రంథాన్ని తప్పక చదివి తీరాలి!

సుప్రసిద్ధరచయిత్రి శ్రీమతిసీతాలక్ష్మిరచించిన

సుఖ జీవిత రహస్యం

18 సం॥ పైబడినవారికే ఈపుస్తకం విక్రయం గర్భనిరోధం, సుఖవ్యాధుల నివారణోపాయాలు, స్వర్గసుఖాలను అనుభవించడానికి మార్గాలు-ఇత్యాది వెన్నో విషయాలు తెలియజేసే పుస్తకం (బొమ్మలతో)

వెల రూ. 2-25 (తపాల ఖర్చుతో) ఉత్తరాలు ఇంగ్లీషులో రాయండి

కాపీలకు: మాధవి నిలయం,

154, ఆళ్వార్ పేట స్ట్రీట్, మద్రాస్-18.



నువ్వు అల్లరిచేస్తావా? నిన్నంతా పెంకిభడవా అల్లరికానా అంటారా? కాపోతే బుద్ధిశాలీ బంగారుతండ్రీ బాచాలకొండా అంటారా?

“నీతో సావాసం చెయ్యొద్దని మా అమ్మ చెప్పిందోయ్” అని చెప్పి మీ నేస్తాలతో ఆడనుఫో అంటావా? మీ అమ్మ, నాన్నగారూ, బళ్ళో మేష్టారు నిన్న స్తమానం కోప్పడతారా? నువ్వెప్పుడూ చదువుకోవని బడి మానేస్తావనీ అంటారా? మరి వాళ్ళందరూ అలా అంటే నీకు కోపంరాదు? ఫోండి నేనేం అల్లరి చెయ్యను మీరు ఉత్తినే అంటున్నారు అని చెప్తావా! నిజం చెప్పు. నీకు అల్లరిఅంటే ఏమిటో తెలుసా? అసలు అల్లరి చెయ్యడం చేతనవునా నీకు? నువ్వు నిజంగా అల్లరిచేస్తున్నావో, అందరు ఊరికినే అలా అంటున్నారో తెలుసుకోవాలంటే ఈ క్రింద ప్రశ్నలకి సమాధానం రాయాలి. ఒక్కొక్క ప్రశ్న కెదురుగుండా, అది నీకు సరిగా సరిపోయి నువ్వు అందులో చెప్పినట్టేఉంటే దానిఎదురుగుండా ✓ గుర్తుపెట్టాలి. అలా కాక అది నీకు సరిపోకపోతే, అది తప్పుఅని నువు అనుకుంటే ఏమీ గుర్తుపెట్టకుండా అలాగే వదిలెయ్యాలి ఇది ఎవరికీ చూపించవద్దు. పత్రికకకూడా పంపించవద్దు. కాని జవాబులుమాత్రం నిజంగా నిజమైనవి రాయాలి. అబద్ధం ఒక్కటికూడా రాయకూడదు— నిజంగా అల్లరిపిల్లలయినాసరే.

1. నిన్ను రోజూ పొద్దున్నే మీ అమ్మగారో అక్కయ్యో నిద్రలేపుతారు.

2 నీకు గారడీలు చూడడం చాలా యిష్టం

3. నీకు పదమూడో ఎక్కం బాగా కంఠతారాదు,

4. క్లాసులో మేష్టారు వచ్చేసరికి ఏమీ ఎరగనట్టు గుప్ చిప్ గా కూర్చోవడం నీకు బాగా చేతనవును.

5. నువ్వు నిజంగా నీళ్లు పోసుకున్నావో ఊరకనే మొహం కడుక్కు వచ్చేశావో ఎవ్వరూ చెప్పలేరు.

6. నీకు నాటకాలు వెయ్యడం చాలా యిష్టం.

7. నాన్నగారూ వాళ్లూ నిద్రపోతున్నప్పుడు, గదిలో గ్రాంఫోను తెరిచి చూడాలని నాకెంతో సరదా.

8 క్లాసులో నువ్వు వెనక్కాల వరసలో కూచోవడం నీకు ఇష్టం.

9. సాయంత్రం ఆడుకున్న తరవాత మెల్లిగా ఇంటికొస్తావు.

10. మేష్టారికీ నేస్తాలకీ గమ్మత్తు గమ్మత్తు పేరు పెట్టడం అందరికంటే బాగా నీకే చేతనవును.

11. నువ్వు మీ తమ్ముడినో చెల్లాయినో ఆడించినపుడు ప్రతీసారి అమ్మావాళ్ళు అల్లరి చెయ్యకని నిన్ను కోప్పడతారు.

12 నీ ముందువరసలో ఉన్న నేస్తానికి వెనక నువ్వు చీటీరాసి అంటిస్తే వాళ్లకస్సలు తెలీనే తెలీదు.

13. నువ్వు మీవూళ్ళో ఆడుతున్న సినిమాలన్నీ చూస్తావు.

14. మీయింట్లో సాధారణంగా నీకు మాత్రం ముందుస్తుగా అన్నంపెట్టి పంపించేస్తారు.

15. పరీక్షల రోజులలో నువ్వు రాత్రి చాలాసేపు మేలుకుని చదువుతావు.

16. బట్టలు ఇట్టే మాపేస్తావని అమ్మ రోజూ నిన్ను కోప్పడుతుంది.

17. నువ్వు ఇంటిలెక్కలూ, చూచిరాత లాటి హోంవర్కు చెయ్యకుండా వెళ్ళినప్పుడల్లా మేష్టారు కొడతారు.

18. చీకట్లో పక్కగదిలోకి వెళ్ళడం అంటే నీకు భయంలేదు.

19. నువ్వు అస్తమానం అన్నీ విరగ్గొడతావని అందరూ తిడతారు.

20. అల్లరికావా అంటే నీకు భలేకోపం వస్తుంది.

21. బడికి ఆలస్యంగా వెళ్ళినప్పుడల్లా మేష్టారు నిన్ను “స్టాండప్” అని అలా నించోమంటారు.

22 నీకు మోకాలిమీద, మోచేతిమీద, కాలివేళ్ళకి దెబ్బలు తగులుతూ వుంటాయి.

23 పుస్తకాలు పారేసినప్పుడల్లా, అమ్మా నాన్నా చాలా కోప్పడతారు

24. నువ్వు తెలుగుమేష్టారిని బాగా ఏడిపిస్తావని నీ నేస్తాలంతా మెచ్చుకొంటారు.

25. పకోడీలకి అర్ధణా ఇవ్వడానికి అమ్మ విసుక్కుంటుంది రోజూ.

ఏం. పైన అన్నిటికీ సరిగా ✓ రైటుగుర్తులు పెట్టావా? ఇప్పుడు రైటులన్నీ లెక్కపెట్టు. నీకు ఎనిమిది రైటులు (అవునులు) అంతకిలోపూ వస్తే నువ్వు బంగారుతండ్రివి బాచాలకొండవి అన్నమాట. చాలా కొంచెం అల్లరి చేస్తావు. నిన్నెవరేనా అల్లరికానా అని కోప్పడితే నవ్వేసి నేను అల్లరి చెయ్యనండీ అని మెల్లిగా చెప్పాలి. నీకేమో 9 రైటులనించి 16 రైటులదాకా వస్తే నిజంగానే అల్లరి చేస్తున్నావన్నమాట. వెంటనే నాన్నగారితోటీ అమ్మతోటీ చెప్పాలి “నేను అల్లరి చేస్తున్నానని ఇప్పుడే తెలిసిందండీ. ఇంక చెయ్యనండీ” అని చెప్పాలి. తరవాత వాళ్లు చెప్పినట్టు వినాలి.

15 కన్న ఎక్కువ రైటులు వస్తే నువ్వు ఇలా అల్లరి చేస్తున్నావన్నమాట. క్లాసులో వెనుక వరస వదిలేసి ముందు వరసల్లో కూచోవాలి. ఎవరికీ పేర్లు పెట్టకూడదు. మాష్టారు లేనప్పుడు అల్లరి చెయ్యకూడదు. ఉన్నప్పుడు చేస్తే ఆయనేం చేస్తారో తెలుసుగా? బడి నించి ఇంటికి వెళ్ళి పుస్తకాలు దాచుకున్నాక నే ఆడుకోడానికి వెళ్ళాలి. అన్ని సినిమాలూ చూస్తానని అల్లరి చెయ్యకూడదు బడిమానేసి గారడీలు చూడకూడదు. హోంవర్కు చెయ్యాలి. నాన్నగారు నిద్రపోతున్నప్పుడు గడియారాలూ గ్రామఫోనులూ లాగకూడదు. ఇంకా ఎన్నో మంచి అలవాట్లు నేర్చుకొని బుద్ధిగా చదువుకోవాలి. నువ్వు చేసే తప్పులేమిటో చెప్పమని అమ్మనీ అక్కయ్యనీ అడిగి అవి మానేయాలి. ఇంకొంచెం కొన్నాళ్ల తరవాత మళ్ళీ ఈ ప్రశ్నలకి జవాబులు రాసి చూసినప్పుడు నీకు ఎనిమిదికన్న ఎక్కువ రైటులు రాకూడదన్న మాట తెలిసిందా. ఇంకా తక్కువ వస్తే ఇంకా మంచిది. ★

ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

పెచ్చు పెరిగిన పుట్టింటి పై అభిమానంవల్ల అనవరతమూ పుట్టింటివారిని – భర్తపై పు వారిని పోల్చి చెబుతూ భర్తవైపువారిని చులకన చేసే స్త్రీలవలనా వారివారి సంసారాల్లో కలతలు కలగడం సర్వజనవిదితం. కాబట్టి అతి అనవసరమూ హానికరము. అనిగ్రహించి హితములేని అభిమానముగల సంసారాల్లో సమైక్యత ఉండదని పూర్వ వ్యాసకర్తలు చెప్పారుకాని అసలు వద్దన లేదు. కాబట్టి సలహా చెప్పే సరళ గారు ఇది గమనించ ప్రార్థన ఎప్పుడూ నాకు బాగా నచ్చే సరళగారి సలహా యీసారిమాత్రం నాకు నచ్చలేదు.

— తెర్లి బాలకృష్ణదాస్, ఏలూరు.

వనితాలోకం

“వనితాలోకం’ శీర్షిక ద్వారా స్త్రీ జనాభ్యుదయం కోసం పాటుపడడం — నూతన వ్యాసములు ప్రచురిస్తూ ప్రోత్సాహపరుస్తూ, రచనా కూ, అవకాశం కల్పించడం ఎంతైన కొనియాడదగ్గ విషయం. కమనీయమైన కథానికలు, ముచ్చటైన శీర్షికలు ఆంధ్ర వార పత్రికకు పెట్టని ఆభరణాలంటివి.

చీతల సంజీవరావు
జమ్మలమడుగు.

* * *


అణిముత్యాల్లాంటి సరళ గారి సలహాలు హృదయాన్ని కదిల్చి వేస్తున్నాయి. వారికి వనితాలోకం తరఫున నా హృదయ వాదాలు.

అనూరాధగారి డైరీలో పాఠకులు నేర్చుకోవాలసినవి ఏమీ లేకపోయినా, సరదాగా వుంటుంది పాఠకులు నేర్చుకోవలసినవి కొన్ని చెబితే బాగుంటుందనుకుంటా.

ఇ. ఆర్. దినమణి
కదిరి, (అనంతపురంజిల్లా).

మాలతీ ఝాన్సీలక్ష్మి వ్రాసిన “వడ తెచ్చినవగ” అనువ్యాసము ఎన్నో ముచ్చటగానున్నది. అదిమన్యా గరగని సోపరిగణాలకు చక్కని సలహా.

ఆదిరాజు తాతయ్య
వెల్లంకి ★



TONSINOL

Cures enlarged & Septic Tonsils without operation.

టాన్సినాల్: గొంతు కండలను కత్తికోత లేనిమందు. వాష్ట్రివాల్ సమస్త ముక్కు వ్యాధులను కుదుర్చును. చెవుడు, ముక్కు, గొంతు వ్యాధులకు డాక్టర్ అప్పారావుగారి సలహా పొందండి.

టాన్సినాల్ లేబరేటరీ,

53, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు - 1.

క్రీడారంగం:


ఆంధ్రలో క్రీడాభివృద్ధి

ఆంధ్రులకు క్రీడలలో ఆసక్తి హెచ్చు. ఉత్సాహమూ ఉన్నది. కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించాలనే కోరిక కూడా అధికమే. అయినా ఆంధ్రులు ఇంతవరకు క్రీడలలో చెప్పుకోదగిన ప్రమాణాలు ఏమీ సాధించలేకపోయారు.

ఆసక్తి, ఉత్సాహము కీర్తికాంక్ష ఉండి కూడా ఆంధ్రులు వెనుకపడే ఉండడానికి కారణాలు ఏమిటి? ఈ పరిస్థితి చక్కబరచడానికి మార్గాలు ఏమైనా ఉన్నవా? అవి ఎలాంటివి? ఇవి విచారణీయమైన అంశాలు.

"ముందుకు రావాలంటే ఆంధ్ర దేశం విడిపోవాలి." ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆంధ్ర నాయకుడు ఒకరు ఇచ్చిన ఈ సలహా అహితమైనా నిజం.

ఆంధ్ర దేశంలో నాడు నేడు కూడా ప్రజాజీవితంలో ప్రముఖస్థానం వహిస్తూ వచ్చిన వారిలో క్రీడల అభివృద్ధికి కాకపోయినా కనీసం క్రీడల నిర్వహణానికి అయినా తమ కాలంలో కొంత వినియోగించినవారు అరుదు. సువ్యవస్థితమైన క్రీడా సంస్థలు ఏర్పడకపోవడానికి, కొద్దిసంస్థలు ఉన్నా అవి చిరకాలం మనుగడ సాగించలేకపోవడానికి ఇదే ప్రధాన కారణం. రాజపోషకులు అంతరించినా చింతించవలసిన పనిలేదు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనగలిగితే ప్రజలే సంస్థలను పోషించగలరు.



కుమారి పి. భారతి

బిషప్ అజరయ్యా బాలికల ఉన్నత పాఠశాల (విజయవాడ) విద్యార్థిని ఇటీవల జరిగిన ఆంధ్ర రాష్ట్ర ఎథ్లెటిక్స్ బాలికల పోటీలలో ఛాంపియన్‌షిప్ గెలిచినది. జాతీయ పోటీలలో ఆంధ్ర తరఫున పాల్గొనడానికి ఎన్నికైనది.

సమర్థులు, ప్రజల మన్ననకు పాత్రులు అయినవారు క్రీడాసంస్థల నిర్వహణానికి సమకూడకపోవడం మాత్రం నిజంగా దురదృష్టం.

క్రీడా సంఘాలు, క్లబ్బులు ఏర్పడి సుస్థిరంగా పనిచేయకుండడం ఒక్కటే కాదు.

దేశంలోని ఇతర ప్రాంతాలనుంచి మాత్రమే కాదు విదేశాలనుంచి కూడా ప్రముఖులు వచ్చి, సంతోషంగా పాల్గొనడానికి తగు పోటీలను నిర్వహించడానికి కూడా పూనుకోవడం ఆవశ్యకం. ఆనాడు ప్రముఖులు అయిన వారితో తలపడి తమ సామర్థ్యం పెంపొందించుకొనడానికి అనుభవం గడించుకొనడానికి ఆంధ్రులకు అవకాశం లభిస్తుంది. ఇతర ప్రాంతాలకు వెళ్ళితేతప్ప అలాంటి అనుభవం గడించుకొనే అవకాశంలేని స్థితి నిరుత్సాహజనకమైనది.

వ్యాయామ క్రీడల పోటీల నిర్వహణానికి తగు క్రీడాస్థలాలు (స్టేడియం) లేకపోవడం మరొకటి. జిల్లాకు ఒకటి అయినా నిర్మించాలని కోరినవారు లేకపోలేదు. రాష్ట్ర రాజధాని నగరమే ఇంకా అంతటి భాగ్యానికి నోచుకోనప్పుడు జిల్లాలలో ఏర్పడాలని కోరడం నిరర్థకం.

రాష్ట్రంలో నూతన మంత్రివర్గం ఏర్పడిన ఈ సమయంలో అయినా ఈ పరిస్థితి చక్కబరచడానికి తగు యత్నాలు జరుగుతవని, ప్రముఖులు అయినవారు తమదృష్టి ఈ అంశాలమీద మరలించగలరని ఆశించడానికి ఇంతవరకు ఎలాంటి సూచనలు లేకపోవడం నిరాశాజనకంగా ఉన్నది.

—కామరాజు

నొప్పిని వెంటనే పోగొట్టుకోండి

స్లోన్స్ బామ్ వాడండి



• కీళ్ల నొప్పులు • నడుము నొప్పి • బెణుకులకు

★ ఏది మంచి శకునం? ★

(37-వ పేజీ తరువాయి)

తున్నాను కానీ...బుర్ర పనిచెయ్యటం లేదు..."

"మా అదృష్టం చూడండి...సమయాని కమ్మాయి ఆలస్యంగా యెందుకు లేవాలి?"-అంది తాయారమ్మ. ఈలాగే వాళ్ళమధ్య సాయంకాలం అయిదుగంటలవరకూ మాటలు దొర్లాయి.

* * *

ఇప్పటికే పొడుగయిన యీ కథను మరి పొడిగించటం సబబు కాదనుకుంటాను... చీకటి పడింది...

దీపాలు వెలిగించారు. రాత్రి ఏడుగంట లయింది. అంతక్రితమే వంట పూర్తిచేసు కొన్నా-వ్యథతో కృంగిపోతున్న శ్యామలాంబ సర్తరాకకోసం-ఆశతో వీధిగుమ్మంలో నిల్చుని ఎదురు చూస్తోంది.

రాధిక పడకలో పుస్తకం చదువు కుంటోంది. ఇదివరలో అనుకున్న ప్రకారం శ్రీహరిరావు ఆ సాయంకాలం అయిదు గంటలకు వచ్చే ప్యాసింజరుకే రావాల్సింది; కానీ రాలేదు.

గోడ గడియారం అరగంట కొట్టింది.

శ్యామలాంబ మనస్సు మరోసారి చివుక్కు మంది.

సుమారు వంద గజాలదూరంలో బరువు సంచితో-వంటరిగా-అడుగులు లెక్క పెట్టు కుంటూవస్తున్న భర్త శ్యామలాంబకు కని పించాడు! వాళ్ళేరీ? తాంబూలాలు పుచ్చు కొటానికి వస్తామన్నారే! రావటం లేదన్న మాట! అంతే-తాను ప్రొద్దుటబట్టీ బాధ పడుతున్నట్లుగానే అయిందన్న మాట! సంబంధం సర్వనాశనం అయిందన్నమాట! ఒకమూల బంగారంవంటి శ్రీలక్ష్మి శకునంగా వస్తున్నప్పుడు-ఆయన ఆ నాగినిని చూచి అడ్డదాగని యెందుకుపడు గతాలి? ఆ రైలు అంత హడావిడిగా యెందుకు రావాలి?...ఈలా అనుకుంటూ శ్యామలాంబ కృంగిపోయింది.

అప్పటికి శ్రీహరిరావు వీధిలోకివచ్చాడు. నీళ్ళుకారిపోయివున్న మనస్సుతో దబ్బిపడి: "వాళ్ళేరీ"-అని అడిగింది శ్యామలాంబ!

"వాళ్ళెందుకు వస్తారూ?..." విసురుగా అన్న శ్రీహరిరావు ఓ నిముషం ఆగి, "అన్నట్లు ప్రొద్దుట నాకు శకునంవచ్చింది"-నాగిని కాదూ-" అని అడిగాడు!

"ఊ...ఎవరయితేంలెండి... మన అదృష్టం యిలా వున్నప్పుడు..." బాధతో ఆమె యేమిటో అనబోయింది, కానీ "యిప్పుడే వస్తా" అంటూ, చేతిసంచీ భార్యకిచ్చి శ్రీహరి బంట్రోతు వీరాస్వామి యింటికే వెళ్ళితిరిగివచ్చాడు.....శ్యామలాంబ వాటిని తీసి చూసింది కానీ ఆమెకేమీ అర్థం కాలేదు.

అయిదునిముషాల అనంతరం - శ్రీహరి రావు, కాళ్ళూ చేతులూ కడుక్కుని, తుండుతో కాళ్ళు తుడుచుకుంటూండగా "బాబయ్యా!" అంటూ వీరాస్వామి బయటనుంచి కేకవేశాడు!

"వీరాస్వామీ...వచ్చావా...మీ అమ్మాయికూడా వచ్చిందా...సరే....లోపలకు రండి" అని పిలిచాడు శ్రీహరిరావు తాను తెచ్చిన సంచీదగ్గర పెట్టుకుని కుర్చీలోకూర్చుంటూ.

ప్రొద్దుటనుంచీ, ఒకే దృష్టిలో వున్న శ్యామలాంబ వసారాలో నిల్చునే, యింతవరకూ భర్తనుంచి యేమీ తెలుసుకోకపోవటంవల్ల-అయోమయంగా లోపలవచ్చిన వాళ్ళకేసి చూసింది.

వీరాస్వామీ, నాగినీ చేతులుకట్టుకు అతడికి దగ్గరగా నిల్చున్నారు.

"ఏంబాబయ్యా! నన్ను పిలిచారని"—అతగాడనగా, శ్రీహరిరావు ముసి, ముసి నవ్వుతూ; ప్రొద్దునే తాడేపల్లిగూడెం ఓ పనిమీద వెడుతూంటే-మీ అమ్మాయి పేడ తట్టతో నవ్వుతూ శకునం వచ్చింది వీరాస్వామీ...బండి సేపటుకు రావటంవల్ల హడావుడిగా అదారినే నే పరుగెత్తాను;" అన్నాడు!

"పొరపాటయిపోయింది బాబయ్యా"! మా నాగినిముండకు-మంచీ చెడా తెల్దు! లేకుంటే నవ్వుకుంటూ అడ్డంగా వస్తుందా?..." ఏదో అపరాధంచేసిన ధోరణిలో వీరాస్వామి అంటూంటే...

'అది కాదు వీరాస్వామీ...నా పని చక్కగా జరిగిపోయింది. అందుకే-మిమ్మల్ని పిలిపించింది...ఇదిగో యిదినీకు జామారు. ఇది మీ ఆవిడకు చీర...యిది...మీ అమ్మాయికి ప్రత్యేకం. ఈ లెక్కతీసుకొని మీ అమ్మాయికి ఓ కాసు బంగారం కొని ఏదైనా వస్తువు చేయించి పెట్టు-" అన్నాడు శ్రీహరిరావు ఆ వస్తువులను, సంచీలోంచి తీసి, లెక్కతో సహాయిచ్చి.

"ఇదేమిటి బాబయ్యా!"-అని వీరాస్వామి తెల, తెలబోతూంటే "మీకుగాని మతిపో లేదుకదా..." అంది శ్యామలాంబ అర్థంకాని పరిస్థితిలో! రాధికా యిదంతా చూస్తోంది కానీ-దానికి ఏమీ తెలియటం లేదు.

"మతి బాగానేవుంది..." మరి వెళ్ళిరా వీరాస్వామీ......" శ్రీహరిరావిలా అనటం తడవుగా—

"అంతా తమ దయ" — అంటూ వీరాస్వామి, కూతురుతో, వస్తువులతో నమస్కారంచేసి నిష్క్రమించారు.

శ్రీహరిరావు యిప్పుడు ప్రశాంతంగా భార్యకేసి, కూతురువైపూ చూశాడు.

"మీ ధోరణి నాకేం నచ్చటం లేదు ... అక్కడ యేం జరిగింది? వాళ్ళేరీ? ఇప్పుడు చేసిందేమిటి? ... అనవసరంగా నా మనస్సును క్షోభపెట్టకండి" — అంది శ్యామలాంబ ప్రాధేయపూర్వకంగా భర్త కళ్ళల్లోకి చూస్తూ

"నచ్చటాని కేంవుంది? నారాయణ మూర్తిగారి సంబంధం ... అంటే శ్రీలక్ష్మి శకునం వచ్చిన సంబంధం తప్పిపోయింది. పదివేలు కట్నం కావాలంటూ వాళ్ళు మాట తప్పించారు. పెద్దవాడయినా—నారాయణ మూర్తిగారు బుద్ధిలేకుండా ప్రవర్తించాడు"

"మరి యిదంతా యేమిటి?"

'ఇది ఈవేళ నాగిని శకునం వచ్చిన సంబంధం...నువ్వు కోరుకున్న కోలముఖం రాఘవరావే మన అల్లుడవుతున్నాడు! చూడు మన అదృష్టం! నే కోరటం తడవుగా—సూర్యప్రకాశంగారంగీకరించి—కానీ అయినా కట్నం అవసరం లేదన్నాడు. రాఘవరావు పిల్లను చూచినట్లుగా మాట్లాడి నచ్చిందన్నాడు. తాంబూలాలు కూడా పుచ్చుకొన్నాం. మరి లోటేంవుంది? ముహూర్తంకూడా కొద్ది రోజుల్లోనే! ఇంతకీ యే శకునం మంచిదంటావ్? ఏరి కోరి తెప్పించుకొని—అభాసు చేసుకొన్న శకునాలు శ్రీలక్ష్మి శకునమా? లేక అనుకో కుండా నవ్వు ముఖంతో వచ్చి—ముఖ్యంగా నీకు నచ్చిన సంబంధం చేకూర్చిన నాగినిదా?" ... శ్రీహరిరావు భార్యకేసి చూశాడు.

శ్యామలాంబ వికసితవదనంతో: "ఏమిటే! కోలముఖం రాఘవరావే మన అల్లుడయ్యాడా? ఎంత చక్కటిమాట! తాంబూలాలు కూడా పుచ్చేసుకున్నారూ? అయితే శ్రీలక్ష్మిదిఓ శకునమే...నాగినిదే మంచిది" అంది ఆవేశం మాటల్లో చూపిస్తూ. "అందుకే నాగిని వాళ్ళకా బహుమానాలు" — అన్నాడు శ్రీహరిరావు చిరుసిగ్గు వొలకబోస్తున్న కూతురువైపు చూస్తూ!

* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును సాదా: రు. 3 స్పెషల్: రు. 5 అదన

స్పెషల్: 8/- ఇంగ్లీసు నే వ్రాయండి.

J. DEEVEE & Co (M-I) CALCUTTA-40

మార్చి 4 వ తేదీ విడుదల



సినిమా

రెండు కొత్తసినిమాలు:

కంటతడిపెట్టించే "కులదైవం"
చౌచౌ పక్కీలో సాగిన "చార్ దిల్.."


ప్రతి తప్పని పాత్రలు, గతితప్పని ఘట్టాలు గల చిత్రాల కోసం నిరీక్షిస్తున్న ఆంధ్ర ప్రేక్షకుల ఆశయం "కులదైవం" నెరవేర్చ గలదు. అన్నదమ్ములను వేరు చేయవచ్చు కాని వారి హృదయాలను వేరు చేయడం వారిని సృష్టించిన బ్రహ్మకైనా తరం కాదని నిరూపించే ఈ కథను మొదట శ్రీమతి పత్న్కలం ప్రభావతి బెంగాలీలో రచించారు. ఆ కథ ఆధారంగా ఎ. వి. ఎమ్ వారు తమిళంలో "కులదైవం" పేరిట, హిందీలో "భాభీ" పేరిట నిర్మించారు. ఇప్పుడు తెలుగులో రూపు దిద్దినవారు శ్రీ సారధీ స్టూడియోస్ వారు. నిర్మాత శ్రీ వై. వి. రామకృష్ణప్రసాద్. అగ్రదర్శకులవద్ద శిక్షణ పొంది ఉన్న శ్రీ జి. కబీర్ దాస్ ఈ చిత్రానికే తొలి దర్శకత్వ బాధ్యత వహించి యువదర్శకులకు ఉజ్జ్వల భవిష్యత్తు కలదనే ఆశాభావం కలిగించారు.

పరిణతితో పరిమితి దాటని నటన, సహజమైన సంభాషణలు ఐదు రీళ్ళ తర్వాత విహంగాన్ని పోలిన గమనం, అక్కడక్కడ అనుకరణే అయినా అందం చెడని ప్రభా మానం చూరగొనే సంగీతం, వీటన్నిటితో చిరకాలంగా తెరమీద ప్రసిద్ధమైన సాంఘికమైన కథావస్తువు ఈ 16 వేల చిల్లర అడుగుల నిడివిలో ఇమిడినది.

కథ

అది విజయవాడ దగ్గర గ్రామం. కొయ్యూరు పాము అప్పు. ముగ్గురు తమ్ముళ్లను పెంచి పెద్దచేసే భారము యువకుడైన రత్నం పైబడుతుంది. వకీలు గారి (కొమ రాజు) సిఫారసుపై ఒక ముస్లిం మిత్రుని సహాయంతో రత్నం బట్టల వ్యాపారం ప్రారంభిస్తాడు. నోరు మంచిది, ఊరూ మంచిది విధులలో కేకలు పెట్టి బట్టలు అమ్ముకోవడంతో వ్యాపారం ప్రారంభించిన

రవుతూవారి "నిత్యకల్యాణం పచ్చతోరణం"లో కొత్తజంట రాజశ్రీ, రామకృష్ణ.



★ చిత్ర సమీక్ష ★

రత్నం కొద్ది సంవత్సరాలలోనే ఊరిలో కల్లా పెద్ద దుకాణం నిర్వహించగల స్తోమతు సంపాదిస్తాడు. ధనరాశి బాగానే వుంది. కాని మిథునరాశి కరుణించలేదు. మగబిడ్డను విడిచి భార్య కాలధర్మం చెందుతుంది. అక్కడ తిరిగి శాంతను (అంజలి) వివాహమాడుతాడు. రత్నం (గుమ్మడి) తన ముగ్గురు తమ్ముళ్లకు విద్యాబుద్ధులు గరపుతాడు. పెద్దవాడు లాయర్ రాము (కృష్ణ) రెండవవాడు ఎమ్. బి. బి యస్. చదివిన రాజా (జగ్గయ్య), మూడవవాడు కొంటె గోపీ (చలం). ఇద్దరు తమ్ముళ్లను రత్నం ఇంటివారిని చేస్తాడు. సమష్టికుటుంబసౌఖ్యం బీటలు వారడానికి కూడా అప్పుడే లగ్నం పడింది. శాంత చెల్లెలు (గిరిజ) బాల్యవితంతువు. అయితే ఆ రహస్యం చాల కొద్దిమందికే తెలుసు. పెళ్ళికొడుకు రాజా నుదుటబ్రహ్మ తిలకం దిద్దటం పెళ్లికూతురుకు (ఆదోని లక్ష్మి) అశుభంగా తోచింది. అప్పటినుంచి ఆమె పాటించినకల్లా అశుభకార్యాలే. పెద్ద వదినపట్ల రెండవ వదినకు (కృష్ణకుమారి) ద్వేషం కలిగిస్తుంది. సమష్టికుటుంబంనుంచి రెండవబావ రాము దూరమైపోవడానికది దోహదమౌతుంది. తన భర్తకు కూడా విషప్రబోధాలు చేస్తుంది కాని వదిన పైన, అన్న పైనున్న భక్తి కొద్దీ ఆయన చెడుమాటలు వినక భార్యకే దూరమౌతాడు. మానసిక బాధలనుంచి విముక్తికి మద్యపానలోలుడౌతాడు. శకుని వంటి వ్యూహాలతో బయలుదేరిన రెండవ వదిన అన్న (పేకేటి) కుయత్నాల అగ్నికి ఆజ్యం వేస్తుంది. ఫలితం సమష్టికుటుంబపుసౌఖ్యం దహనమైపోవడం, అన్నదమ్ములు, తోడికోడళ్ళు వైరి, పుట్టకొకరు చెట్టుకొకరు కావడం. ఆస్తంతా రత్నం స్వార్జితమే అయినా తమ్ముళ్ళకు పంచియిచ్చి పల్లెలో పూర్వీకుల కొంప చేరుతాడు. మింగ మెతుకుండదు. అయినా తమ్ముల అప్పులు తీర్చేందుకు భార్యనగల్ని తెగనమ్ముతాడు. "శకుని" మహాత్మ్యంవల్ల రాజా భార్యకు (లక్ష్మి) నిలవ నీడ లేకపోతుంది. అప్పటికి కాని ఆమెకు వాస్తవం బోధపడదు. ఆమెకిక మిగిలింది పశ్చాత్తాపం. భార్యకు ఎంతదూరంగా వుంటే అంతసుఖంగా వుంటుందనుకొన్న డాక్టర్ రాజా మిలిటరీలో చేరి సుదూరాన వుండిపోతాడు. కులదైవమైన అన్నకు వందలకొద్దీ డబ్బు పంపుతాడు. కాని అన్నగారు లేమిలో కుములుతున్నా ఆ డబ్బులో ఒక్క నయాపైసా అయినా వాడుకోక రాజా పేర బ్యాంకులో వేసి వస్తుంటే వర్షంలో తడిసి మంచం పట్టుతాడు. ఈలోగా రామూకు, ఆయన భార్యకు, 'శకుని"కి జ్ఞానోదయం కలుగుతుంది. అందరూ ఏకమై వెళ్లి మృత్యువుతో పోరాడుతున్న రత్నంకు శుశ్రూష చేస్తుంటారు. రాజా ఒక్కడే దూరాన మిలిటరీలో మిగిలిపోయాడు. రాజా, రాజా అని రత్నం కలవరిస్తాడు. ఇక తాను బ్రతికేది కొద్ది క్షణాలమాత్రమేనని ఆయనకు తెలుసు.

టెలిగ్రాం అందిన రాజా వాయువేగంతో వస్తాడు. ఆందోళనలో మునిగివుండవలసిన యిలు దీపాలంకరణతో కలకలలాడుతూ వుంటుంది. అన్నకు ఆరోగ్యం చేకూరిందనుకొంటాడు రాజా. గోపీ పెళ్ళికి ఈ అలంకరణ జరిగిందని మురిసిపోతాడు. అన్నగారిని వేలకొలది రూపాయలలో ముంచెత్తవలెనని నోట్లు వెంట పెట్టుక వచ్చిన రాజా రత్నం కోసం ఇల్లంతా గాలిస్తాడు. వదినా అని కేకలు పెడుతాడు. శ్వేతవస్త్రధారిణియై కుంకుమ కరువైన నుదుటితో వదిన ప్రత్యక్షమౌతుంది. కుటుంబానికి రత్నమైన రత్నంను రాజా కళ్ళారా చూడలేకపోతాడు. అయినఫోటో మాత్రం 'శరీరాలు వేరైనా హృదయం ఒక్కటే" అని చెబుతున్నట్లుంటుంది.

ఈ కథకల చిత్రంలో అనేకఘట్టాలలో ప్రేక్షకుల హృదయాలు ద్రవిస్తవి కళ్లు చెమ్మగిల్లుతవి. త్రీ డైమెన్షన్‌లో ఈ సినిమా తీయకపోయినా సన్నివేశంలో తామూ భాగస్వాములమనే "త్రీడీ" ఎఫెక్ట్ పెక్కుచోట్ల కలుగుతుంది.

రామూ, అతనిభార్య, బావమరిది—వీరిలో హృదయపరివర్తన కలగడానికి ప్రబలమైన కారణాలు, రామూభార్యకు వదినగారిపట్ల విరోధభావం కలగడానికి బలమైన కారణాలు, అన్నవదినలకు రామూ దూరమై వుండడానికి సమర్థమైన కారణాలు "సినిమాటిక్"గా, దృశ్యరీత్యా, చూపివుంటే చిత్రం యింకా బిగువుగా వుండేది. ఇవి లేకపోవడం కొంత వెలితిగానే వుంది. పెద్దన్నగారి పాత్రను తమ్ముల సుఖంకోసం తన హరిశ్చంద్రుని బాధలు కోరి తెచ్చుకొనే వ్యక్తిగా చిత్రించారు. అందువల్ల ఆయన ప్రేక్షకులతో సహా అందరి సానుభూతిని పొందగలిగారు. అయితే గాడితప్పిన తమ్ముళ్లను గాడిలో పెట్టడానికై ఆయన స్వతహాగా చేసిన కృషి ఏమీ కనిపించదు. రాజును వదినైనా కనువిప్పు కలుగజేస్తుంది. రామూ వైఖరి



జగపతి పిక్చర్స్‌వారి "అన్నపూర్ణ"లో జమున, జగ్గయ్య.



శ్రీ సారథీ స్టుడియోస్ వారి 'కులదైవం''లో గిరిజ, చలం.

మూర్ఖుడానికి ఎవ్వరూ శ్రద్ధవహించకపోవడం కొద్దిగా విస్మయకరం. ఇటి అలుసంతలోపాలున్నా గుమ్మడితోపాటు, కథతోపాటు, ప్రేక్షకులూ కదలిపోతున్నందున ఆలోట్లు కన్పించవు.

సంభాషణలు, గుమ్మడి నటన

సందర్భోచితంగా పాత్రోచితంగా. ఇంతలో వినోదం, అంతలో విషాదం కలిగేటట్లు వ్రాయగలిగింది శ్రీ కొండేపూడి లక్ష్మీనారాయణ కలం. సంభాషణలకు తగ్గస్థాయిలో నే పాత్రలు, ముఖ్యంగా గుమ్మడి. అంజలి జగ్గయ్య, గిరిజ నటించి ఆయా సన్నివేశాలను చిరస్మరణీయం చేయగలిగారు. తన హద్దులలో వుండి పేకేటి "లెట్ మెన్" గా ఒకస్థానం సంపాదించుకున్నారు. కళ్లు జిగేలుమనిపించేటట్టుగా కృష్ణకుమారి. పలుకు పలుకులో సమ్మోహం వినిపించేటట్లు. కనిపించేటట్లు ఆదోని లక్ష్మి, ఇంకా చలం, కొమరాజు పిళ్లమార్లు కృష తను తమ పాత్రలకు పూర్తి న్యాయం కలుగజేశారు.

విషాదకథలో విడిగా కనిపించిన వినోద భాగంలో అతిథిపాత్రతో రేలంగి సూర్యకాంతం. చదలవాడ కుటుంబరావు కనిపించారు. ఈ భాగం చిన్నదే అయినా, వీరి భాగవతం కళాంహితంగా వున్నా. థియేటరీ కన్నీటమయం కాకుండా "బ్లాటింగ్ పేపర్" గా వీరు వినియోగపడినారు.

కొసరాజు జూనియర్ సముద్రాల పాటలు, వాటికి వేణు సమకూర్చిన సంగీతం ఆహ్లాదకరంగా వున్నవి.

నవయువ దర్శకుడు కబీర్ బాస్ చిత్రం మొదటి భాగాల చిత్రీకరణలో సినిమాల విలువలను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేదు. ఆయా ఘట్టాలు కొంత నాటకఫక్కీలో సాగినవి. అయినా పోనుపోను కథను కదంతొక్కినా నిరాడంబరీతిలో, తాను చెప్పదలచిందికెమెరాతో చెప్పించారు. పట్టువున్న కథాభాగాల చిత్రీకరణలో ప్రత్యేకమైన నేర్పును ప్రదర్శించారు. తమ్ములకు అన్న ఆస్తి వ్రాసియిచ్చే ఘట్టం, జీవన్మరణాల మధ్య రత్నం పెనుగులాడుతున్న సంఘటనలు, ముగింపు దృశ్యాలు విజ్ఞతతో ఈయన చిత్రీకరించ కలిగినందునే చిత్రం చిరస్మరణీయమైనది. వెండి తెరకు కొత్తగా పరిచయమైన సహాయపాత్రధారుల చేత కూడా ఈయన చక్కగా నటింపజేయగలిగారు. అవాస్తవికత అగాధంలోనికి పరుగులు తీస్తున్న సినిమారథాన్ని "కులదైవం" వంటి స్వాభావికమైన, సభ్యతకల చిత్రాలు ప్రమాదం నుంచి కొంత తప్పించగలవు.

చౌ చౌ హిందీ చిత్రం

"చార్ దిల్ చార్ రాహే" నాలుగు ఫుల్ పాపుల కథ. అందులో మూడవది, ఆఖరి దానిలో చివరి భాగాలు తప్పిస్తే తక్కినవి సినిమానా, నాటకమా అనే సందేహం జనింపజేస్తవి.

(1) ఒక గ్రామంలో ఉన్నత కులానికి చెందిన ఒక విద్యావంతుడు (రాజ్ కపూర్) అస్పృశ్యులైన నిమ్న జాతి యువతిని (మీనా కుమారి) వివాహమాడదలచుతాడు. కాని సంఘం వ్యతిరేకిస్తుంది. హరిజన యువతి ...లు తిరుగబడ్తారు. ఆమె పరారౌతుంది. ఆమె కోసం ఆ ఉన్నతకులుడు అన్వేషణ ప్రారంభిస్తాడు. ఈ కథలో సంఘాన్ని ఎదిరించే హృదయమొకటి, సంఘానికి భయపడే పరాధీన హృదయమొకటి.

(2) ఒక పట్టణంలో ఒక నవాబు కొలువులో వున్న కారుడ్రైవరు (అజిత్) నవాబుకు సంగీతం పాడే గనా బజానా పిల్లను (నిమ్మి) ప్రేమిస్తాడు. ఇద్దరూ వేరేకాపురం పెట్టదలచుతారు. ఇంతటి ఔదార్యం చూపిన డ్రైవరు ఆపాటకత్తె వెంట ఆమె తల్లి కూడా వస్తే తనకు నామర్దాయని తల్లి తన యింటికి రాకూడదంటాడు. ఇటు పాటకత్తెకి ప్రేమకంటె తల్లియే ఘనమైనదని పాటకత్తె చెప్పడంతో ఈ రెండుహృదయాలూ రెండుగానే వుండిపోతవి.

(3) సినిమాకు కొంత వినోదం కావాలి కాబట్టి మూడవకథ ప్రారంభమౌతుంది. మొదటకథ హిందువులది. రెండవది ముస్లిం

అబ్బాస్ చిత్రం

లది. ఇక మూడవది క్రైస్తవులది. ఆత్మవిశ్వాసంకల ఒక కారు మెకానిక్కు (షమ్మీకపూర్) ఆత్మద్రోహమే పనిగాగల ఒకరు (డేవిడ్) నిర్వహించే పెద్ద హోటలులో క్లీనర్ — సర్వర్ గా చేరుతాడు. ఆ హోటలులో పిల్లలను ఆడించే ఒక క్రైస్తవపిల్లను (కుంకుం) ప్రేమిస్తాడు. ఈ మెకానిక్కు పెద్దజబ్బుచేసి ఐదు వేలరూపాయలు కావలసివస్తుంది. నీతి నియమాలు కల వాడైనా ఈడబ్బుకోసం దుర్నీతికి దిగుతాడు. యజమానికి (డేవిడ్) దొంగసారా వ్యాపారంలో సహాయపడుతాడు. చివరకు యజమానే ఈయనను పోలీసులకుపట్టిస్తాడు.

(4) ఇంతటితో చిత్రం దాదాపు 18 వేల అడుగులు మించింది. ఇక రెండు మూడు వేలలో ఆమూడు కథలవారిని కలపవలసి వచ్చింది కాబట్టి నాల్గవకథ అవసరమైంది. చివరికథలోని నాయకుడు (జైరాజ్) నవభారత ప్రతినిధి. వేర్వేరు కుటుంబాలను విడిపోయిన ప్రేమి ప్రేమికులను మరలాతుగా కలిపి, రోజులు మారాయని డైలాగ్ లో చెప్పి నవభారత నిర్మాణంలో వారందరిచేత ఐక్యకృషి జరిపించడం ఈయన విధి. ఈయన పుణ్యమా అంటూ, ప్రేక్షకుల అదృష్టం కొద్దీ మొదటి కథ రాజకపూర్, మీనాకుమారి, రెండవ కథ అజిత్, నిమ్మి, మూడవ కథ షమ్మీకపూర్, కుంకుం కలుస్తారు. నాల్గవ కథ నాయకుని అధ్వర్యంలో జరిగిన సురాజ్య నిర్మాణంలో మొదటి మూడు కథలలోని విలన్లు కలిస్తారు. ఈలోగానే ఈ నాయకుడు ఆత్మబలి దానం చేస్తాడు.

మొదటి కథలో అస్పృశ్యతసమస్యను గోరంతలు కొండంతలు చేసి చూపారు. రెండవకథలో హృదయాలు విడిపోవడానికి కాని, అవి తిరిగి కలవడానికిగాని ప్రబలమైన కారణాలు కనిపించవు. మూడవకథ చాలా సినిమా టిక్ గా చిత్రీకరించారు. షమ్మీకపూర్ నటన విశిష్టం, నాల్గవకథ ప్రచారస్థాయిలోనే వుంది కాని "పడోసీ" వంటి చిత్రాలలో అంత విలువైన కర్తవ్యబోధ ఇందులో లేదు.

నాలుగు కథలకు అవినాభావ సంబంధాన్ని మొదటనే అబ్బాస్ నిరూపిస్తే చిత్రం ఒకే శరీరంగా కనిపించేది. ఇప్పటిలా ఖండఖండాలుగా, చౌచౌ ప్రదర్శనంలాగ కనపడేదికాదు. ప్రేమ పేరుతో విడిపోయిన పాత్రలతో కాక నిరుద్యోగులు, సోమరులు, సంఘానికి భారమైన భిక్షుకులవంటి పాత్రలలో చైతన్యం కలిగించి నవభారత నిర్మాణానికి వారిని ఉద్యుక్తులను చేసినట్లు కథను అల్లితే "చార్ దిల్ చార్ రాహే" నవభారత చలనచిత్ర చరిత్రలో నవశకం ప్రారంభించి వుండేది.

— బొమ్మకంటి సుబ్బారావు

సినిమా వార్తలు

శతదినోత్సవ చిత్రసృష్టిలో "హ్యాట్ ట్రిక్" సాధించిన అన్నపూర్ణ పిక్చర్స్ వారు నాల్గవ చిత్రనిర్మాణానికి హంగులన్నీ పూర్తిచేశారు. పూర్వపు చిత్రాలకంటె కూడా సెంటిమెంట్ హెచ్చుగా వుండే కొత్త చిత్రంలో నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రమణారెడ్డి, సావిత్రి, కన్నాంబ, గిరిజ మున్నగువారు నటించనున్నారు. మార్చి మాసాంతంలో షూటింగ్ ప్రారంభమౌతుంది. మొదటి రోజులలోనే కొన్ని ఔట్ డోర్ దృశ్యాలను చిత్రీకరించేందుకు నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావుగారు సన్నాహాలు చేస్తున్నారు. చిత్రనిర్మాణం యాంత్రిక వేగంతో, సరైన పథకం ప్రకారం సాగించడంలో వీరి బృందం మరొక మైలురాయి వేయనున్నది. దర్శకులు ఆదుర్తి. తమిళంలోకూడా ఈ చిత్రం తయారవుతుంది. తమిళ రచయిత శ్రీధర్.

అశ్వరాజ్ వారి "దీపావళి" 15 రీళ్ళకు పైగా తయారైంది. యుద్ధ దృశ్యాలు మాత్రం చిత్రీకరించవలసివున్నది. శ్రీ రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. సహాయదర్శకుడు శ్రీ హేమాంబరధరరావు సావిత్రి, ఎస్. వరలక్ష్మి, కృష్ణకుమారి, రామారావు, రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి తారాగణంలో కలరు. రచయిత శ్రీ సముద్రాల రాఘవాచారి.

ప్రముఖ చలనచిత్రదర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశరావు త్యాగరాయనగర్ లో స్వగృహం నిర్మించుకొన్నారు. ఫిబ్రవరి 10న గృహప్రవేశం చేశారు. ఉదయం కార్యక్రమానికి, సాయంకాలం నళినీనృత్య ప్రదర్శనం, శ్రీ నాజర్, శ్రీ ఎస్. భాస్కరరావు, శ్రీ చిన్నబాబుల బుర్రకథ ప్రదర్శనానికి, రాత్రి భోజనానికి చలనచిత్ర ప్రముఖులు, ఇతర శ్రేయోభిలాషులు అనేకమంది వచ్చారు.

సుజనా ఫిలిమ్స్ వారి రెండవ చిత్రం కథానిర్మాణం పూర్తిఅయింది. శ్రీ నార్ల చిరంజీవి కథ, సంభాషణలు రచిస్తున్నారు. ఇక తారాగణాన్ని నిర్ణయించవలసివుంది. శ్రీ వి. మధుసూదనరావు దర్శకత్వం వహించగల ఈ సాంఘికచిత్రం మార్చి మాసాంతంలో సెట్ లను అలంకరించగలదు.

రేనా ఫిలిమ్స్ వారి "తల్లి-బిడ్డ" ఐదు రీళ్లు తయారైంది. శంకరరావు అనే కొత్త సంగీత దర్శకుని పరిచయం చేస్తున్న ఈ చిత్రానికి శ్రీ శ్రీనివాసరావు దర్శకుడు. రచయిత, నిర్మాత శ్రీ యశవల్లి.

లలితకళా నికేతన్ వారి "భక్తజయదేవ" నాలుగురీళ్ళకుపైగా తయారైంది. వీనస్ స్టుడియోలో ఆశ్రమం ఎక్స్టీరియర్ లో షూటింగ్ జరుగనున్నది. నాగేశ్వరరావు, అంజలి ముఖ్యపాత్రలు ధరిస్తున్న ఈ చిత్రానికి శ్రీ వెంకట్ ఛాయాగ్రహణ దర్శకుడు. శ్రీ పి. వి. రామారావు చిత్రదర్శకుడు. శ్రీ రాజేశ్వరరావు సంగీత దర్శకుడు.

మార్చి అరెస్టు ఉదంతం

భారతదేశంలో నెల్లాళ్ళు సుఖంగా పర్యటించి భారత్ గురించి ఘనమైన అభిప్రాయంతో వెళ్ళబోతున్న హాలీవుడ్ నటుడు ఫ్రెడరిక్ మార్చి చివరకు బరువైన గుండెతో, తలవంచి భారత్ గడప దాటవలసి వచ్చింది. చేయని ఒక నేరం ఆయనకొక అదనపుభారం.

తను నమ్మిన ట్రావెల్ ఏజెంట్ (ప్రయాణాలు ఏర్పాట్లుచేసే సంస్థ) ఏర్పాటు చేసిన ఒక "టాక్సీ" ఎక్కి ఈయన టెక్కాడలోని వన్యమృగరక్షణ కేంద్రాన్ని సందర్శించి 20 వ తేదీని మధురకు తిరిగివస్తూ వుంటే పొలిమేరలో పోలీసులు ఆపారు. అకస్మాత్తుగా కారు సోదాచేసి పర్మిటులేని మద్యం వున్నదని కనుగొని అరెస్టుచేశారు. ఆ తర్వాత జామీనుపై విడుదలచేశారు. మార్చితో పాటు ఆయన సతీమణి, సుప్రసిద్ధ అమెరికన్ వైద్యుడు డాక్టర్ నరిల్ క్రేన్, మరికొందరు అమెరికన్లు వున్నారు. మార్చికి మద్యం పర్మిట్ అయిపోయి కొద్దిరోజులైందట. కేసు పెట్టేముందు మార్చి ప్రభృతులను పోలీసులు ఎండలో "మార్చ్ పాస్" జరిపించారని, నాలుగు గంటలసేపు ప్రశ్నల వర్షం కురిపించి వేధించారని వార్తలు చేరినవి.

మార్చి పరివారం ఎక్కిన టాక్సీపై పోలీసులు కొంతకాలంగా నిఘావేసి వుంచారు. దొంగసారా రవాణాకు దానిని వినియోగిస్తున్నారనే రహస్యవార్త కొంతకాలం క్రితం వారి చెవిన పడింది. ఇన్నాళ్ళకు టాక్సీని పట్టుకోగలిగారు.

దొంగ టాక్సీ అని తెలిసినప్పుడు దానినే భారత ట్రావెల్ ఏజెంటు ఎందుకు కుదిర్చినారని ఫ్రెడరిక్ మార్చి ప్రశ్నిస్తున్నారు. విదేశ యాత్రికులను గౌరవంగా చూడమన్న ప్రధాని నెహ్రూ సూచనను పాటించవలసిన రీతి ఇదేనేమో ఆయనకే ఉత్తరం వ్రాసి కనుక్కొంటానని మార్చి సతీమణి చెప్పింది.

★

మెరుపు

శ్రీ కృష్ణ సంపాదకత్వాన వెలువడుతున్న పత్రిక మెరుపు. ఇందులో సినిమా, నాటకరంగాలకు సంబంధించిన వ్యాసాలు, వార్తలు, వ్యాఖ్యలు, బాలలకు ఉత్సాహం కలిగించే రచనలుకూడా వున్నవి. 10 పేజీల సంచిక వెల 20 నయాపైసలు, కార్యస్థానం 10, సి. ఎన్. సెకండ్ స్ట్రీట్, మైలాపూర్, మద్రాసు-4.

★

గిరీశం ఉపన్యాస భాణాలు-4

"మనం తీసినవే కళాఖండాలు"

పూజానమస్కారాలేక బూజుపట్టున్నాను గాని నవేద్యం పెడితే నా మహిమ చూపిస్తానన్నాట్ట వెనకటికో దేవుడు. ఎవడో జ్ఞాపకం రావటంలేదు. ఐనా కాపోయినా ఒకడా ఇద్దరా. తెలుగువాడికి సాయపడు తెందరున్నారో దేవుళ్ళు అందరున్నారు. అల్లాగ్గా ఎవడో ఒహా తలమాసినవాడు నాలు గౌరాలు వాదిగానుకుని యిల్లా పారేసినటాయనా, మళ్ళీ దాన్ని పదహారణాల పొలంగా ఫిరాయించుకునే వసతి చూపిస్తాను. లేపోతే ఈ జనకీహా ఈ టాలెంటంతా వృధాయే. ఆనక తెలుగువాళ్లు యావన్మందినీ సభజేసుకుని అయ్యో ఇంతటివాడు మన మధ్యనే తిరుగుతూ ఉండగా కానుకో లేకపోతిమే అని సమిష్ఠిగా ఖేదించాలి. అయ్యో గిరీశంతవాడుండగా ఒక గోల్డు మెడలిచ్చి మన్ని గౌరవించుకో లేకపోతిమె అని అసేతు హిమాచలమున్నూ కుమిలి కుమిలి దుఃఖించాలి: హన్నన్నా! వాడిచేత ఒక్క పిక్చరు తీయించుకుంటే బాగుండేదే, ఎంత పొరబాటైపోయింది ఈపాటికి అగ్రహారం భూవులన్నీ కొని పారేదుంగదా అని ఈపూరనున్న అడ్డవైన వాడున్నూ నాలిక్కరుచుకు విలవిల తన్నుకోవాలి.


యేంజేతును వదినా. నాకు మటుకు ముప్పైవాం ఈలా యావన్మందినీ దుఃఖ సముద్రంలో ముంచడం? భస్తై మనసొప్పదు. సర్వేజనా సుఖినోభవన్తు అన్నాడు శాస్త్రకారుడు, కౌనియులా, ఎందారి. అందరూ అజ్ఞానాంధకారంలో మునిగి నా ప్రజ్ఞపోల్చుకోకుండా వున్నారాయిరి. వాళ్ళ కన్ను తెరిపించడానికయినా ఒక్క పిక్చరు నా అంతట నేను నష్టానికైనా త్యాగంచేసి తీసి చూపించడం ధర్మం. మీరే చెప్పండి ధర్మవాం కాదా!

అవునా?... అయినప్పుడు ధర్మపాలనకు ఈ వెధవ డబ్బు అనేది అడ్డుపడుతోంది. ...రేవీలేదు. నేను పిక్చరు మొదలెట్టి రెండు రీళ్ళు అంటే—మీరు స్నానంజేసిన ఒట్టుల తోనే అలా మడిగా వనలక్ష్మిలా అలా... అలా... పెరట్లో పాదులకి నీళ్ళోసి కుమ్మరుడేడీ పాట పాడి అంతలో పెరటిదోవన జొరబడుతున్న హీరో గిరీశాన్ని అలా అలా ఓరకంట చూసి, దోరనవ్వు నవ్వి చెంగున లేడిలా గంతేసి వంటింట్లోకి వెళ్ళి పోయేటంత మేరా బహుసొక్కుపు తీసినట్లాయనా—అంతే ఇహ మిగిలిన మీ డబ్బులోది కొంచెబ్బు కదపనక్కర్లేదు. డిస్ట్రిబ్యూటర్లే—అంటే పెట్టుబడిదార్లు వొళ్ళుపడిపోయి, గిరీశంగారూ ఇహ మీరు కాణీ పెట్టడానికి వల్లకాదు పెడితే మా మీద ఒట్టేను. ఇందండి చిలర కర్చులికీ ఈ లక్ష ఉంచండి. మీరూ మిస్ బుచ్చమ్మగారూ స్టూడియోకి రావడానికి ఫైన బగ్గీ తెప్పించాం చిత్తగించండి అంటూ కాళ్లావేళ్లా బడతారు.

......ఎవరదీ ప్రొడ్యూసర్ చౌదరి గారా. వీడీదారిన పోతున్నాడేమిటి చెప్మా. నన్నోహా కంట కనిపెడుతున్నాడా లేక, ఈ వంపు న్యూటాలంట్లకోసం హంట్ చేస్తున్నాడా. వీడికో తప్పా వేసిచూదాం. మొన్నటి పిక్చరు వీడిమీద పనిచేసి వున్నట్టాయనా ఈ దెబ్బకి దారికొస్తాడు. లేదా నా పిక్చర్లు దున్నపోతు మీద వానే అనుకుంటే సరి. అయినా దున్నలున్నాయని వానకురవడం మానుతుందా యేమిటి... ఇదిగో వదినగారూ వాడు రాదకొర్ర్యాలున్నాయిగాని మీరిహా ఔట్ ఫీల్డులోకి— అనగా తెరలోనికి నిష్క్రమించి శీఘ్రం ఓగిరంబును సమకూర్చుడు...వాట్ మైగాడ్ డైలాగులు మహాపసందుగా పడుతున్నాయే అయాచితంగా శుభశకునం గాబోలు. విష్ యూ గుడ్ లక్ గిరీశం! నా,—సినిమాలో రూజ్వెల్టన్నట్టు—చ్చార్జ్!



వీనస్ పిక్చర్స్‌వారి "పెళ్ళికానుక"లో బి. సరోజాదేవి, నాగేశ్వరరావు



"రోజురోజుకి సినిమా స్టార్లా తయారవుతోందోయ్"

గిరీశం ఉపన్యాస ఖండాలు

అయ్యా! చౌదరిగారూ గుడ్ మార్నింగ్. ఏమిటలా చురుగ్గా అడుగేస్తున్నారు.. మీ పిక్చరు కన్పడితే అవుడ్డోరు షూటింగా రంభించారా యేమిటి... కొదా మరేమిటేమిటా వుడి. ఏమో. మిమ్మల్ని చూస్తే అలా అనబుద్దేసింది ప్రండీ ... చూశారో లేదో ఒక్కడు గింటి కళ్ళి అద్దం చూసుకోండి మీ కప్పుడే యేస్ ప్రొడ్యూసరు కళ ఉట్టిపడుతోంది. కర్కొచ్చినా కల్యాణం వచ్చినా మరాగదన్నారు. సినిమాకూడా అంతే. అవేజు రాక పోవాలి. తీరా వచ్చిపడిపోయిన మరిహా దాన్నడ్డడానికి బ్రహ్మక్కూడా శక్యం గాదు. అగ్రిమెంటుపనా. పనండి నేను వాలు కడుగులేస్తాను. బిఫోర్ సప్పర్ హాకమిల్ అన్నాడు ఇంగ్లీషు వాడు... చూశారు ఏకాకులు కలిసిన స్త్రీ వారు వీరవుతారన్నాడు. అంచేత నేను చౌదరి మీరు గిరీశంగా ఫిరాయింపై పోతావనిగాను. మనమిద్దరం ఏకమైపోయి ఏదో మహా ఘనకార్యం—అనగా చిత్రాలు సృష్టిరించేసి "క్సాస్సెసు హిట్ పిక్చరు తీసామని తాత్పర్యం. బ్రహ్మదేవుడిలా రాసిపడేశాడు. మనదేవుంది. మనం నిమిత్తమాత్రులం కాపాతే నేను బొంబాయి వాళ్ళకి స్క్రిప్టు తీసి పెడతానని మాటిచ్చాడవేమిటి, తీరా అంతా సిద్ధమయ్యాక ఘస్ ముందు మాతృభాషలో తీయ్యాండే నేను మరోభాషకి గనని చెందాన్ని కాదన్ని గక్కా వెళిపోయిరావడ వేంటి-అందాకా చోద్యం చూశోసం మీరు మీకోసం నేనూ వెతుక్కుంటూ ఇందమ్మాట 13 వరీల్లో హీరో హీరోయినులలా తిరగడమేంటి అంతా ఘటనకొకపోతే

మీకలా రాసిపడేసుందినాయనా చౌదరీ కోటీశ్వరుడివి కమ్మని. వదంటే తప్పుతుందా ...ఏదో సందేహం బాధిస్తోంది మిమ్మల్ని. జవాబాకి వచ్చేపిక్చరు వీసు తియ్యగలరా మనసాఅని తర్కిస్తున్నారు కాబోలు. యంతిమాటనకున్నారు. అసలు ప్రజలనగా యవరండీ ఉట్టి గొర్రె మంద. ఆముందకి ముందుగొర్రెలం మనవేం. మనం వెలా నడిస్తే అవలా వెళిపోయొస్తాయి కాపోతే అవెలా నడిస్తే మనలా నడిచి వాటివెంటపోతాం. ఇదీ ఇందులోనర్మసూక్ష్మం. ఇవాపోతే ప్రజలకి ఏం నచ్చుతుంది అన్నది పసిగట్టడం ఏమాత్రమున్నా బ్రహ్మవిద్య గాదుగదా. రీసెంట్ హిట్లు వాలు గుచూసుకుని వే తిరగేసి మరగేసి వాళ్ళ యదాన కొడితే సరీ అంథా సుప్రప్పుందాల బెక్కి కేకవంటే నమ్మండి

మరోమాటి ఈ ప్రజలున్నారే వాళ్ళంతా సుభ్భరమైన తిండిక గుడకీ కొంపకీ మొహంవాచి ఉంటారన్న మాట. అంచేత అంటు గోవేంచప్పలమ్మకికూడా అట్లా అం దొవుతున్నప్పుడు జార్జెటు చీర చుట్టబెట్టండి. జోసఫైను చేత ఒర్పీస్ పిగ చుట్టించండి. హీరోయిజ్ వాలా అయినా పోలీసుఅయినా గుమస్తాఅయినానరే సుబ్బరమైన గాబర్డీను సూట్లు కట్టించి మొహాన ఇంతపవుడరు మెత్తండి. జనం మంచిఇళ్ళకి మొహంవాచి ఉంటారు గాన-మనబాబు సామ్యంగదా పోయేది-పెద్ద భవంతులు కటించేయండి. అందులో అద్దముంటే ఎగదైనాసరే, ఇదిగో ఇలాటి వేళ్ళ కొందరు దుష్టులొచ్చి ఎన్జీవోగాడికి ఇంతభవంతెలా వస్తుందంటారు. వాళ్ళమొహం వాళ్ళకేం తెలీదు. జనం దాన్నలికి మొహంవాచి ఉంటారు. ఓఅరడజను డాన్సుల్లాటివి గుప్పించెయ్యండి జనం పాటలంటే చెవికోసుకుంటారు. పద్యాలుకూడా తోచినిరెండు చెవులా కొనుకోమనండి. ఇన్ని ఉన్నాక ఇంక కథా కాకరకాయకూడా పెడితే మొహం మొత్తిపోతుంది. ఈవిధంగా తీస పారేదాం. అయితే ఏడుపుకీ కష్టాలకీ కూడా మొహం వాచి ఉండకపోయినా అవి మాత్రం బాగా ధట్టించాలనుకోండి.

అతరవాతంటారా మందే రాజ్యం. వాలుగు డబ్బులు గోల్డకున్నాక మనమాటకి అడ్డె

మెహర్ బాబా
(13-వ పేజీ తరువాయి)

కొనేట్లు చేశారు."

మానవకోటిని తరింపజేసే ఉద్యమం మెహర్ బాబా 1921 నుండి ప్రారంభించారు. 1922 లో సకోరీలో ఉపాసనీ మహారాజ్ తను శిష్యకోటినంతటినీ సమావేశపరచి, వారందరినీ మెహర్ బాబా గురుత్వానికి దత్తం చేస్తూ ఒక బహిరంగ ప్రకటన చేశారు. ఈ శిష్యకోటిలో ముస్లిం, హిందూ, క్రైస్తవ, జొరాస్ట్రియన్ మతాలకు చెందినవారున్నారు. వీరందరూ బొంబాయిలోని మంజిల్-ఇ-మీమ్ భవనంలో కలసి మెలసి ఉంటూ, పనిచేస్తూ, మెహర్ బాబా శుశ్రూష చేస్తూ, వారినుండి ఉపదేశం పొందారు.

ఆ తరవాత, అనతికాలంలోనే అహమద్ నగర్ కు ఆరుమైళ్ళ దూరాన అరంగావ్ వద్ద మెహరాబాద్ అనే చోట ఒక గురుకులాన్ని బాబా స్థాపించారు. ఆ గురుకులంలో అన్ని కులాల, అన్ని మతాల బాలురను ఉచితంగా చేర్చుకున్నారు. ప్రేమాశ్రమం అనే పేరుతో ఉచిత భోజన సౌకర్యాలుగల ఒక పాఠశాలను స్థాపించి అందులో అర్హులైన వారిని చేర్చుకున్నారు. ఒక ఉచిత వైద్యశాలను, సత్యాన్వేషులైనవారికి శిక్షణఇచ్చేనిమిత్తం ఒక సాధకాశ్రమాన్ని కూడా ఏర్పరిచారు.

ఇన్ని ఆశ్రమాలలోను మనోవాక్కర్మలలో ఎక్కడా కులభేదం, మతభేదం అనేవి తలెత్తకుండా బాబా ఏర్పాటుచేశారు. ప్రేమ, సౌభ్రాత్రం ప్రాతిపదికలుగా, ఆశ్రమవాసులందరూ ఒకే మానవకుటుంబీకులుగా మెలగారు.

1925 జులై 10 వ తేదీనుంచి బాబా మౌనవ్రతం స్వీకరించారు. బాబా ఒక్క పలుకైనా పలుకకపోయినా, బాబా దైనందిన చర్యలకే ఆటంకమూ కలుగలేదు. తమ అభిప్రాయాలు వ్యక్తంచెయ్యడానికి ఆయన ఒక ఇంగ్లీషు అక్షర ఫలకాన్ని ఉపయోగించారు. అక్షరం అక్షరాన్ని వేగంగా చూపిస్తూ, పదాలు, వాక్యాలు కూరుస్తూ, భక్తులకు సలహాలు, సందేశాలు ఇచ్చేవారు. అలాగే ఉత్తరాలకు సమాధానాలిచ్చేవారు. కాని 1954 నుంచివారు ఆ అక్షర ఫలకాన్ని కూడా మానివేసి కేవలం కరచాలనం, అంగుళీచాలనం ద్వారానే తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు.

బాబా అనేకగ్రంథాలు కూడా రచించారు. "గాడ్ స్పీక్స్" అనేది అన్నిటిలోకి ప్రసిద్ధమైనది. ఈ గ్రంథాలన్నీ మెహర్ పబ్లికేషన్స్, కింగ్స్ రోడ్, అహమద్ నగర్ చిరునామాలో దొరుకుతాయి. భగవత్సందేశాన్ని స్వదేశంలోనే కాక దేశాంతరాల్లో కూడా మెహర్ బాబా వ్యాపింపజేశారు. 1931 నుంచీ 1958వరకూ అప్పుడప్పుడు బాబా ఇంగ్లండు, ఇతర యూరోపియన్ దేశాలు, చైనా, జపాను, ఇరాన్, ఆస్ట్రేలియా వెళ్ళి భక్తకోటికి ఉపదేశాలిచ్చి వచ్చారు.

తార్కికదృష్టితో చూస్తే మెహర్ బాబా కేవల మానవమాత్రుడుగానే కనిపిస్తారు. కాని వారి అసంఖ్యాక రచనలు, వారి ప్రవచనాలు, వారి కఠోర మౌనవ్రతం, నిస్సంగత్వం, సమస్త మానవకోటిని భగవత్స్వరూపంగా భావించే వారి అనంతప్రేమ -ఇవన్నీ శ్రద్ధాళువులమై గమనిస్తే, మెహర్ బాబా తామే స్వయంగా అన్నట్లు మహోన్నతపురుషులని గ్రహించగలము. ❀

క్కాగ మనపేరుకి ఒడ్డెక్కడ. మనం తీసినవే కళాఖండాలు. మనం తీసినవే హిట్ పిక్చర్లు. మనవే మహా ప్రొడ్యూసర్లం మహా డైరెక్టర్లం. మహా నటులం. కాదన్న కళ్ళన్న యవసండి. దేవతా వస్త్రాలని ప్రశంసచేసినట్టే ప్రతిఅడ్డమైనవాడూ మనలోనూ మన చేతల్లోనూ స్వారస్యాలుతీసి ఒలిస్తాడు. ఇహ నాతరవాతి అన్నీ హిట్ పిక్చర్లే అంతా డబ్బే. మిమ్మల్ని దరిలో పెట్టేశాక మీకే డైరెక్షనూ డైలాగులూ మ్యూజిక్కూ. యాక్టింగూ అన్నీలగా లాగవ తల పాకిస్తారు నేనానక పాలిటిక్సులోకి వెళిపోతానుకోండి. నాలాంటివాడు ఒక్క ఫీలునే నమ్ముకుని అంకితమైపోతే మిగతావాళ్ళు ఊరుకోరు. అంచాత నాలుగూ చక్కబెట్టుకోవాలి. ఆలస్యం చేయక నన్ను బుక్ చేసుకుని అడ్వాన్సిచ్చి అక్కట్టేసుకోండి. ఒక ఘుసయం ఆలస్యమైంత కోటుత్తుల్లోకివెళ్ళిపోతుంది... అంతేమరి. ఏమిటనుకున్నారు. ఫీటు బట్టే రేటు ఫలింఫీల్డులో. ఇవాళ్ళ ఆరుకొన్లతీసుకుంటాం. రేపు పిక్చరు హిట్టయితే అరవై వేలు గిట్టవంటాం— హఠాత్తుగా ప్రజ పెరిగింది కోబట్టి. అంచేత జాగ్రత్తపడండి. అప్పుడే నేను ఫీల్డులోకి దిగుతున్నానని విని చాలమంది ప్రొడ్యూసర్లు ఎగబడి నాకోసం కేకాడుతూన్నారు. ఏ నిమిషానికెవడొచ్చినా గద్దలా తన్నుకుపోతాడు. వెనక విచారించి లాభంలే...

అరె! వీడా! వీడెక్కడ నించొచ్చి పడ్డాడోయ్ భగవాన్లూ... డామిట్ సందు మళ్ళడానికూడా పాతకాలం చాలదే... ఆఁ. నమస్కారం. అనెక్స్పెక్టెడ్ లక్! ఏమిటి అదృష్టం! సుబ్బయ్యగారూ. మిమ్మల్నిక్కడిలా కలుసుకుంటానని కల్లో కూడా అనుకోలేదు. మీ ప్రశస్తే చెబుతున్నాను చౌదరిగారికి......

* * *


అలా పోయేటప్పుడు కాబోయిన హీరోయినొకర్తె కాదుకూడదని పట్టుబడితే ఆవిడ ప్రొప్రయిటరు తాలూకు హీరోయిన్ అని పసిగట్టలేక-సరే రమ్మన్నాడు బొంబాయిలో ఆలిండియా లెవెల్ మీద పిక్చరు తీసి ఇంట్రడ్యూస్ చేదామని. తీరా ఆవిడ ఇంటర్నేషనల్ లెవెల్లో పిక్చరుతీయించి వేషం కడదామని అట్నించటే వెళ్ళిపోయిందనుకోండి ఆతరవాత గిరిశం చాల క్షోభపడ్డాడు. ఎంతో పశ్చాత్తాపపడ్డాడు. ఆవేడిక నిజంగానే ఊపువొచ్చి వాడిలో దుష్టత్వాన్ని కొట్టేసింది.

...చిత్తం. ఒప్పుకుంటాను రైటే... అక్షరాలా రైటే. నేనే భోజకాళిదాసునైతే మీ తిట్టుకవితకు అక్షరలక్షలిచ్చి పైపెన్పు క్షమాపణ చెప్పుకుందును. ఇంకొరొక్కం సతపళ్ళెదు తప్పు...యాస్. యువార్ రైట్. కొంతకాలంక్రితం గిరిశం అనే ఫూలిష్ యంగ్మాన్ వొకడు ఉండేవాడు. చాలా తెలివైనవాడు ఒక్కమాటలో చెప్పాలంటే జీనియస్. అయితేనేమి. వాడి దురదృష్టంవల్ల కూసనిమాటలు విని తప్పుదారినపడి మీవంటి మహానుభావుల ఫలిం ప్రొడక్షన్ను మధ్యలో వదిలేసి ఆవేళకి తన చొక్కజేబులో కొంత కంపెనీ పైకం ఉన్న సంగతి కనుక్కోలేక దారితప్పిపోయినమాట వాస్తవమే. పరిశుద్ధ హృదయంతో తిరిగి కళారాధనకు జీవితాన్నంకితం చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇప్పుడు కొత్త ప్రొడ్యూసరు, బ్యూటిఫుల్ విలేజి బ్యూటీ హీరోయిను, చక్కని కథ సమకూర్చుకొన్నాడు. ఆ గిరీశవే ఈ గిరీశం. స్వర్గానికి ఒక్క చీడీ తరవాయిగా ఉన్న నన్ను తిరిగి పాతాళానికి లాగడానికి ఈ సుబ్బన్నగారు నా పురాకృతంవల్ల ఇక్కడ ఆవిర్భవించారు. నావంటి రిఫార్మ్డ్ జీనియస్సులను ఎంకరేజ్ చేసి పైకితేవడం తమకుబరువుగాని నన్నూ అల్లా వాడిగాచూసి డ్రాప్ చేయడం న్యాయంకాదు. ఐ క్రేవ్ యువర్ మెర్సీ చౌదరిగారూ ఐ క్రేవ్ యువర్ మెర్సీ......చిత్తం దానేముంది. పశ్చాత్తాపం అన్నాక పశ్చాత్తాపమే. ట్రూగిపింటైనన్నా క్వెంటేఫోండర్స్ చాలదాండి...వాట్ అంటేకే...అర్థంలేదా?...

* * *

డామిట్ కథ అడ్డంగా తిరిగింది! ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 18



ఆధారాలు

అడ్డం:

1. అటూ ఇటూ మీద ఉండేది.
2. తెలుగు నుడికారం ఘంటారావంలా వినిపించే కవి ఇంటిపేరు.
4. తల ముక్క ఉంటేగాని విషయము తెలియదు.
6. చివరతోక ఉన్న వాదు.
7. నిజం చెప్పు.
8. వరుస తెల్లా చెదరింది.
10. ఆకాశంలో ప్రవహించేవది.
12. 'సీతతో వస్తా కూడదమ్మ' అని రాణి అంటే పాలుమ తెచ్చింది.
13. ఆ వారి గాజులలో అలవాటుంది.

నిలువు

1. కాశ్మీరదేశములో ప్రవహించే ఒక్క నది.
3. దినికోత యమబాధ.
5. బుడమేటివరద ఎంతతగ్గినా ఇది మిగలక తప్పదు.
6. హిమవంతుని కూతురు.
7. ఇది ఎన్నోది?
9. దట్టమైనమబ్బు.
11. ఇంకో కరిగలవ నచ్చినవిశము.
12. రోజురోజుకీ మోహం ఎక్కువకావటంతో ఏర్పడేది.
14. కీర్తిలోగల భేదం.

17-వ నుడికట్టుకు జవాబులు

(1)ఆ	శ	■	(2)ప్రే	■	(3)వ	(4)ఋ	వా	(5)త
శు	■	(6)రా	ట	(7)ము	■	కొ	■	మ
(8)క	డ	ప	■	(9)ధ్రు	(10)హ	■	(11)పా	కం
వ	■	ఋ	■	■	ను	■	ట	■
(12)నం	(13)గ	నా	(14)చి	■	(15)మ	(16)ధూ	ళి	(17)క
■	డ	■	ల	■	■	స	■	మం
(18)పా	ప	■	(19)క	(20)త	■	(21)ర	గ	డ
దు	■	(22)ఆ	■	(23)రం	(24)గ	ము	■	ల
(25)షా	జ	హా	ను	■	య	■	(26)త్రా	ము

"నమ్మకరా యిల్లాలు పిల్లలూ..." అంటూ హెచ్చరికలు చేస్తూ వున్నారు. రంగయ్యగారి వియ్యంకుడు వకీలుట. పెళ్ళికొడుకు కూడా ఓమారు బి. ఎ. తప్పి మళ్ళీ కట్టుతున్నాడుట. కట్నం పైన చెప్పగూడదుగాని ఎంతో మొత్తం మీద తీసుకుంటూనే వున్నారుట.

పిల్ల దానికి నగలు క్రింద కూడా ఏదో కొంత యిస్తారుట కూడాను. శేషయ్య యీ విషయాలు సేకరించి పక్క వాళ్ళతో బాతాఖానీలో పడ్డాడు. పెళ్ళికొడుకు పీటలమీదికి వెంచేశాడు. "లగ్నం యింకో అరగంటే వుంది. ఇంకా పెళ్ళికూతురును తీసుకు రారేమిటో," అనుకున్నాడు శేషయ్య గడియారం చూసుకొని. పందిరికి అవంటా ఆసంగున వియ్యంకుళ్ళు యిద్దరూ ఏదో మాట్లాడుతూ వున్నారు. శేషయ్య వుండబట్టలేక లేచి వెళ్ళాడు.

రంగయ్య అంటూ వున్నాడు: "బావగారూ యీ రివాజు ఎక్కడన్నా వుందా?" వియ్యంకుడు వకీలు హోదాలో అన్నాడు:

"ఏమో నేనేం చెప్పేది-ముందు కట్నం యిస్తేనే పెళ్ళి జరుగుతుంది—"

"మేమంత నీతిమాలిన వాళ్ళమనుకున్నారా ఏమిటి" అన్నాడు రంగయ్య కొంచెం గట్టిగానే.

"మీ నీతితో మాకు నిమిత్తమేమిటండీ-మీరు తరువాతియిస్తారు, యివ్వను-ఆ డబ్బు ముందు యివ్వందే యీ వ్యవహారం జరిగేది వుత్తది." రంగయ్య ఓ నిముషం ఆలోచించి అన్నాడు: "బావగారూ కొంత నిదానించండి."

"ఆలోచించటానికేముంది - మీరు వెంటనే తేల్చెయ్యండి."

"తేల్చేది ఏముంది—" రంగయ్య కంఠస్వరం హెచ్చించి అన్నాడు.

"పిల్లకు నగకట్టు క్రింద ఆ పదివేలూ యిల్లా యివ్వండి కట్నం యిప్పుడే యిస్తాను."

వియ్యంకుడు ఇంకా తెల్లబోయాడు. ఆఖైన విసుగుచుపడి అన్నాడు—

"ఓహో అంతవరకూ వచ్చిందీ వ్యవహారం - ఒరేయ్ పీటలమీదనుంచి లేవరా."

తన ప్రక్కనే కూర్చుని సిగరెట్టు దమ్ములాగేస్తున్న స్నేహితుడి పాకవంక అపాయంగా చూస్తూ వున్న పెళ్ళికొడుకు యీమాట వినగానే వెంటనే లేచి తండ్రి పక్కకి వచ్చేసి ఓ క్షణం ఆగి ఆఖైన ఆమూలచీకట్లోకి పోయి సిగరెట్టు వెలిగించి ఓసారి పీల్చి "అమ్మయ్య" అనుకున్నాడు. రంగయ్య పెద్ద అంగలు వేసుకుంటూ లోపలికి పోయాడు

శేషయ్య మెల్లిగా అన్నాడు—

"మీకు అభ్యంతరం లేకపోతే, ఆ కట్నం నేను యిస్తా—"

"ఛీ-ఇంకా యీ కొనక సంబంధమా—"

'బావగారూ - నాకూ పెళ్ళికి ఎదిగిన కూతురుంది. ఆ పక్క పత్రంలో యిప్పుడే యేర్పాటు చేసేద్దాం. మీ కట్నం ముందు చిలిగవ్వ లేదారాకుండా చెల్లించుకో గలను."

* * *

పత్రంలో అనసూయ అమితోత్సాహంతో కరడి తలమీద తలంబ్రాలు పోస్తూంది. క్షణంలో అమర్చబడిన లౌడ్‌స్పీకరు కొత్త సినీమాల్లోని యుగళగీతాలు దంచేస్తున్నాయి. మేళగాళ్ళు 'వాడిన పూలే వికసించెనే' అంటూ వాయిస్తున్నారు.

అవతల రెండు వీధులు దాటేంతరువాత అలివేణీ సోమేశాలు పూలమాలలు వేసుకుంటూ వుండగా ఓ ఫొటోగ్రాఫరు ఝామ్మని ఓ ఫొటో లాగేశాడు. ★

Printed and Publshed for NagswaraRao Estates (Private) Ltd,. by S. Ratha Krishna at
The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambu Prasad.

మీ వాత్సల్యము, క్యూటిక్యూరా యీ రెండూ మీ బిడ్డకు కావాలి

మీ పాపాయి చర్మం ఎంతో నాజూకైనది. దానికి ప్రతి రోజు క్యూటిక్యూరా టాల్కం పౌడరు రాసి రక్షణనీయండి. అది చల్లదనమును మరియు సౌఖ్యమును యిస్తుంది. పిల్లవానిని నిద్రపుచ్చేముందు పౌడరును విరివిగా ఒంటిమీద జల్లితే మచ్చ, పొడ మరియు పేలుట లేకుండా ఉంటుంది. ఉపశమనము నవోత్సాహము మరియు చల్లదనము చేకూర్చే క్యూటిక్యూరా టాల్కం పౌడరు ఎంతో మెత్తగా ఉండి చెమటను పీలుస్తుంది. ఇది ఉండలు కట్టి రాలిపోదు మరియు ఎట్టి అసౌఖ్యమును కలిగించదు. చర్మ రక్షక ఔషధములు చేర్చబడి, తేలికైన సువాసనగల యీ పౌడరు చెమట వాసన లేకుండా చేస్తుంది. మీ షాపులో నేడే డబ్బాను కొనండి.



డబ్బా ధర
రు. 1.75 నయా పైసలు



క్యూటిక్యూరా

కుటుంబములో అందరూ వాడదగిన
సర్వోపయుక్తమైన టాల్కం పౌడరు

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.

